




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 30 బుధవారం | జులై 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 315

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


## పాక్‌కు చెందిన వాళ్లే పహల్గాం ఉగ్రవాదులు



- పార్లమెంటులో అమిత్ షా సంచలన వ్యాఖ్యలు
- ఓటర్ ఐడీలు, చాక్లెట్లు కీలక ఆధారాలు
- పాక్‌కు క్లీన్ చిట్ ఇచ్చిన చిదంబరంపై షా ఫైర్
- ఆపరేషన్ మహాదేవ్ విజయవంతం
- మూడు మంది ఉగ్రవాదుల హతం.. సులేమాన్ హత్య
- భద్రతా దళాలకు అమిత్ షా అభినందనలు
- దాయాది దేశాన్ని కాపాడే ప్రయత్నాలపై కేంద్రం ఆగ్రహం
- ఉగ్రవాదుల పాస్‌పోర్టులు, చాక్లెట్లు పాక్ ఉత్పత్తులే
- దేశ భద్రతపై రాజకీయం ఆపాలి: అమిత్ షా హెచ్చరిక
- పహల్గాం దాడికి పాక్ చేతులు బయటపడ్డాయి

న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి

పహల్గాంలో దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వాళ్లేనని మీకెలా తెలుసంటూ.. కాంగ్రెస్ నాయకుడు పి. చిదంబరం సోమవారం రోజు పార్లమెంట్ వేదికగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను ప్రశ్నించారు. అయితే మంగళవారం రోజు అదే పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా సమాధానం తెలిపారు. ముఖ్యంగా పాకిస్థాన్ దేశాన్ని, ఉగ్రవాదులను కాపాడడం వల్ల ఆయనకు ఏం వస్తుందో చెప్పాలని కోరారు. వారు నిజంగానే పాకిస్థాన్‌కు చెందిన వాళ్లేనని.. వారి ఓటర్ ఐడీ నెంబర్లు, చాక్లెట్లే అందుకు సాక్ష్యం అని వ్యాఖ్యానిం చారు. అంతేకాకుండా సోమవారం రోజు భారత సైన్యం ఆపరేషన్ మహాదేవ్ చేపట్టి.. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టిందని స్పష్టం చేశారు.సోమవారం రోజు కాంగ్రెస్ నాయకుడు పి చిదంబరం.. పహల్గాంలో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులు ఎక్కడి నుంచి వచ్చారు, దానికి ఎవరు బాధ్యులో చెప్పాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అయితే తాజాగా పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆ ప్రశ్నకు బదులు ఇచ్చారు. తాము అధికారంలో ఉండడం వల్ల కాంగ్రెస్ నాయకులు అడిగిన ప్రశ్నలకు తాము సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచే వచ్చారని రుజువు ఏంటని అడిగారని.. అసలు దాయాది దేశాన్ని రక్షిస్తే వారికి ఏం వస్తుందో చెప్పాలని తాను అడగాలనుకుంటున్నట్లు పేర్కొ న్నారు. చిదంబరం అలా మాట్లాడడం చూస్తుంటే ఆయన పాకిస్థాన్‌కు క్లీన్ చిట్ ఇస్తున్నట్లు అర్థం అవుతోందన్నారు.అంతేకాకుండా పహల్గాంలో దాడికి పాల్పడి 26 మంది అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ముష్కరులు పాకిస్థాన్‌కు చెందిన వాళ్లేనని స్పష్టం చేశారు. దాడికి పాల్పడ్డ ఇద్దరు ఉగ్రవాదులకు.. పాకిస్థాన్ ఓటర్ గుర్తింపు కార్డులు ఉన్నాయని అన్నారు. అంతే కాకుండా ఆ నంబర్లను తనిఖీ చేయగా.. అక్కడివేనని తేలాయని కూడా పేర్కొన్నారు. ప్రస్తుతం అవి తమ వద్దే ఉన్నాయని స్పష్టం చేశారు. అంతేకాకుండా ముష్కరుల నుంచి స్వాధీనం చేసుకున్న

## మందుబాబులకు పండగే

- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం
- నగర పరిధిలో మినీ బ్రూవరీలకు గ్రీన్ సిగ్నల్
- ప్రతీ 5 కిలోమీటర్లకూ ఒక మినీ బ్రూవరీ అనుమతి
- ప్రభుత్వానికి అధిక ఆదాయం
- యువతలో వ్యసనాల పెరుగుదలపై ఆందోళన
- ఫుడ్ కోర్టుల పక్కన బ్రూవరీల వ్యాపకం
- బార్లర్ కింగ్‌ఫిషర్‌లతో ప్రత్యేక ఒప్పందాలు
- చిన్నదుకాణాలపై ప్రతికూల ప్రభావం
- ఆరోగ్య నిపుణుల నుంచి హెచ్చరికలు

2



హైదరాబాద్-నవభూమి బ్యూరో

హైదరాబాద్‌లో సోమవారం నాడు జరిగిన తెలంగాణ కేబినెట్ మీటింగ్‌లో.. పలు కీలక అంశాలపై చర్చించి.. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో మొత్తం 25 అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆపై రవాణా, మౌలిక సదుపాయాల కల్పన, పట్టణాభివృద్ధి విభాగాలకు సంబంధించిన.. పలు ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిల్లో ఒకటి మందుబాబులకు ఎగిరి గంతేసే వార్త కాగా.. మరొకటి రవాణా శాఖకు సంబంధించి.. చెక్ పోస్టుల రద్దుకు నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆ వివరాలు.. తెలంగాణ రాష్ట్ర కేబినెట్ మద్యం ప్రియులకు శుభవార్త చెప్పింది. దీనిలో భాగంగా నగరంలోని ప్రతి 5 కిమీలకు, పట్టణాల్లో 30 కిమీలకు ఒకటి చొప్పున మినీ బ్రూవరీలను ఏర్పాటు చేయనున్నారు. కోర్ తెలంగాణ అర్బన్ సిటీ ప్రాంతం, మున్సిపల్ కార్పొరేషన్లలో మినీ బ్రూవరీలను ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికోసం మైక్రో బ్రూవరీస్ చట్టంలో.. అవసరమైన మార్పులు చేసి.. వాటిని త్వరలోనే అమలు చేయాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. త్వరలోనే దీన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది.ఈ నిర్ణయం అమల్లోకి వస్తే.. తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలలో మైక్రో బ్రూవరీల ఏర్పాటుతో

## కొత్త రేషన్ కార్డుల జారీకి ముహూర్తం ఫిక్స్..!

### ఆగస్టు 25నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ

- డెబిట్ కార్డు తరహాలో ఆధునిక రేషన్ కార్డులు
- కొత్త కార్డుల్లో రాజకీయ నేతల ఫోటోలుకిలేదు
- క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ ఫార్మాట్‌లో రేషన్
- డైనమిక్ కీ రిజిస్టర్‌తో అనుసంధానం
- 15.32 లక్షల దరఖాస్తులు ఆమోదం పొందినవి
- కొత్తగా 9.87 లక్షల పేర్ల నమోదు అవకాశం
- వృద్ధులకు డోర్ డెలివరీ ..25 నుంచి 30 వరకు
- ఈకేవైసీ మార్గంగా సులభమైన మార్పులు

2



అమరావతి-నవభూమి ప్రతినిధి

ఏపీలో కొత్త రేషన్ కార్డుల జారీ కోసం ఎదురుచూస్తున్న లబ్దిదారులకు ప్రభుత్వం ఇవాళ గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే పాత రేషన్ కార్డుల జారీ స్థానంలో అత్యాధునిక ఫీచర్లతో రేషన్ కార్డులు తీసుకొస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం ఇందుకు అనుగుణంగా వాటి జారీ తేదీని ఖరారు చేసింది. ఈ వివరాలను ఇవాళ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇవాళ వెల్లడించారు. ఆర్టీసీ ఎండీ ప్రకటన..! ఏపీలో త్వరలో కొత్త రేషన్‌కార్డులు జారీ చేయబోతున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. క్యూఆర్ కోడ్‌లతో డిజిటల్ రేషన్‌కార్డులు ఉంటాయన్నారు. ఆగస్టు 25 నుంచి వారం రోజుల పాటు కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. కొత్త రేషన్‌కార్డులపై రాజకీయ నేతల ఫొటోలు ఉండవని ఆయన తెలిపారు. డెబిట్ కార్డుల తరహాలో కొత్త రేషన్ కార్డులు ఉంటాయని మంత్రి మనోహర్ వెల్లడించారు. డైనమిక్ కీ రిజిస్టర్ తో వీటిని అనుసంధానిస్తామన్నారు. దీంతో ప్రతీ లావాదేవీ జరగగానే తమ ఆఫీసులో తెలిసిపోతుందన్నారు. ఐదేళ్లలోపు, 80 ఏళ్లు దాటినవారికి ఈకేవైసీ అవసరంలేదని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ప్రతినెల 1వ తేదీ

## నాగార్జున సాగర్‌లో అద్భుతం

### 18 ఏళ్ల తర్వాత రికార్డు వరదలు

- శ్రీశైలంనుంచి భారీ ప్రవాహం
- 50 వేల క్యూసెక్కుల విడుదల
- మంత్రుల చేతులపై గేట్లు ఓపెన్
- 296 టీఎంసుల నిండుదల
- రైతుల్లో ఉత్సాహం
- వరి సాగుకు జీవనాధారం
- 42,613 క్యూసెక్కులు కాల్వలకోసం
- ముగ్గురు మంత్రుల చేతుల మీదుగా గేట్లు ప్రారంభం



2

## జూబ్లీహిల్స్ బైపోల్

## మంత్రి పొన్నం కీలక కామెంట్స్

- స్థానికులకే టికెట్ పొన్నం ప్రకటన
- నాలుగురు లోకల్ లీడర్లు రేసులో
- కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకమైన టార్గెట్
- ఎంఐఎం కూడా బరిలో దిగే ఛాన్స్
- బయటివారికి అవకాశం లేదన్న కాంగ్రెస్
- అజారుద్దీన్, నవీన్, విజయా రేసులో
- కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మక బైపోల్

2



హైదరాబాద్-నవభూమి బ్యూరో

బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో హైదరాబాద్ జూబ్లీహిల్స్ బైపోల్ అనివార్యమైన సంగతి తెలిసిందే. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ అజారుద్దీన్‌పై విజయం సాధించిన గోపీనాథ్.. ఈ ఏడాది జూన్ 8 అనారోగ్యంతో కన్నుమూశారు. దీంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికల సంఘం నియమాల ప్రకారం..ఆరు నెలల్లోపు ఉప ఎన్నిక నిర్వహించాలి. ఈ ఉప ఎన్నిక హైదరాబాద్ రాజకీయాల్లో కీలకమైనదిగా అన్ని పార్టీల నేతలు భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థి ఎంపికపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక కామెంట్స్ చేశారు. బైపోల్‌లో స్థానికుడికే టికెట్ ఇవ్వాలని పార్టీ నిర్ణయం తీసుకుందన్నారు. నాన్ లోకల్ వారికి టికెట్ ఇచ్చేది లేదని.. గెలిచే సత్తా ఉన్నా లోకల్ అభ్యర్థికే టికెట్ ఇస్తామని ప్రకటించారు. దీంతో అభ్యర్థి ఎవరనే దానిపై ఆసక్తి పెరిగింది. ప్రస్తుతం రేసులో చాలా మంది నేతలు ఉన్నారు. గత ఎన్నికల్లో రెండో స్థానానికి పరిమితమైన అజారుద్దీన్‌తో పాటు స్థానికంగా పట్టున్న నవీన్ యాదవ్, పీజేఆర్ కుమార్తె విజయా రెడ్డి, ఫిరోజ్ ఖాన్ తదితరులు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ

## కడప సెంట్రల్ జైలులో తనిఖీలు

- ఖైదీల వద్ద సెల్ ఫోన్లు స్వాధీనం నిజమే
- డీజీ అంజనీ కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని సమీక్ష
- గత నెలలుగా పలు అనుమానాస్పద ఘటనలు
- సెల్ ఫోన్ కేసులో ఏడుగురు సిబ్బంది సస్పెండ్
- కొంతమంది అధికారులపై ఇంకా విచారణ
- మహిళా ఖైదీలకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు
- ఖైదీల పునరసీమ కోసం యోగ, టైలరింగ్ శిక్షణ

2



## పదో తరగతి విద్యార్థినిని గర్భవతిని చేసిన కరస్పాండెంట్

2

## డ్యాన్స్‌తో దుమ్ములేపిన కేంద్రమంత్రి రామ్మోహన్

2

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

- పెద్దిరాజు సుప్రీంకోర్టులో పిటిషన్
- కేసు బదిలీ డిమాండ్
- న్యాయమూర్తిపై వ్యాఖ్యలు
- సీజేఐ ధర్మాసనం స్పందన
- పిటిషన్ తిరస్కారం
- కోర్టు ధిక్కరణ నోటీసులు
- పిటిషనర్, న్యాయవాదిపై కోర్టు ఆగ్రహం
- క్షమాపణలు - తిరస్కరణ

తదుపరి విచారణ ఆగస్టు 11



2

## హైదరాబాద్ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్

- మున్సిపల్ అధికారులతో సీఎం సమీక్ష
- హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి
- 25 ఏళ్ల ముందస్తు అర్బన్ వ్యూహం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై దృష్టి
- కాలుష్య నివారణకు దీర్ఘకాలిక ప్రణాళికలు



2

హైదరాబాద్-నవభూమి బ్యూరో

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (మంగళవారం జులై 29) రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులని ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## ఎమ్మెల్సీ కవిత సంచలన నిర్ణయం

- బీసీ బిల్లు కోసం దీక్ష
- ఆగస్టు 4 నుంచి 72 గంటలు
- ప్రెస్‌క్లబ్ వద్ద ప్రకటన
- దేశవ్యాప్త చైతన్యమే లక్ష్యం
- ఉమ్మడి రాష్ట్రం ఉద్యమ గుర్తు
- ఢిల్లీ ధర్నాలపై వ్యాఖ్యలు
- బీజేపీపై తీవ్ర విమర్శలు
- గవర్నర్‌పై అసంతృప్తి
- కావాల్సింది బీసీ సమ్మె గళం



2

హైదరాబాద్-నవభూమి బ్యూరో

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన నిర్ణయం తీసుకున్నారు. బీసీ బిల్లు సాధన మౌనదీక్షకు సిద్ధమయ్యారు. ఈ నెల 4, 5, 6 తేదీల్లో హైదరాబాద్‌లో 72 గంటల నిరాహార దీక్ష చేపట్టనున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. దేశానికి బీసీ బిల్లు ఎంత అవసరమో చాటిచెప్పేందుకు దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

## జగన్ దంపతులకు భారీ ఊరట



- జగన్ దంపతులకు అనుకూల తీర్పు
- ఎన్సీఎల్టీ వద్ద పిటీషన్
- షేర్ల బదిలీపై వివాదం
- క్లాస్ 59 ప్రకారం పిటీషన్
- వైఎస్ షర్మిల, విజయమ్మ ప్రతివాదులు
- ఆర్థిక సాయం కోణంలో షర్మిలకు వాటాలు
- అవగాహన ఒప్పందం ఆధారంగా దావా

2

అమరావతి-నవభూమి ప్రతినిధి

ఆస్తి పంపకాల వ్యవహారంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన సతీమణి వైఎస్ భారతికి భారీ ఊరట లభించింది. ఈ కేసులో నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ తుది తీర్పు వెలువడించింది. జగన్ దంపతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన షేర్ల వ్యవహారంలో జగన్ కుటుంబంలో విభేదాలు భగ్గుమన్న విషయం తెలిసిందే. దీనిపై ఆయన గత ఏడాది సెప్టెంబర్ లో ఎన్సీఎల్టీని ఆశ్రయించారు. షేర్ల బదిలీ అక్రమమని వాదించారు. వైఎస్ విజయమ్మ, వైఎస్ షర్మిలకు వ్యతిరేకంగా క్లాట్ లో పిటీషన్ దాఖలు చేశారు. ' క్లాసిక్ రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున జగన్, ఆయన భార్య వైఎస్ భారతి

## హైడ్రా మళ్లీ దూకుడు

- మూసీ గర్భంలో ఆక్రమణల తొలగింపు
- చాదర్‌ఘాట్ నుంచి మార్చురీ దాకా దాడులు
- వాహనాల పార్కింగ్‌కు భూకబ్జా
- కబ్జాదారుల షెడ్డుల వ్యాపారం
- తికారంసింగ్ కబ్జా చేసిన 3.10 ఎకరాలు
- పూనమ్ యాదవ్ వద్ద 1.30 ఎకరాల ఆక్రమణ



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 హైదరాబాద్ బుధవారం 30 । జులై । 2025

## భార్య, పిల్లలను వదిలేసి ట్రాన్స్ జెండర్‌తో సహజీవనం



జగిత్యాల-నవభూమి: భార్య, పిల్లలను వదిలేసి ట్రాన్స్ జెండర్‌తో సహజీవనం చేస్తున్న సంఘటన జగిత్యాల జిల్లాలో వెలుగుచూసింది.

ఇద్దరు పిల్లల తండ్రి తన భార్యను వదిలేసి ట్రాన్స్ జెండర్‌తో సహజీవనం చేసస్తున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల పట్టణానికి చెందిన బింగి రాజశేఖర్‌కు పెంబట్ల గ్రామానికి చెందిన లాస్యతో 2014లో వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవలి కాలంలో రాజశేఖర్, హైదరాబాద్‌కు చెందిన ట్రాన్స్ జెండర్ దీపుతో సన్నిహిత సంబంధం ఏర్పరచుకున్నాడు. ఈ నేపథ్యంలో భార్య లాస్యను వదిలి, దీపుతో సహజీవనం ప్రారంభించాడు. ఈ విషయం తెలిసిన భార్య లాస్య మానసికంగా కుంగిపోయి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతోంది. లాస్య దవాఖానలో ఉన్నప్పటికీ రాజశేఖర్ హాస్పిటల్‌కు రాకపోవడంతో ఆందోళనకు గురైన అత్త,మామలు అతడి కోసం వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో తన ఇంట్లోనే ట్రాన్స్ జెండర్ దీపుతో కలిసి ఉన్న రాజశేఖర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూమ్‌కు తాళం వేసి తదనంతరం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు రాజశేఖర్, దీపులను స్టేషన్‌కు తరలించి విచారణ ప్రారంభించారు. కాగా, స్థానికంగా ఈ విషయం చర్చనీయంశంగా మారింది.

నవ వార్త



## సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట..!

**(1వపేజీ తరువాయి)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూవివాదం కేసులో సుప్రీంకోర్టు నుంచి భారీ ఊరట లభించింది. ఇటీవల ఈ కేసులో తెలంగాణ హైకోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఎన్. పెద్దిరాజు అనే వ్యక్తి రేవంత్‌పై వేసిన పిటిషన్‌ను హైకోర్టు పూర్తిగా కొట్టివేసింది. దీంతో హైకోర్టు ఇచ్చిన ఆ తీర్పును సవాల్ చేస్తూ.. పెద్దిరాజు దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కాగా పెద్దిరాజు దాఖలు చేసిన పిటిషన్‌లో.. కేసును తెలంగాణ రాష్ట్రం నుంచి వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా హైకోర్టు న్యాయమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆయన తీర్పుపై పలు అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి (%జజీ× దీ= +ఖఝఱ%) నేతృత్వంలోని ధర్మాసనం, ఈ పిటిషన్‌ను పూర్తిగా తోసిపుచ్చింది. %ూశ్రీంశీ =ఖుం% "పైసల్.. పతార ఉంటేనే రేషన్ కార్డులు..?" పిటిషనర్ ఎన్. పెద్దిరాజు, అతని న్యాయవాది రితేష్ పాటిల్ పై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయవ్యవస్థపై అనవసర విమర్శలు చేయడమే కాకుండా, న్యాయమూర్తులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం పట్ల అసహనం వ్యక్తం చేసింది. దీంతో ఇద్దరికీ కోర్టు ధిక్కరణ నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణకు పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది. %ూశీషవతీవం దీఎ% ఈ సందర్భంగా న్యాయవాది రితేష్ పాటిల్ కోర్టు ముందే క్షమాపణలు కోరారు. తాము దాఖలు చేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు అనుమతించాలని కోరారు. అయితే కోర్టు ధిక్కరణ అంశం లైట్‌గా తీసుకునే ప్రసక్తే లేదని స్పష్టంచేసిన సీజేఐ.. మీరు చెప్పిన క్షమాపణలు సరిపోవు, దీనిపై లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. తదుపరి విచారణను 2025 ఆగస్టు 11కి వాయిదా వేశారు. అప్పటిలోపు పిటిషనర్ లిఖితపూర్వక సమాధానాన్ని సమర్పించాల్సి ఉంటుంది. సమాధానం న్యాయసమ్మతంగా ఉంటే.. పరిగణనలోకి తీసుకుంటామని కోర్టు స్పష్టం చేసింది.

## ఎమ్మెల్సీ కవిత సంచలన నిర్ణయం..

**(1వపేజీ తరువాయి)** అనుమతి లేకపోయినా దీక్ష తప్పదు.. 72 గంటల దీక్షకు ప్రభుత్వ అనుమతి కోరినట్టు తెలిపిన కవిత.. అనుమతి రాకపోతే ఎక్కడ కూర్చుంటే అక్కడే దీక్ష కొనసాగిస్తానని స్పష్టం చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ స్థాపన కోసం తాను చేపట్టిన దీక్షకు ప్రభుత్వం వెనక్కి తగ్గిందని గుర్తు చేశారు. బీసీ బిల్లు కోసం దేశవ్యాప్తంగా చైతన్యం అవసరమని, తాను చేపట్టనున్న దీక్ష ఒక మొదటి మెట్టు మాత్రమేనని కవిత స్పష్టం చేశారు. ఈ ఉద్యమం కొనసాగుతుందని, రాష్ట్రం మొత్తం దానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. %ూశ్రీంశీ =ఖుం% "బీఆర్ఎస్ విలీనంపై తేల్చేసిన కేటీఆర్" ఇదేమైనా సత్రం భోజనమా? తాము ఢిల్లీలో ధర్నాకు సిద్ధమవుతున్నప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ధర్నాకు రావాలి అని చెప్పడాన్ని తప్పుబట్టారు. ఇది సత్రం భోజనమా అని విరుచుకుపడ్డారు. అఖిలపక్షం పేరుతో ధర్నా నిర్వహించాలంటే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అన్ని పార్టీలకు లేఖలు పంపించాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని వెల్లడించారు రాష్ట్రానికి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా వారు రిజర్వేషన్ల అంశంలో ఏమీ చేయలేకపోతున్నారని మండిపడ్డారు. బీసీ సీఎం, బీసీ ప్రధాని అంటూ మాట్లాడే బీజేపీకి వాస్తవంగా బీసీలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అంతే కాకుండా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులపై చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. తమిళనాడులో గవర్నర్ బిల్లుపై జాప్యం చేస్తే కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చుకున్నట్టు తెలిపారు.

## జగన్ దంపతులకు భారీ ఊరట

**(1వపేజీ తరువాయి)**ఈ పిటీషన్ వేశారు. ఈ కేసులో సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, వైఎస్ షర్మిల, వైఎస్ విజయమ్మ, సరస్వతి పవర్ సౌత్- ఈస్ట్ రీజియన్ జనార్ధన్ రెడ్డి చాగరి, తెలంగాణ కంపెనీల రిజిస్ట్రార్ కేతిరెడ్డి యశ్వంత్ రెడ్డిని ప్రతివాదులుగా చేర్చారు. కంపెనీల యాక్ట్ 59 కింద వైఎస్ జగన్ తరపున వై సూర్యనారాయణ సెప్టెంబర్ 10వ తేదీన ఈ పిటీషన్‌ను దాఖలు చేశారు. దీన్ని క్లాట్.. విచారణకు స్వీకరించింది. కంపెనీ యాక్ట్ క్లాజ్ 59 ప్రకారం- సరైన కారణాలు లేకుండా ఒక కంపెనీ రిజిస్టర్‌లో ఒకరి పేరును నమోదు చేయడం లేదా తొలగించితే.. దాన్ని సరిదిద్దాలని కోరుతూ బాధిత పక్షం క్లాట్‌లో అప్పీల్ చేసుకోవచ్చు. ఈ క్లాజ్ కిందే వైఎస్ జగన్, వైఎస్ భారతి క్లాట్‌లో పిటీషన్ వేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సరస్వతీ పవర్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పురోగతి సాధించడానికి తాము కీలక పాత్ర వహించామని జగన్, భారతి తమ పిటీషన్‌లో పొందుపరిచారు. ఈ కంపెనీలో ఎలాంటి భాగస్వామ్యం లేకపోయినప్పటికీ ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో షర్మిలకు వాటాలు ఇవ్వడానికి అంగీకరించారు. ఈ మేరకు 2019 ఆగస్టు 21వ తేదీన ఒక అవగాహన ఒప్పందాన్ని సైతం కుదుర్చుకున్నారు. సరస్వతి పవర్స్ ద్వారా షర్మిలకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించడానికి, అందులో వాటా ఇవ్వడానికి ఉద్దేశించిన ఒప్పందాలపై జగన్, భారతి సంతకం చేశారు. ఈ వాటాల కేటాయింపు ఇంకా ఖరారు కాలేదు. ఈ కేసులో క్లాట్.. కొద్దిరోజుల కిందటే వాదనలను ముగించింది. తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా కొద్దిసేపటి కిందటే తుది తీర్పు వినిపించింది క్లాట్. వైఎస్ జగన్- భారతిలకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. షేర్ల బదిలీని నిలిపివేస్తూ ఆదేశాలు ఇచ్చింది. షేర్ల బదిలీ అక్రమమని పిటీషన్ దాఖలు చేసిన జగన్ తరఫు న్యాయవాది వాదనలతో క్లాట్ ఏకీభవించింది. నిలిపివేయాలని తుది తీర్పు ఇచ్చింది.

## పార్టీ పెద్దలతో భేటీ తర్వాత క్లారిటీ ఇస్తా: రాజా సింగ్

హైదరాబాద్-నవభూమి: గోషా మహల్ అసెంబ్లీ స్థానానికి ఎట్టి పరిస్థితుల్లో ఉప ఎన్నిక రాదని స్థానిక ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుందంటూ కొంత మంది సోషల్ మీడియా వేదికగా లేని పోని గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. ఒకటి రెండు రోజుల్లో ఢిల్లీ పెద్దలు తనను పిలుస్తారన్నారు. తన బాధలు వారికి చెప్పిన తర్వాత తాను బీజేపీలో తిరిగి చేరే అంశంపై క్లారిటీ ఇస్తానని చెప్పారు. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బీజేపీ అభ్యర్థి వ్యక్తిగతంగా పిలిస్తే.. వెళ్లి ప్రచారం చేస్తానని తెలిపారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం తనను గుర్తించకపోయినా.. తనను గుర్తించే వాళ్లు చాలా మంది ఉన్నారని పేర్కొన్నారు. బీజేపీలో చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పుకొచ్చారు.

## నాగార్జున సాగర్‌లో అద్భుతం.. 18 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడే



**(1వపేజీ తరువాయి)**నాగార్జున సాగర్ : నాగార్జున సాగర్ జలాశయానికి సంబంధించి ఒక అరుదైన ఘటన వెలుగు చూసింది. పైగా 18 ఏళ్ల తరవాత.. మళ్లీ ఇప్పుడే ఇలా జరగడం విశేషం. దీని పట్ల రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకు నాగార్జున సాగర్‌లో జరిగిన ఆ అద్భుతమైన సంఘటన ఏంటంటే.. సాగర్ జలాశయం జలకళతో కనువిందు చేస్తుంది. సాధారణంగా క్రితం సంవత్సరాలతో పోల్చి చూస్తే.. ఈ ఏడాది జులై నాటికే నాగార్జున సాగర్‌లో నీటి మట్టం పూర్తి స్థాయికి చేరుకుంది. 18 సంవత్సరాల తర్వాత మళ్లీ ఇలా జులైలోనే నాగార్జున సాగర్‌లో పూర్తి స్థాయి నీటి మట్టం చేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ వివరాలు..గత కొన్ని రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక.. ఎగువ ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కృష్ణా నదిలోకి భారీగా వరద నీరు చేరడంతో.. కృష్ణమ్మ జలకళతో పరవళ్లు తొక్కుతోంది. ఎగువన కురిసిన భారీ వర్షాల వల్ల శ్రీశైలం నుంచి భారీ స్థాయిలోనాగార్జున సాగర్‌లోకి వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో గతానికి భిన్నంగా ఈ ఏడాది జులై నెలలోనే నాగార్జున సాగర్.. పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంది. ఇలా జరగడం 18 సంవత్సరాల తర్వాత ఇదే తొలిసారని అధికారులు తెలిపారు. సాధారణంగా ఆగస్టులో సాగర్ నిండుతుంది. కానీ ఈసారి జులైలోనే సాగర్ నిండింది.

ఎగువ ప్రాంతాల నుంచి వరద కొనసాగుతుండటంతో అధికారులు మంగళవారం నాడు 6 క్రస్ట్ గేట్ల తెరిచి 50 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది. వరద నీటికి సంబంధించి సోమవారం సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం ప్రకారం... శ్రీశైలం నుంచి 1,47,195 క్యూసెక్కుల వరదనీరు సాగర్‌కు చేరింది. దీంతో ప్రస్తుతం సాగర్ జలాశయంలో నీటిమట్టం 584.70 అడుగులకు చేరింది.నేడు ముగ్గురు మంత్రులు చేతుల మీదుగా.. ప్రాజెక్టు కుడికాల్వ, ఎడమకాల్వ, ప్రధాన విద్యుత్ కేంద్రం, ఎస్ఎల్బీసీ ద్వారా మొత్తంగా మొత్తంగా 42,613 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉంటే సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రసుత్తం జలాశయంలో 296.56 టీఎంసీల నీరుంది.నాగార్జునసాగర్ నీటిమట్టం మంగళవారం ఉదయం 10 గంటలకు 586 అడుగులను దాటే అవకాశముందని అధికారులు తెలిపారు. ముగ్గురు మంత్రులు కలిసి నీటిని దిగువకు విడుదల చేయనున్నారు. సాగర్ నీరు వదిలితే ఆయకట్టు ప్రాంతాల్లో సాగు పనులు మరింత ఊపందుకుంటాయి. చాలా మంది రైతన్నలు వరి సాగుకై.. సాగర్ నీటి విడుదలకై వేచి చూస్తున్నారు. వారంతా ఇప్పుడు వరి సాగు పనులు మొదలు పెడతారు.

## మహిళ ప్రాణం తీసిన రిఫ్రిజిరేటర్ డోర్.. మీరూ అలాగే చేస్తున్నారా..?



హైదరాబాద్-నవభూమి: హైదరాబాద్ జేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం విషాదకర ఘటన చోటు చేసుకుంది. రిఫ్రిజిరేటర్ డోర్ ఓ మహిళ ప్రాణం తీసింది. ఫ్రిజ్ డోర్ తీస్తూ విద్యుదాఘాతానికి గురై 40 ఏళ్ల మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదర్‌గూడ ఎర్రబోడకు చెందిన లావణ్యకు ముగ్గురు కుమార్తెలు. భర్త పదేళ్ల క్రితం మృతి చెందగా.. ఇళ్లలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేది. గతేడాది తన పెద్ద కూతురి వివాహం చేసింది.కూతురికి ప్రసవం కాగా.. ఆమె ప్రస్తుతం పుట్టింట్లోనే ఉంది. సోమవారం ఉదయం లావణ్య రిఫ్రిజిరేటర్‌ను తెరుస్తుండగా విద్యుదాఘాతానికి గురై పెద్దగా కేక వేసింది. ఆమెను కాపాడటానికి పెద్ద కూతురు ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాలేదు. స్థానికుల సహాయంతో లావణ్యను వెంటనే హైదర్‌గూడలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఫ్రిజ్‌కు ఎర్తింగ్ లేకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.రిఫ్రిజిరేటర్ వాడకంలో తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు

రిఫ్రిజిరేటర్లు మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, వాటిని సరిగ్గా నిర్వహించకపోతే విద్యుత్ షాక్‌కు దారితీసే ప్రమాదం ఉంది. అలాంటి ప్రమాదాలను నివారించడానికి కొన్ని ప్రాథమిక జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి.

మీ ఇంటిలోని ఎలక్ట్రికల్ వైరింగ్ సిస్టమ్‌లో సరైన ఎర్తింగ్ తప్పనిసరిగా ఉండాలి. ఎర్తింగ్ లేకపోతే లేదా సరిగా లేకపోతే, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయినప్పుడు షాక్ తగిలే ప్రమాదం ఎక్కువ. మీ ఇంట్లో ఎర్తింగ్ సరిగా ఉందో లేదో ఎలక్ట్రీషియన్‌తో తనిఖీ చేయించుకోండి.

రిఫ్రిజిరేటర్ ప్లగ్, పవర్ కార్డ్ దెబ్బతిన్నాయో లేదో క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. వైర్లు కట్ అయినా.. ప్లగ్ వదులుగా ఉన్నా వెంటనే మార్చాలి.

రిఫ్రిజిరేటర్ చుట్టూ, దాని ప్లగ్ పాయింట్ వద్ద నీరు లేదా తేమ లేకుండా చూసుకోవాలి. తడి చేతులతో రిఫ్రిజిరేటర్‌ను తాకవద్దు లేదా ప్లగ్‌ను తీయవద్దు. ఫ్రిజ్‌ను శుభ్రం చేసేటప్పుడు కూడా ప్లగ్‌ను తీసివేయండి.

ఎప్పుడూ రిఫ్రిజిరేటర్ కోసం తగిన వోల్టేజ్, ఆంపియర్ రేటింగ్ ఉన్న పవర్ సాకెట్‌ను ఉపయోగించాలి. ఎక్స్‌టెన్షన్ వైర్లు వాడటం వీలైనంత వరకు తగ్గించండి. తప్పనిసరి అయితే హెవీ-డ్యూటీ ఎక్స్‌టెన్షన్ వైర్లను మాత్రమే ఉపయోగించండి.

ప్రతి సంవత్సరం ఒకసారి అర్హత కలిగిన టెక్నీషియన్‌తో రిఫ్రిజిరేటర్‌ను సర్వీసింగ్ చేయించడం మంచిది. ఇది ఏదైనా అంతర్గత వైరింగ్ సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించడంలో సహాయపడుతుంది.

రిఫ్రిజిరేటర్ వెనుక భాగంలో ఉన్న కంప్రెషర్ లేదా వైరింగ్ వద్ద లోహపు వస్తువులు తగలకుండా చూసుకోండి.

చిన్న పిల్లలు ఫ్రిజ్‌తో ఆడుకోకుండా లేదా దాని వైర్లను లాగకుండా చూసుకోవాలి.

ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాల ముప్పు నుంచి తప్పించుకోవచ్చు.

## పదో తరగతి విద్యార్థినిని గర్భవతిని చేసిన కరస్పాండెంట్



**(1వపేజీ తరువాయి)**అమలాపురం, జులై 29: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలంలో దారుణం చోటు చేసుకుంది. పదో తరగతి విద్యార్థినిని ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ షాజీ జయరాజు గర్భవతిని చేశాడు. దీంతో రాయవరం పోలీసులను కుటుంబసభ్యులు ఆశ్రయించారు. దీంతో స్కూల్ కరస్పాండెంట్ షాజీ జయరాజుపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

జయరాజు ఓ ప్రైవేట్ స్కూల్‌ను నిర్వహిస్తున్నారు. ఆ స్కూల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆరోగ్య పరిస్థితిలో కీలక మార్పులు వచ్చాయి. ఈ విషయాన్ని విద్యార్థిని తల్లిదండ్రులు గమనించి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించగా.. గర్భవతి అని తేలింది. దీంతో అసలు విషయాన్ని తల్లిదండ్రులకు ఆ విద్యార్థిని వివరించింది. అయితే ఈ లైంగిక దాడి ఘటనపై ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ స్కూల్ కరస్పాండెంట్ షాజీ జయరాజు బెదించారని బాధితురాలు వెల్లడించింది. ఈ మేరకు బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. ఈ ఘటనను మహిళా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశాయి. ఆ క్రమంలో ప్రైవేట్ స్కూల్ వద్ద ఆందోళనకు దిగాయి. ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారి సలీం బాషా స్పందించారు. బాలికను గర్భవతిని చేసిన ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ షాజి జయరాజ్‌పై చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాధిత కుటుంబానికి తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఈ ప్రైవేట్ స్కూల్‌లో 7వ తరగతి వరకు మాత్రమే తరగతులు నిర్వహించేందుకు అనుమతి ఉందని తెలిపారు అధికారులు. ఆపై.. అంటే 8, 9, 10 తరగతులు నిర్వహించేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అంతేకాకుండా విద్యార్థులకు సరైన వసతులూ లేవని చెప్పారు. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# కడప సెంట్రల్ జైలులో తనిఖీలు..



**(1వపేజీ తరువాయి)**కడప, జులై 29: కడప సెంట్రల్ జైలులో ఖైదీల వద్ద సెల్ ఫోన్ల ఘటనపై విచారణ జరుగుతోందని జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ అంజనీ కుమార్ తెలిపారు. ఈ తరహా ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంగళవారం కడపలోని సెంట్రల్ జైలులో ఆయన తనిఖీలు నిర్వహించారు. అనంతరం జైలు ఉన్నతాధికారులతో ఆయన సమావేశమై.. ఈ అంశంపై చర్చించారు. అనంతరం అంజనీ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ.. జైలులో తనిఖీ నిమిత్తం కడప సెంట్రల్ జైలుకు వచ్చానన్నారు. జైలులోని సీనియర్ అధికారులు, వార్డెన్లుతోపాటు సూపరింటెండెంట్‌తో చర్చించామని చెప్పారు. అయితే గత రెండు మూడు నెలల్లో ఇదే జైలులో కొన్ని సంఘటనలు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. ఒక ఖైదీ వద్ద సెల్ ఫోన్లను తరచు స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. ఈ ఘటనపై కోస్తా జైళ్ల శాఖ డీఐజీ రవి కిరణ్ విచారణ జరిపి.. నివేదిక అందజేశారన్నారు. ఆ క్రమంలో ఏడుగురు సిబ్బందిని సస్పెండ్ చేశామని తెలిపారు. అలాగే ఇదే అంశంపై మరికొంత మంది అధికారులపై విచారణ కొనసాగుతోందని తెలిపారు. ఇక సెంట్రల్ జైలులో త్వరలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నామన్నారు. కడప మహిళా ఖైదీలకు స్కిల్ డెవలప్‌మెంట్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ కోర్సుల గురించి అడిగారని చెప్పారు. అదే విధంగా త్వరలో ఈ ములకత్ కార్యక్రమం చేపట్టబోతున్నామన్నారు.

ప్రతి జిల్లా కేంద్రంలో యోగ ట్రైనర్లను శిక్షణ ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు. మదనపల్లిలో సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీఓటీ కోర్సులను తీసుకు వస్తున్నామని వివరించారు. జైలు నుంచి విడుదలయ్యాక సమాజంలో గౌరవంగా ఉపాధి పొందేలా ఖైదీలకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

ఇంతకీ ఏం జరిగిందంటే..కడప సెంట్రల్ జైలులో వివిధ కేసులతో వచ్చిన వారే కాకుండా.. ఎర్రచందం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లర్లు సైతం ఉన్నారు. వీరు విలాసవంతమైన జీవితాలు గడిపేందుకు సెంట్రల్ జైలు సిబ్బంది సహకరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కోరిన సదుపాయాలన్నీ క్షణాల్లోనే వారికి అందుతాయనే ఒక ప్రచారం సాగుతోంది. ఫోన్ సదుపాయంతోపాటు ఆహారానికి సంబంధించి.. ఖైదీలు కోరిక మేరకు అన్ని అందుతాయని తెలుస్తుంది. ఈ ఆరోపణలపై కూటమి ప్రభుత్వం సీరియస్ అయింది. ఆ క్రమంలో దీనిపై విచారణ జరపాలని జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్‌ను ఆదేశించింది. దాదాపు వారం రోజుల పాటు కడప సెంట్రల్ జైలులోని చోటు చేసుకున్న పరిణామాలపై సుదీర్ఘంగా విచారణ జరిపారు.

ఈ విచారణలో ఖైదీలకు ఆహారం, సెల్ ఫోన్ సౌకర్యం కల్పించినట్లు వెల్లడైంది. అదీకాక ఖైదీలకు సహకరించిన వారంతా జైలులోని ఉన్నతాధికారులని స్పష్టమైంది. దీంతో వారిపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. అలాగే మరికొందరిపై విచారణ జరుగుతోంది. ఈ నివేదిక అందిన వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## పాక్‌కు చెందిన వాళ్లే పహల్గాం ఉగ్రవాదులు

**(1వపేజీ తరువాయి)**చాక్లెట్లు కూడా పాకిస్థాన్‌లో తయారు చేసిన వేనని.. ఈ సాక్ష్యాలు చూస్తుంటేనే వారు దాయాది దేశానికి చెందిన వాళ్లని అర్థం అవుతుందని అన్నారు.

పహల్గామ్ దాడికి ఆర్మీ రివేంజ్.. సూత్రధారి సహా ముగ్గురు ఉగ్రవాదులు హతం

అంతేకాకుండా పహల్గాం దాడికి సంబంధించిన ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారని అమిత్ షా ప్రకటించారు. కీలక నిందితుడు సులేమాన్‌ను సోమవారం రోజు మట్టుబెట్టారని పేర్కొన్నారు. ఆపరేషన్ మహాదేవ్ ద్వారా వారిని చంపిన భద్రతా బలగాలు, జమ్మూ కాశ్మీర్ పోలీసులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ బైపోల్ మంత్రి పొన్నం కీలక కామెంట్స్

**(1వపేజీ తరువాయి)**నలుగురు కూడా లోకల్ కావటంతో టికెట్ ఎవరికి దక్కుతుందనేది ఆసక్తిగా మారింది.ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకం. గత 2023 ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఒక్క సీటు కూడా గెలవలేకపోయిన కాంగ్రెస్.. ఇటీవల సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో విజయం సాధించి మంచి ఊపు మీద ఉంది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో గెలిచి రాజధానిలో తమ ఉనికిని చాటుకోవాలని చూస్తోంది. బీఆర్ఎస్, బీజేపీలు కూడా ఈ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులలో ఒకరికి టికెట్ ఇచ్చి సానుభూతి ఓట్లతో గెలవాలని బీఆర్ఎస్ భావిస్తోంది. గత ఎన్నికల్లో గోపీనాథ్ ఇక్కడ హ్యాట్రిక్ విజయం సాధించారు.

**జూబ్లీహిల్స్ టికెట్ అతనికే..? ఉపఎన్నికపై తేల్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను బీజేపీ కూడా సీరియస్‌గా తీసుకుంది. అంతర్గత సర్వే ఫలితాలు, మిత్రపక్షాల అభిప్రాయాల కోసం వేచి చూస్తోంది. బీజేపీ తరఫున ఎల్. దీపక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాంచందర్ రెడ్డి వంటి నాయకులు టికెట్ కోసం ఆశిస్తున్నారు. 2014 ఎన్నికల్లో ఇక్కడ గట్టి పోటీ ఇచ్చిన ఎంఐఎం కూడా ఈసారి బరిలో దిగే అవకాశం ఉంది.

## హైడ్రా మళ్లీ దూకుడు.. అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

**(1వపేజీ తరువాయి)**హైదరాబాద్: మూసీనది గర్భంలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. చాదరఘాట్ బ్రిడ్జి నుంచి పాత బస్తీ ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ వరకు పలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించారు. ఈ స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. చదును చేసి షెడ్డులు నిర్మించి కిరాయికి ఇస్తున్నారు కబ్జాదారులు. మూసీ ఆక్రమణలపై హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు చేపట్టారు. 3.10 ఎకరాల మేర కబ్జా చేసి షెడ్డు నిర్మించి అక్రమ వ్యాపారం చేస్తున్నారు ఆక్రమణ దారు తికారంసింగ్. అలాగే 1.30 ఎకరాల మేర కబ్జా చేశారు ఆక్రమణ దారు పూనమ్ చాంద్ యాదవ్.5.22 ఎకరాల మేర కబ్జా చేశారు జయకృష్ణ. కబ్జా చేసిన వారంతా అక్కడ షెడ్డులు వేసి.. వాటిని అద్దెకు ఇచ్చి వ్యాపారం చేస్తున్నట్లు హైడ్రా అధికారులు వెల్లడించారు. బస్సులు, లారీల పార్కింగ్ కోసం కిరాయికి ఇస్తూ ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. మూసీ గర్భంలో మట్టిపోసి షెడ్డులని నిర్మించినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. నర్సరీ బిజినెస్ నిర్వహణ, ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. హైడ్రా అధికారులు తీసుకుంటున్న చర్యలపై పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి ముహూర్తం ఫిక్స్..!

**(1వపేజీ తరువాయి)**నుంచి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ ఉంటుందన్నారు. 25నుంచి 30వ తేదీ వరకు వృద్ధులకు రేషన్ డోర్ డెలివరీ చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రేషన్ కార్డుల కోసం 16 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 15.32 లక్షల దరఖాస్తుల్ని ఆమోదించినట్లు మనోహర్ తెలిపారు. 9.87 లక్షల మందికి కొత్తగా పేర్లు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. దీంతో కలిపి కోటీ 45 లక్షలకు చేరుకుందన్నారు. సభ్యులతో కలిపి 4 కోట్లు దాటి ఉన్నట్లు మంత్రి తెలిపారు. రేషన్ కార్డుల్లో ఎప్పటికప్పుడు మార్పులు చేసుకున్నే విధంగా రాష్ట్రంలో ఈకేవైసీ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. 11 లక్షల 47 వేల మందికి ఈకేవైసీ అవసరం లేదని గుర్తించామన్నారు. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పుల విషయంలో ఎక్కడా రాజీపడలేదని ఆయన తెలిపారు. మరోవైపు ఎన్టీఆర్, కృష్ణాజిల్లాలో 4200 మంది పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గ్యాస్ సిలెండర్ల డబ్బుల్ని డిజిటల్ వాలెట్ లోకి జమ చేస్తున్ననట్లు తెలిపారు. ఈ డబ్బులు ఇతర అవసరాలకు వాడుకోలేరని తెలిపారు. ఖాతాలు సరిగా లేని 86 వేల మందికి మాత్రం గ్యాస్ సబ్సిడీ మొత్తం జమ చేయలేకపోయామని, వారికి నేరుగా సచివాలయ సిబ్బంది ద్వారా జమ చేయిస్తామన్నారు.

## డ్యాన్స్‌తో దుమ్ములేపిన కేంద్రమంత్రి రామ్మోహన్..

**(1వపేజీ తరువాయి)** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం ఎంపీగా సేవలందిస్తున్న కింజరాపు రామ్మోహన్ నాయుడు.. డ్యాన్స్‌తో అందరినీ ఆకట్టుకున్నారు. శ్రీకాకుళంలో తన బంధువుల వివాహానికి హాజరైన మంత్రి.. వేదికపై ఉత్సాహంగా కాలు కదిపారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది. రామ్మోహన్ నాయుడు.. బంధుమిత్రులతో కలిసి వేదికపైకి వచ్చి.. హుషారైన పాటకు చిందులు వేశారు. మొదట్లో కాస్త సిగ్గుపడినా.. ఆ తర్వాత వారితో కలిసి సరదాగా స్టెప్పులు వేశారు. నాని నటించిన గ్యాంగ్ లీడర్ సినిమాలోని పాటకు కాలు కదిపిన ఆయన.. వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. రాజకీయ నాయకుడిగా కాకుండా, ఒక సామాన్య కుటుంబ సభ్యుడిగా ఇలా తన తన వారితో కలిసి సరదాగా పాల్గొనడం పట్ల అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ డ్యాన్స్‌కు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ప్రత్యేకించి ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి ప్లాట్‌ఫారాల్లో.. రామ్మోహన్ నాయుడు అభిమానులు, టీడీపీ కార్యకర్తలు, కూటమి నేతలు పెద్ద ఎత్తున షేర్ చేస్తున్నారు. తన తండ్రి ఎర్రన్నాయుడు వారసత్వంతో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చినా.. తనదైన శైలిలో ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన యువ నేతల్లో ముఖ్యమైన వారిగా మంచి ప్రజాదరణ పొందుతున్నారు.





# భాషా ఉగ్రవాదంపై ఉద్యమం!

**బోల్‌పూర్-నవభూమి:** దేశవ్యాప్తంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీల మీద దాడులు జరుగుతున్నాయని, అది భాషా ఉగ్రవాదంతో సమానమని పశ్చిమ బెంగాల్ సీఎం మమత ధ్వజమెత్తారు. 'వివిధ రాష్ట్రాలకు వలస వెళ్లిన బెంగాలీలను ఓటరు లిస్టులోంచి తొలగించి, ఎన్నార్సీ (దేశ పౌరుల జాబితా)ని దొడ్డిదారిన అమలు చేయటానికి కేంద్రం, ఎన్నికల సంఘం కుట్ర పన్నుతున్నాయి. నేను ప్రాణత్యాగానికైనా సిద్ధపడతాగానీ.. బెంగాలీ అస్తిత్వాన్ని లాక్కోవటానికి ఎవర్నీ అనుమతించను' అని పేర్కొన్నారు. తాను జీవించి ఉన్నంతకాలం బెంగాల్‌లో ఎన్నార్సీని అమలు చేయనియ్యబోనని, నిర్బంధ శిబిరాలను ఏర్పాటు కానివ్వబోనని మమత స్పష్టం చేశారు. బెంగాలీల మీద వివక్షకు వ్యతిరేకంగా మమత సోమవారం రాష్ట్రవ్యాప్త భాషా ఉద్యమాన్ని పశ్చిమ బెంగాల్‌లోని బోల్‌పూర్ నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 'మాకు ఏ భాషతోనూ శత్రుత్వం లేదు. భిన్నత్వంలో ఏకత్వమే మన దేశానికి పునాది. కానీ, మా భాషను సంస్కృతిని ధ్వంసం చేయటానికి చూస్తే మాత్రం మేం శాంతియుతంగా, శక్తిమంతంగా, రాజకీయంగా ఎదుర్కొంటాం' అని తెలిపారు. బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణను ఉద్దేశించి మాట్లాడుతూ, కేంద్రం తరపున ఓ మాజీ కేంద్రమంత్రి అసలైన ఓటర్లను కూడా ఓటరు లిస్టులోంచి తొలగిస్తున్నారని, బెంగాలీలు తమ సొంతదేశంలో నిర్వాసితులు కావటాన్ని తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దేశ స్వాతంత్ర్యోద్యమానికి, అనేక సంఘ సంస్కరణ ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిన బెంగాల్.. తన సొంత అస్తిత్వం కోసం కూడా పోరాడగలదన్నారు.

# కొత్త పార్టీ దిశగా ఓపీఎస్ అడుగులు.. అదేగాని జరిగితే..



**చెన్నై-నవభూమి:** రాష్ట్రంలో రెండ్రోజులు పర్యటించిన ప్రధాని మోదీ.. తనకు కనీసం నిమిషమైనా అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం పట్ల అన్నాడీఎంకే బహిష్కృత నేత, మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం తీవ్ర మనస్తాపంతో వున్నారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస)కు మాత్రం అపాయింట్‌మెంట్ ఇచ్చిన మోదీ.. తనను మాత్రం దూరంగా పెట్టడం పట్ల ఆయన కినుక వహించినట్లు సమాచారం. దీంతో బీజేపీని నమ్ముకుంటే తనకు భవిష్యత్తు లేదని భావిస్తున్న ఓపీఎస్.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) అధ్యక్షుడు విజయ్‌తో చేతులు కలపడంపై ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయన మద్దతుదారులతో ఏర్పాటైన హక్కుల పరిరక్షణ కమిటీ అనే విభాగాన్ని రాజకీయ పార్టీగా మార్చాలని నిర్ణయించినట్లు సమాచారం. కొత్త పార్టీకి ఎంజీఆర్-అమ్మ అన్నాడీఎంకే అనే పేరు ఎంపిక చేశారని, కొత్త పార్టీ నిర్ణయాన్ని సెప్టెంబర్ 4న మదురైలో నిర్వహించనున్న మహానాడులో ఓపీఎస్ ప్రకటిస్తారని ఆయన మద్దతుదారులు చెబుతున్నారు.

# ఐటీలో ఉద్యోగాల ఊచకోత!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఐటీ ఉద్యోగ ంటే నిన్న మొన్నటి వరకు పెద్ద క్రేజ్. లక్షల్లో జీతం. వారానికి ఐదు రోజుల పని. ఏటా జీతాల పెంపు, రెండు మూడేళ్లకు ఒకసారి ప్రమోషన్లు. ఆ వ్యవహారమే వేరుగా ఉండేది. ఇప్పుడదంతా గతం. ఇప్పుడు ఉన్న ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియని పరిస్థితి. ఎప్పుడు ఏ వార్త వినాల్సి వస్తుందోనని హడలిపోతున్నారు. ఆటోమేషన్, కృత్రిమ మేధ(ఏఐ) కారణంగా దేశంలో లక్ష నుంచి మూడు లక్షల ఐటీ ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందన్న వార్తలు వారిని మరింత భయపెడుతున్నాయి. దేశీయ ఐటీ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస(టీసీఎస్) 12,000 మందికి పైగా ఉద్యోగులను ఇంటికి పంపించబోతున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. భవిష్యత్ అవసరాలకు తగ్గట్లు కంపెనీని సిద్ధం చేయాలంటే ఈ చర్య తప్పడం లేదని తెలిపింది. టీసీఎస్ చేసిన ఈ ప్రకటన ఐటీ రంగంలో పెను సంచలనంగా మారింది. త్వరలో మిగతా ఐటీ కంపెనీలూ ఇదే బాట పట్టబోతున్నాయన్న వార్తలు ఐటీ ఉద్యోగులకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నాయి. ఐటీ రంగంలో ఇప్పుడు ఆటోమేషన్, ఏఐ టెక్నాలజీలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ టెక్నాలజీల పుణ్య మా అని పునరావృత(రిపిటేటివ్) పనుల్లో ఉద్యోగుల అవసరం లేకుండా పోతోంది. మిగతా పనుల్లోనూ ఐటీ కంపెనీలు ఏఐని విరివిగా ఉపయోగిస్తున్నాయి. అందుకోసం ఉన్న ఉద్యోగులకే కొత్త డిజిటల్ టెక్నాలజీల్లో శిక్షణ ఇచ్చి వినియోగించుకుంటున్నాయి. ఆ టెక్నాలజీలపై పట్టు సాధించలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తున్నాయి. టీసీఎస్ తీసివేతలకు ఇది కూడా ఒక కారణమని తెలుస్తోంది. ఆర్థిక అనిశ్చితి కూడా ఐటీ ఉద్యోగాలకు ఎసరు పెడుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పోటుతో అమెరికా, ఐరోపా దేశాల్లో అనిశ్చితి మరింత పెరిగింది. దీంతో అక్కడి కంపెనీల నుంచి భారత ఐటీ కంపెనీలకు పెద్దగా ప్రాజెక్టులు రావడం లేదు. దీంతో భారత్‌లోని ఐటీ కంపెనీల్లో బెంచ్ మీద ఉండే పనిలేని ఉద్యోగుల సంఖ్య పెరిగిపోతోంది. వీరిని ఇంటికి పంపించేందుకు కంపెనీలు మొగ్గు చూపుతున్నాయి. టీసీఎస్ ఇప్పటికే ప్రతి ఉద్యోగి ఏటా కనీసం 225 రోజుల పాటు ఏదో ఒక ప్రాజెక్టుపై పని చేయాలని స్పష్టంచేసింది. ఏ ఉద్యోగి అయినా 35 రోజులకు మించి బెంచ్ మీద ఉంటే వారి ఉద్యోగానికి ఎసరు తప్పదని హెచ్చరించింది. ఐటీ, బీపీవో కంపెనీల్లో ఉద్యోగ నియామకాలు భారీగా తగ్గిపోయాయి. 2020లో దాదాపు లక్ష మందిని ఐటీ కంపెనీలు నియమించుకుంటే, 2024లో అది ఏకంగా 11,000కు పడిపోయింది. అదే సమయంలో గ్లోబల్ క్యాపబిలిటీ కేంద్రాలు(జీసీసీ) 1.2 లక్షల మందిని నియమించుకున్నాయి. ఐటీ కంపెనీలు గతంలోలా ఇంజనీరింగ్ కాలేజీలకు వెళ్లి ఫ్రెషర్లకు పెద్ద సంఖ్యలో ప్లేస్‌మెంట్లు ఇవ్వడం లేదు. ఉన్న ఉద్యోగులకే కొత్త టెక్నాలజీల్లో శిక్షణ ఇచ్చి పని కానిచ్చేస్తున్నాయి. ఇప్పుడు ఫ్రెషర్లకు కష్టాలు తప్పవని స్పష్టమవుతోంది.

గతంలో ఐటీ కంపెనీల ఆదాయం పెరిగే కొద్దీ, ఉద్యోగుల సంఖ్య పెరిగేది. ఇప్పుడు కంపెనీలు ఉద్యోగాలకు కోత పెడుతూ ఆదాయం పెంచుకుంటున్నాయి. టీసీఎస్ సహా అన్ని ఐటీ కంపెనీలు ఇదే బాట పడతాయని నిపుణుల అంచనా. ఇప్పుడు కోడింగ్, ప్రోగ్రామింగ్ రాసే ఏఐ టూల్స్ కూడా వచ్చేశాయి. దీంతో ఐటీ కంపెనీలు ఉన్న ఉద్యోగులను ముఖ్యంగా అధిక జీతాలు ఉండే మిడ్, సీనియర్ ఉద్యోగులను వదిలించుకునే పనిలో పడ్డాయి. కొవిడ్ తర్వాత ఐటీ కంపెనీలకు ఇబ్బడి ముబ్బడిగా ప్రాజెక్టులు వచ్చాయి. కొవిడ్ కారణంగా ఐటీ కంపెనీలు అనుసరించిన 'ఇంటి నుంచి పని' విధానం ఉద్యోగులకు బాగా కలిసివచ్చింది. ఇప్పుడు డిజిటల్ టెక్నాలజీలతో పరిస్థితులు మారిపోయాయి. ఏఐ కారణంగా ఐటీ కంపెనీలు ఉద్యోగాల కోత ప్రారంభించాయి.

# స్టార్ లింక్ 20 లక్షల కనెక్షన్లకే పరిమితం



**న్యూఢిల్లీ-నవభూమి:** మస్క్ సారథ్యంలో నడుస్తున్న శాటిలైట్ కమ్యూనికేషన్స్ సంస్థ 'స్టార్ లింక్'.. దేశంలో కేవలం 20 లక్షల కనెక్షన్లు మాత్రమే అందిస్తుందని కేంద్ర టెలికమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. దీనివల్ల బీఎసఎన్ఎల్, ప్రైవేటు టెలికం సంస్థలకు ముప్పేమీ లేదని చెప్పారు. బీఎసఎన్ఎల్‌పై సోమవారం జరిగిన సమీక్షా సమావేశం తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ స్టార్ లింక్ గరిష్టంగా 200 ఎంబీపీఎస్ వేగంతో 20 లక్షల కనెక్షన్లు మాత్రమే ఇస్తుందన్నారు. బీఎసఎన్ఎల్ గణనీయ సేవలందిస్తున్న గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు శాటిలైట్ కమ్యూనికేషన్ సేవలందించడానికి స్టార్ లింక్ వస్తోంది. స్టార్ లింక్ ప్రారంభ ఖర్చు ఏటా రూ.3000 వరకూ ఉండొచ్చునని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. కాగా, బీఎసఎన్ఎల్‌లో దేశీయ టెక్నాలజీ సేవలనే వినియోగిస్తామని ఆయన పేర్కొన్నారు. దేశమంతా 2జీ, 3జీ సేవల విస్తరణకు చైనా సంస్థల టెక్నాలజీని వినియోగించుకున్న బీఎసఎన్ఎల్.. దాన్ని క్రమంగా తగ్గిస్తుదని పెమ్మసాని వివరించారు.

# నితీశ్ కుమారే ముఖ్యమంత్రి..: మళ్లీ మాట మార్చిన చిరాగ్ పాశ్వాన్



**పట్నా-నవభూమి:** బీహార్ రాజకీయాల్లో మరో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. నిన్నటికి నిన్న ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు తాను మద్దతు తెలిపినందుకు సిగ్గు పడుతున్నానంటూ చెప్పుకొచ్చిన కేంద్రమంత్రి, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధినేత చిరాగ్ పాశ్వాన్.. తాజాగా ప్లేటు మార్చేశారు. కాబోయే ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌యే అని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల తర్వాత నితీష్ కుమారే మరోసారి బీహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రకటించారు. అలాగే ఓటరు జాబితా సవరణను కూడా సమర్థించారు. దీంతో రాష్ట్ర ప్రజలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న వారంతా ఆశ్చర్య పోతున్నారు. కేవలం రెండు రోజుల క్రితమే నితీష్ కుమార్ ప్రభుత్వం నేరగాళ్లకు లొంగిపోయిందని ఆరోపిస్తూ.. తన మద్దతు పట్ల చిరాగ్ పాశ్వాన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో రోజురోజుకూ హత్యలు, దోపిడీలు, కిడ్నాప్‌లు, అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. ఈ నేరాలను నియంత్రించడంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని చెప్పుకొచ్చారు. క్రైమ్ రేటును ప్రభుత్వం తగ్గించలేకపోతుందని వివరించారు. బిహార్‌లో ప్రజలు సురక్షితంగా ఉండలేకపోతున్నారని.. ప్రజలను రక్షించలేని స్థితిలో ఉన్న సర్కారుకు తాను మద్దతు ఇస్తున్నందుకు అసంతృప్తిగా, సిగ్గుగా ఉందని అన్నారు. ఈ కామెంట్లు చేసిన రెండు రోజులకే కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట మార్చడంతో.. అంతా షాక్ అవుతున్నారు. పాశ్వాన్ తన ప్రకటనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి తన నిబద్ధతను పునరుద్ఘాటించారు. జరగబోయే ఎన్నికలలో ఎన్డీఏ (%చీణూ%) కూటమియే కచ్చితంగా విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇది అధికార కూటమిలో నితీష్, పాశ్వాన్ మధ్య సయోధ్య కుదిరిందని స్పష్టం చేస్తోంది. ఈ సందర్భంగా పాశ్వాన్ బీహార్‌లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక, విస్తృత సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కూడా సమర్థించారు. ప్రతిపక్షాలు ఈ ప్రక్రియపై చేస్తున్న విమర్శలను చిరాగ్ పాశ్వాన్ తిప్పికొట్టారు. ఓటరు జాబితా సవరణ అనేది అత్యవసరమని, పారదర్శకంగా జరుగుతోందని ఆయన ఉద్ఘాటించారు. ఇది కేవలం ఓటు హక్కును కాలరాయడానికి చేస్తున్న కుట్ర అనే ప్రతిపక్షాల ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. అంతేకాకుండా ప్రతిపక్షాలపై చిరాగ్ పాశ్వాన్ తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. 'ఆపరేషన్ సింధూర్'పై ప్రధానమంత్రి మోదీని లక్ష్యంగా చేసుకోవడానికి ప్రతిపక్షాలు సైన్యాన్ని కూడా లక్ష్యంగా చేసుకుంటున్నాయని విమర్శించారు. అనేక సమస్యలను రాజకీయంగా వాడుకుంటున్నారని ఆరోపించారు. పాశ్వాన్ ఈ వ్యాఖ్యలు బీహార్ రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి. ఆయన యూ-టర్న్, బీహార్ ఎన్నికల వ్యూహంలో ఎన్డీఏకు బలాన్ని

# గూగుల్ స్ట్రీట్ వ్యూ ఫొటోల్లో పోలీస్ ఆఫీసర్ నగ్న ఫొటో

## కోర్టుకెళ్తే రూ.10 లక్షల నష్ట పరిహారం



**న్యూఢిల్లీ-నవభూమి:** డిజిటల్ యుగంలో వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన హక్కులు ఎంత కీలకమో తెలియజేస్తూ.. అర్జెంటీనాలో ఒక ఆసక్తికరమైన కోర్టు తీర్పు వెలువడింది. గూగుల్ స్ట్రీట్ వ్యూ వాహనం తన నగ్న చిత్రాన్ని ఆన్‌లైన్‌లో ప్రచురించినందుకు గాను.. ఒక వ్యక్తి సదరు సంస్థపై పరవు నష్టం దావా వేశాడు. విచారణ జరిపిన న్యాయస్థానం అది నిజమేనని తేల్చి.. గూగుల్ సంస్థకు 12,500 డాలర్లు (భారతీయ కరెన్సీలో సుమారు రూ. 10.81 లక్షలు) పరిహారం చెల్లించాలని తీర్పు నిచ్చింది.

**అసలేం జరిగిందంటే..?**

2017లో అర్జెంటీనాకు చెందిన పోలీసు అధికారి బ్రగాడో.. తన ఇంటి పెరట్లో పని చేసుకుంటున్నారు. ఆసమయంలో ఆయన నగ్నంగా ఉండగా.. గూగుల్ స్ట్రీట్ వ్యూ సర్వే వాహనం ఫొటోలు తీసుకుంటూ వెళ్తోంది. వీధుల ఫొటోలు మాత్రమే తీసినప్పటికీ.. అతడు పెరట్లో ఉండగా ఫొటోల్లో పడ్డాడు. ఆ విషయం గుర్తించని సిబ్బంది.. ఆ నగ్న చిత్రాన్ని గూగుల్ స్ట్రీట్ వ్యూలో పోస్ట్ చేశారు. అయితే ఆ ఫొటోలో అతడు మాత్రమే కాకుండా ఆయన ఇంటి నంబర్, వీధి పేరు కూడా స్పష్టంగా కనిపించాయి. దీంతో ఇది కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అలాగే టీవీ ఛానెళ్లలోనూ ప్రముఖంగా వార్తలు వచ్చాయి. ఇలా బ్రూడో ఫొటో దేశ వ్యాప్తంగా తెగ వైరల్ అయిపోయింది. అయితే తన గోప్యత, వ్యక్తిగత ప్రతిష్ఠ తీవ్రంగా దెబ్బతిన్నాయని భావించిన ఆ వ్యక్తి గూగుల్‌పై న్యాయ పోరాటం ప్రారంభించారు. ముఖ్యంగా తన అనుమతి లేకుండా, తాను నగ్నంగా ఉన్న చిత్రాన్ని బహిరంగంగా ప్రచురించడం ద్వారా గూగుల్ తన హక్కులను ఉల్లంఘించిందని కోర్టుకు తెలిపారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం అతనికి అనుకూలంగా తీర్పు చెప్పింది. గూగుల్ గోప్యతా ప్రమాణాలను పాటించడంలో విఫలమైందని నిర్ధారించి.. అతని ప్రైవసీ హక్కును ఉల్లంఘించినందుకు నష్ట పరిహారంగా భారీ మొత్తాన్ని చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా 12,500 డాలర్లను అతడికి గూగుల్ సంస్థ ఇవ్వాలని తీర్పునిచ్చింది. ఈ తీర్పు డిజిటల్ ప్రపంచంలో వినియోగదారుల గోప్యత ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది. గూగుల్ స్ట్రీట్ వ్యూ వంటి ప్లాట్‌ఫారమ్‌లు విస్తృత ప్రాంతాలను మ్యాప్ చేస్తున్నప్పుడు.. ప్రజల వ్యక్తిగత గోప్యతను గౌరవించాల్సిన బాధ్యతను కలిగి ఉంటాయి. ముఖ్యంగా ముఖాలను, లైసెన్స్ ప్లేట్ నంబర్‌లను బ్లర్ చేయడం వంటి భద్రతా చర్యలు తీసుకుంటాయి. కానీ ఈ కేసులో మాత్రం అధికారులు ఆ జాగ్రత్తలు తీసుకోలేరని రుజువు కావడంతో.. భారీ జరిమానాను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ తీర్పు.. ప్రజల అనుమతి లేకుండా వారి సున్నితమైన చిత్రాలను ప్రచురించడం తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని స్పష్టం చేస్తోంది.

# 70 వేల జీతం.. ఎలెవన్ స్పెల్లింగ్ రాయలేకపోయిన టీచర్



**రాయపూర్-నవభూమి:** ఛత్తీస్‌గఢ్‌లోని బలరాంపూర్ పాఠశాలలో ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు 'ఎలెవన్' స్పెల్లింగ్‌ను తప్పుగా రాసి వార్తల్లో నిలిచాడు. నెలకు 70 వేల రూపాయల జీతం తీసుకుంటున్న ఆ ఉపాధ్యాయుడికి కనీసం ఆంగ్ల నంబర్ల స్పెల్లింగ్ కూడా తెలియకపోవడం విమర్శలకు దారితీసింది. ఐదేళ్ల అనుభవం ఉన్న ఉపాధ్యాయుడి నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల సామర్థ్యంపై అనుమానాలు రేకెత్తిస్తోంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాలంటే సాధారణంగా మన దగ్గర ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రులంటే సమాజంలో చాలా చిన్న చూపు ఉంది. ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్తే వైద్యులుండరు.. మందులుండవు.. పట్టించుకునే నాథుడే ఉండడు. అదే మన పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపుదామంటే టీచర్లు సమయానికి రారు.. వచ్చినా శ్రద్ధగా పాఠాలు చెప్పరు.. అసలు చాలా మంది టీచర్లకే చదువు రాదనే అభిప్రాయం నాటుకుపోయి ఉంది. అయితే తాజాగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధిస్తున్న ప్రగతి చూసి.. తల్లిదండ్రులు తమ పిల్లలను గవర్నమెంట్ స్కూల్స్‌లో జాయిన్ చేసేందుకు ముందుకు వస్తుండగా.. అలాంటి వారి నమ్మకాన్ని.. ఇదుగో ఇలాంటి ప్రభుత్వ టీచర్లు ముక్కలు చేస్తున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నెలకు 70 వేల రూపాయల జీతం తీసుకుంటున్న ఓ వ్యక్తికి పదకొండు ఇంగ్లీష్ స్పెల్లింగ్.. అదేనండి ఎలవెవన్ స్పెల్లింగ్ రాక తత్తరబిత్తర పడ్డారు. ఇది చూసిన ఉన్నతాధికారులు ఆశ్చర్యపోగా.. సదరు టీచరు ఇప్పుడు దేశవ్యాప్తంగా వైరల్ అవుతున్నారు. ఇంతకు ఈ సంఘటన ఎక్కడ వెలుగు చూసిందంటే..ఈ సంఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బలరాంపూర్ స్కూల్లో వెలుగు చూసింది. స్కూల్లో చెకింగ్ నిర్వహించడం కోసం వచ్చిన ఉన్నతాధికారులు సదరు టీచర్‌ను కొన్ని నంబర్ల ఇంగ్లీష్ స్పెల్లింగ్స్ బోర్డు మీద రాయమని కోరారు. ఎలెవన్, నైంటీన్ (11, 19) ఇంగ్లీష్ స్పెల్లింగ్స్ రాయమని కోరగా.. సదరు టీచర్..ఎవెన్, నినితిన్‌అని తప్పుగా రాశారు. అయితే క్లాస్ రూమ్‌లో జరిగిన ఈ సంఘటనను కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా.. ఇప్పుడిది వైరల్ అవ్వడంతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయుల సామర్థ్యం మీద పలు అనుమానాలను తెర మీదకు తెస్తోంది. సదరు ఉపాధ్యాయుడు రాసిన స్పెల్లింగ్స్ చూసి ఉన్నతాధికారులు షాకయ్యారు. అతడు రాసిన స్పెల్లింగ్ కరెక్టేనా అని టీచర్‌ను ప్రశ్నించగా.. అతడు ఎంతో నమ్మకంగా అవునని బదులిచ్చాడు. పైగా పదంలోని సగం అక్షరాలను క్యాపిటల్, సగం స్మాల్ లెటర్స్‌లో రాశారు. అతడు రాసిన స్పెల్లింగ్‌ను అతడే చదివి.. కరెక్ట్ అని తీర్మానించారు. దీంతో ఉన్నతాధికారులు ఇదే స్పెల్లింగ్‌ను విద్యార్థులకు చెప్పమనగా.. తప్పుగా రాసిన స్పెల్లింగ్‌నే అతడు వారికి బోధించారు. ఇది చూసి అధికారులు తలలు పట్టుకున్నారు. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన అంశం ఏంటంటే.. సదరు టీచర్‌కు బోధనలో 5 సంవత్సరాల అనుభవం ఉండటం మరింత కలవరపరుస్తుంది. ఇందుకు సంబంధించిన వీడియోని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఇది కాస్త వైరల్‌గా మారింది. నెలకు 70 వేల రూపాయల జీతం తీసుకునే ఉపాధ్యాయుడు ఇతడు.. ఇతడికి కనీసం నంబర్ల స్పెల్లింగే రావడం లేదు. ఎలెవన్ స్పెల్లింగ్ అతడికో మిస్టరీగా మారింది. మరి ఇలాంటి టీచర్ల చేతిలో పిల్లల భవిష్యత్తు ఎంత గొప్పగా ఉండబోతుందో తలుచుకుంటేనే భయమేస్తుంది.. వేలకు వేల జీతం ఇచ్చే ప్రభుత్వాలు.. ఇలంటి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంపిక చేసి.. సమాజాన్ని ఏం చేద్దమనుకుంటున్నారు.. మన సదువులు ఎంత గొప్పగా ఉన్నాయో ఈ టీచర్‌ను చూస్తేనే అర్థం అవుతుంది.. ఇలాంటి వారి పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోదా.. దీని గురించి పట్టించుకోరా అని ప్రశ్నల వర్షం గుప్పిస్తున్నారు. మరి ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్

# నటి రమ్యపై దర్శన్ ఫ్యాన్స్ అసభ్య పోస్టులు



**బెంగళూరు-నవభూమి::** కన్నడ సినీనటి, మాజీ ఎంపీ రమ్యకు వ్యతిరేకంగా నటుడు దర్శన్ అభిమానులు అసభ్య మెసేజ్‌లు పోస్టు చేశారు. దీనిపై స్పందించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి చౌదరి...విచారించి చర్యలు తీసుకోవాలని బెంగళూరు నగర పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశారు. దర్శన్ బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ సందర్భంగా 'హైకోర్టు చేసిన తప్పిదాలను మేము చేయబోము. దర్శన్‌కు ఎలా బెయిల్ ఇచ్చారు..?' అని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలను కోట్ చేస్తూ, 'సామాన్య కుటుంబానికి న్యాయం జరగనుంది' అని రమ్య పోస్టు చేశారు. దీంతో ఆగ్రహించిన దర్శన్ అభిమానులు, ఆమెకు వ్యతిరేకంగా అసభ్యకర పోస్టులు పెట్టారు.

# వారిద్దరూ దేశానికి గర్వకారణం



**అమరావతి-నవభూమి:** ఫిడే ఉమెన్స్ చెస్ వరల్డ్ కప్ విజేతగా నిలిచి, ప్రతిష్టాత్మక గ్రాండ్ మాస్టర్ టైటిల్ సాధించిన తొలి భారతీయురాలు దివ్య దేశ్‌ముఖ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. 'భారతమాత ముద్దుబిడ్డలు ఇద్దరు చూసిన అద్భుత ప్రదర్శన దేశానికి గర్వకారణంగా నిలిచింది. టోర్నమెంట్ పొడవునా కోనేరు హంపి చూపిన పోరాట ప్రతిభ ప్రశంసనీయం.' అని పేర్కొన్నారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కూడా దివ్య దేశ్‌ముఖ్‌ను అభినందించారు. 'భారతదేశ 88వ గ్రాండ్ మాస్టర్‌గా ఎంపికైన దివ్యకు హృదయపూర్వక అభినందనలు. భారతదేశ చెస్ భవిష్యత్తు గతంలో కన్నా ఉజ్వలంగా అభివృద్ధి చెందుతోంది' అని ఆమె ఎక్స్‌లో ట్వీట్ చేశారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ కూడా దివ్యకు అభినందనలు తెలిపారు. లోకేశ్ సతీమణి బ్రాహ్మణి కూడా దివ్యను అభినందించారు. టైటిల్ కోసం చివరి వరకూ కోనేరు హంపీ స్ఫూర్తిదాయక ప్రదర్శన చేశారని అన్నారు.

# బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు రూ.67,000 కోట్లు

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థలో అనూహ్యంగా పేరుకుపోయిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లపై కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలను వెల్లడించింది. ఖాతాదారులు లేదా వారి వారసులు క్లెయిమ్ చేయకుండా బ్యాంకుల్లో రూ.67,000 కోట్లకు పైగా డిపాజిట్లు పేరుకుపోయినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పార్లమెంట్‌లో తెలిపారు. ఈ భారీ మొత్తం ప్రజలు తమ ఆర్థిక వ్యవహారాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో భారీ మొత్తాలు వెనుక వాటి మస్తిష్కంలో నిక్షిప్తమైన భావోద్వేగాలు ఎన్నో తెలుసా? కేంద్ర మంత్రి వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లలో సింహభాగం ప్రభుత్వ రంగ బ్యాంకుల వద్దే ఉంది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో రూ.58,330 కోట్లు అన్‌క్లెయిమ్డ్‌గా ఉండగా, ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో రూ.8,673 కోట్లు పేరుకుపోయాయి. ఇది ప్రభుత్వ రంగ బ్యాంకుల ఖాతాదారుల సంఖ్య, విస్తృతిని సూచిస్తుంది. -ప్రధాన బ్యాంకుల వివరాలు ఈ అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లలో కొన్ని ప్రముఖ బ్యాంకుల వాటా గణనీయంగా ఉంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.19,329 కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.6,910 కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా: రూ.6,278 కోట్లు, ఐసీఐసీఐ బ్యాంక్: రూ.2,063 కోట్లు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్: రూ.1,609 కోట్లు, యాక్సిస్ బ్యాంక్: రూ.1,360 కోట్లు అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లకు కారణాలు: ఈ భారీ మొత్తంలో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు పేరుకుపో వడానికి అనేక కారణాలున్నాయి. ఖాతాదారులు మరణించిన తర్వాత వారి వారసులు డిపాజిట్లను క్లెయిమ్ చేయకపోవడం, ఖాతా సమాచారం అప్‌డేట్ కాకపోవడం, చిరునామా మారడం వల్ల బ్యాంక్ కమ్యూనికేషన్ అందకపోవడం, లేదా చిన్న మొత్తాలను గమనించక పోవడం వంటివి ప్రధాన కారణాలుగా గుర్తించారు. గ్రామీణ ప్రాంతాల్లో లేదా అవగాహన లోపం ఉన్న వారిలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉన్నట్లు అంచనా. ప్రభుత్వ, ఆర్‌బీఐ చర్యలు ఈ అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను తిరిగి సరైన లబ్ధిదారులకు చేర్చడానికి ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) అనేక చర్యలు తీసుకుంటున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు సంబంధిత మార్గదర్శకాల ప్రకారం వారసులకు సహాయం అందిస్తున్నాయి. ముఖ్యంగా, ఆర్‌బీఐ పోర్టల్‌ను ప్రారంభించింది. ఈ పోర్టల్ ద్వారా ప్రజలు తమకు లేదా తమ కుటుంబ సభ్యులకు చెందిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను ఒకే చోట పలు బ్యాంకుల్లో వెతకడానికి వీలు కల్పిస్తోంది. దీని ద్వారా క్లెయిమ్ ప్రక్రియను సులభతరం చేయడమే లక్ష్యం. ఖాతాదారులకు ముఖ్య సూచన ఈ పరిస్థితుల దృష్ట్యా, ప్రతి ఖాతాదారుడు తన బ్యాంక్ ఖాతా సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం అత్యవసరం. నామినీలను నమోదు చేయడం, పాస్‌బుక్‌లు, ఫిక్స్‌డ్ డిపాజిట్ డాక్యుమెంట్‌లను సురక్షితంగా ఉంచుకోవడం, కుటుంబ సభ్యులకు బ్యాంకింగ్ వివరాలను తెలియజేయడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది.

# సర్కారు అదిరిపోయే స్కీమ్.. ఎంత మంది పిల్లలున్నా సరే.. ఒక్కొక్కరికీ ఏటా రూ.43 వేలు!



**బీజింగ్-నవభూమి:** ప్రపంచంలోనే అత్యధిక జనాభా కల్గిన దేశాల్లో రెండో స్థానంలో ఉన్న చైనా.. ప్రస్తుతం తీవ్రమైన జనాభా సోంక్షోభాన్ని ఎదుర్కుంటోంది. తగ్గుతున్న జననాల రేటు, వేగంగా పెరుగుతున్న వృద్ధాప్యంతో.. చైనా దేశ ఆర్థిక వ్యవస్థకు, సామాజిక భద్రతా వ్యవస్థకు పెను సవాలుగా మారుతోంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు చైనా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శిశు సంరక్షణ సబ్సిడీలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నూతన విధానం కింద మూడు సంవత్సరాల లోపు ఉన్న ప్రతీ బిడ్డకు సంవత్సరానికి 500 అమెరికన్ డాలర్లు (సుమారు రూ.43,000) అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సబ్సిడీని జనవరి 1 నుంచి వర్తించేలా అమలు చేసేందుకు ఇప్పటికే రంగం కూడా సిద్ధం చేసింది. 2024 నాటికి సగానికి పడిపోయిన జననాల సంఖ్య

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, పిల్లలను పెంచడంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించనుంది. ఫలితంగా జననాలను ప్రోత్సహించినట్లు అవుతుంది. చైనా జనాభా గత మూడు సంవత్సరాలుగా నిరంతరం తగ్గుతూ వస్తోంది. 2016లో ఒక బిడ్డ విధానాన్ని ముగించిన తర్వాత.. 2024లో జననాల సంఖ్య 2016 నాటి సగం స్థాయికి పడిపోయింది. ఇది దేశం ఎదుర్కొంటున్న జనాభా సంక్షోభ తీవ్రతను స్పష్టం చేస్తోంది. అయితే విశ్లేషకులు ఈ సబ్సిడీలు మాత్రమే జనాభా క్షీణతను తిప్పికొట్టడానికి లేదా దేశీయ వ్యయాన్ని గణనీయంగా పెంచడానికి సరిపోకపోవచ్చని హెచ్చరిస్తున్నారు.

కేటాయించిన మొత్తం చాలా తక్కువగా ఉందని వారు అభిప్రాయ పడుతున్నారు. అయినప్పటికీ గృహాలకు నేరుగా ఆర్థిక సహాయం అందించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణిస్తున్నారు. భవిష్యత్తులో మరింత ఆర్థిక సాయానికి ఇది మార్గం సుగమం చేస్తుందని ఆశిస్తున్నారు. ఇప్పటికే చైనాలోని కొన్ని స్థానిక ప్రభుత్వాలు జననాలను ప్రోత్సహించడానికి తమ సొంత సబ్సిడీ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. కొన్ని బహుళ సంతానం ఉన్న కుటుంబాలకు గణనీయమైన మొత్తాలను అందిస్తున్నాయి. వృద్ధాప్యం వేగంగా పెరిగిపోవడం..

జనాభా తగ్గిపోవడంతో పాటు వేగంగా వృద్ధాప్యం పెరిగిపోవడం వల్ల చైనా పెన్షన్ వ్యవస్థ భవిష్యత్తుపై కూడా ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. యువ కార్మికుల కొరత భవిష్యత్తులో ఆర్థిక వృద్ధిని, ఉత్పాదకతను ప్రభావితం చేయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఈ కొత్త సబ్సిడీ విధానం చైనా జనాభా సంక్షోభానికి ఒక ప్రారంభ పరిష్కారం మాత్రమే అని.. దీర్ఘకాలికంగా మరింత సమగ్రమైన విధానాలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 | హైదరాబాద్ బుధవారం 30 । జులై । 2025





## మాకు అంతా ఇక మంచే... మాతోశ్రీకి రాజ్ రాకపై ఉద్ధవ్



ముంబై-నవభూమి: మాతోశ్రీనివాసానికి తన సోదరుడు రాజ్ ఠాక్రే వచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడం చాలా ఆనందంగా ఉందని శివసేన సుప్రీం ఉద్ధవ్ ఠాక్రే చెప్పారు. తమ సోదరులిద్దరికీ భవిష్యత్తు బాగుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉద్ధవ్ 65వ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసమైన మాతోశ్రీకి రాజ్ ఠాక్రే ఆదివారంనాడు వచ్చారు. ఆరేళ్ల తర్వాత మాతోశ్రీకి రాజ్ ఠాక్రే రావడం ఇదే మొదటిసారి. సోదరుల ఇద్దరూ ఎంతో ఆత్మీయంగా పలకరించుకుంటూ పండుగ వాతావరణాన్ని తలపించారు.

అనంతరం మీడియాతో ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడుతూ, చాలాకాలం తర్వాత తాము కలుకున్నామని, ఇద్దరూ ఎక్కడైతే పెరిగి పెద్దవాళ్లమయ్యామో అక్కడ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఇక మంచి భవిష్యత్తు ఉంటుందని తాము ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

ఉద్ధవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం సోదరులిద్దరూ దివంగత బాల్‌ఠాక్రే చిత్రపు బ్యాక్‌గ్రౌండ్‌లో ఫోటోలు దిగారు. ఆ ఫోటను రాజ్ ఆ తర్వాత సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'నా పెద్ద సోదరుడు, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెప్పేందుకు బాల్ ఠాక్రే నివాసమైన మాతోశ్రీకి వెళ్లాను' అని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## నిమిష ప్రియ ఉరి శిక్ష రద్దు

### మానవ హక్కుల ఉద్యమానికి కొత్త అధ్యాయం

యెమెన్ గడ్డపై ఉరిశిక్ష ఎదుర్కొంటున్న భారతీయ నర్సు నిమిష ప్రియకు న్యాయం ఆలస్యమైనా చివరికి అందిందనే ఊరటనిచ్చే పరిణామం ఇది. శత్రు గడ్డపై ఒక మహిళా భారతీయురాలు, హత్యాపరమైన కేసులో ఖైదుచేసి మరణశిక్ష విధించబడిన నేపథ్యంలో జరిగిన ఈ పరిణామం పలు మానవతా, నైతిక, దౌత్యపరమైన అంశాలకు ప్రతిబింబం. యెమెన్ రాజధాని సనా లో జరిగిన అత్యున్నత స్థాయి సమావేశం నిమిష ప్రియకు ఊరట కలిగించింది. ఆమె మరణశిక్షను అధికారికంగా రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయం ఒక దేశపు న్యాయ విధానం కన్నా మానవత్వానికి గొప్ప విజయం. ఈ విషయాన్ని మొదట భారత గ్రాండ్ ముఫ్తీ ఏపీ అబుబాకర్ ముస్లియార్ కార్యాలయం వెల్లడించగా, యెమెన్ ప్రభుత్వ అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. అయినా, ఇది మానవ హక్కులు, దౌత్య సంబంధాల పరంగా ఒక మైలురాయి పరిణామంగా భావించాలి. గతంలో జులై 16న నిమిషకు అమలు చేయాల్సిన ఉరిశిక్షను తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటే, భారత ప్రభుత్వం, ముస్లిం మతపరమైన సంస్థలు, మానవహక్కుల కార్యకర్తలు కలిసి తీసుకున్న ప్రయత్నాలు ఎంత బలంగా ఉండాయో స్పష్టమవుతుంది. నిమిష ప్రియ కేసు న్యాయపరంగా ఎంత సంక్లిష్టమైనదైనా, దాని వెనుక నిమిష బాధ్యతను పూర్తిగా తృణీకరించలేం. యెమెన్ జాతీయుడు మహద్‌ను ఆమె హత్య చేసిన విషయమూ విచారించాల్సిందే. అయితే ఈ హత్య ఉద్దేశపూర్వకమా, ప్రమాదవశాత్తు జరిగిందా అన్నదే ప్రధాన అంశం. మత్తుమందు ఇచ్చి పాస్‌పోర్టును తెచ్చుకోవాలన్న ప్రయత్నంలో అతను ప్రాణాలు కోల్పోవడం వల్ల హత్య శిక్షను ఆమెకు విధించారు. స్థానిక కోర్టులూ, అంతిమంగా టాప్ కోర్టూ ఆమెకు మరణశిక్ష విధించడంతో ఆమె జీవితం సెకన్లలో మారిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి సందర్భాల్లో హత్యలు ఉద్దేశపూర్వకంగా జరిగాయని చట్టాల పరంగా భావించినా, అభిప్రాయాలుగా చూస్తే అది నిజంగా గుణపాఠం కావచ్చు. నిమిష ప్రియకు చెందిన వ్యవహారాన్ని సున్నితంగా విశ్లేషిస్తే, ఒక మహిళ తన వ్యక్తిగత పత్రాలు తిరిగి పొందేందుకు తపనపడటం, అది సాధించాలనే ఆవేశంలో నిర్ణయం తప్పిపోవడం అనేది మానవ స్వభావపు వైకల్యంగా చూడవచ్చు. కానీ, అక్కడి న్యాయవ్యవస్థ దాన్ని హత్యగా పరిగణించి మరణశిక్ష విధించడమూ వారి న్యాయ విధానానికి తగ్గదే. ఈ కేసులో గమనించదగ్గది దౌత్య వ్యవస్థలు ఎలా పనిచేస్తాయన్న అంశం. భారత ప్రభుత్వం ముఖ్యంగా విదేశాంగ శాఖ, కేంద్ర న్యాయ విభాగం, ముస్లిం మతపరమైన ప్రముఖులు కలిసి కలిసికట్టుగా యెమెన్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం, మానవతా కోణాన్ని ప్రతిపాదించడం వల్లనే ఈ ఉదంతానికి పునరాలోచన వచ్చినది. గ్రాండ్ ముఫ్తీ జోక్యం అత్యంత కీలకంగా నిలిచింది. ఆయన ప్రవేశం వల్లే నిమిష మరణశిక్ష తొలుత వాయిదా పడగా, ఇప్పుడు రద్దు అయింది. నిజానికి ఇది అంతర్జాతీయ రాజకీయం, మత సంబంధాల మిళితంగా జరిగిన మానవతా విజయం. యెమెన్ వంటి దేశంలో, అక్కడి శాసనపరంగా హత్యకు ఉరి శిక్ష తప్పనిసరి అయిన చోట, ఒక్కరిని ఉరిశిక్ష నుంచి వెనక్కి తీయాలంటే అది న్యాయ మార్గమే కాదుబీ సంస్కృతి, మతం, రాజకీయం అన్నింటినీ కలిపిన బలమైన కూటమి కావాలి. ఆ కూటమినే భారతదేశం ఈ సందర్భంలో నిర్మించింది. నిమిష ప్రియను ఇప్పుడు సురక్షితంగా భారతదేశానికి తీసుకురావాలన్న ప్రయత్నాలు కొనసాగుతున్నాయని భారత అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి సుప్రీంకోర్టులో తెలిపారు. ఆరంభ దశలో సుప్రీంకోర్టులో ఆమె తరఫున ప్రదర్శించిన అత్యవసర వినతులు, తదుపరి విచారణలో కోర్టు వ్యక్తపరచిన మానవతా దృక్కోణం కూడా ఆమెకు కొత్త ఆశను నింపాయి. అయితే విదేశాంగ శాఖ ఇంకా దీనిపై అధికారిక ప్రకటన చేయలేదు. ఆ ప్రకటన రావాల్సిన అవసరం ఇప్పటికీ ఉంది. అయితే, ఈ కేసు యావత్ భారత దేశానికే గుణపాఠం. ఒక భారతీయురాలు విదేశీ గడ్డపై చిక్కుకుపోయినప్పుడు, ఆమె వెనుక దేశం నిలవాలి. ఒకే రకంగా, దేశం మాత్రమే కాదు మతసంస్థలు, సామాజిక శక్తులు కూడా నిలబడాలి. ఈ సంఘటనలో గ్రాండ్ ముఫ్తీ సంస్థది కీలకమైన పాత్ర. ఇది మతసామరస్యానికి నిలువెత్తు ఉదాహరణ. ఎందుకంటే, మతం దయ చూపించగలదు, మానవత్వం న్యాయాన్ని మించగలదు. అంతేకాదు, నిమిష ప్రియ జీవితం మానవ హక్కుల విషయంలో అంతర్జాతీయ చర్చలకు నాంది కావచ్చు. జీవితాంతర శిక్ష, హత్య శిక్ష వంటి కఠిన శిక్షలపై మళ్లీ చర్చలు కావాలి. అది ఎంతవరకు న్యాయమో, ఏ స్థాయిలో మానవతా విలువలను ప్రాతినిధ్యం వహిస్తుందో పునఃపరిశీలించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, శిక్ష న్యాయంగా ఉండాలే కానీ, ప్రతీకారంగా ఉండకూడదు. తుది వ్యాఖ్యగా చూస్తే, నిమిష ప్రియకు న్యాయం కలిగింది. కానీ ఈ సంఘటన భారత్‌కు బాధ్యతలు గుర్తు చేసింది. విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు ఎదుర్కొనే ప్రమాదాలపై ప్రభుత్వ సంరక్షణ అవసరం. అలాగే, మానవ హక్కుల పరంగా దేశాలు ఒకదానికొకటి ఆదర్శంగా నిలబడాలి. యెమెన్ ప్రభుత్వం చూపిన మార్గం, మానవతా మౌలిక విలువలకు ఓ మరొకసారి కొత్త శబ్దం ఇచ్చింది. ఈ రోజు నిమిష ప్రియఒక పేరు మాత్రమే కాదు, ఒక కథ. ఒక ఉద్యమం. ఒక మానవతా గుర్తింపు.

# దివ్య దేశ్‌ముఖ్: చదరంగంలో దూసుకుపోతున్న యువరాణి



దివ్య దేశ్‌ముఖ్ ప్రస్తుతం పంతొమ్మిది ఏళ్ల యువతి భారత చదరంగంలో ఒక సంచలనం మాత్రమే కాదు! కోట్లాదిమంది యువతకు ఒక జీవన స్ఫూర్తి. ఆమె ఆటతీరు, మొక్కవోని ఆత్మవిశ్వాసం, అత్యంత ఒత్తిడిలోనూ ప్రదర్శించే అసాధారణమైన ప్రశాంతత అందరినీ మంత్రముగ్ధులను చేస్తున్నాయి. 2025 జూలై 28న జార్జియాలోని జరిగిన ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 ను గెలుచుకోవడం ద్వారా దివ్య చరిత్రను తిరగరాసింది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్ ఫైనల్‌లో భారత చెస్ దిగ్గజం కోనేరు హంపిని ఓడించి ' ఫిడే ' మహిళల ప్రపంచ కప్‌ను గెలిచిన మొట్టమొదటి భారతీయ మహిళగా రికార్డు సృష్టించింది. ఈ అద్భుతమైన విజయంతో పాటు ఆమెకు గ్రాండ్‌మాస్టర్ బిరుదు కూడా లభించింది. దీనితో ఆమె గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను సాధించిన నాల్గవ భారతీయ మహిళగా 88వ భారతీయ గ్రాండ్‌మాస్టర్గా నిలిచింది. ఈ విజయంతో ఆమె ఉమెన్స్ క్యాండిడేట్స్ టోర్నమెంట్ 2026కి అర్హత సాధించింది. ఆమె వరల్డ్ రాపిడ్, బ్లిట్జ్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లలో అగ్రస్థానంలో ఉన్న హౌ యిఫాన్‌ను కూడా ఓడించింది. ఈ విజయం దివ్య ధైర్యానికి ఆమెలో ఉన్న అంతులేని ఆత్మవిశ్వాసానికి, అసాధారణమైన సంకల్పానికి నిదర్శనం. యువత పట్టుదల, కష్టపడే తత్వం ఎంత శక్తివంతమైనదో కలలను ఎలా నిజం చేసుకోవాలో దివ్య తన ప్రయాణం ద్వారా స్పష్టంగా నిరూపిస్తోంది.

**బాల్యం నుండి ఆట పట్ల అసాధారణ పట్టుదల:**

దివ్య దేశ్‌ముఖ్ 2005 డిసెంబర్ 9న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జన్మించింది. ఆమె ప్రయాణం కేవలం ఒక చదరంగ క్రీడాకారిణిది మాత్రమే కాదు, ఒక సాధారణ బాలిక అసాధారణ లక్ష్యాలను ఎలా చేరుకుందో చెప్పే కథ. చాలా చిన్న వయసులోనే ఆటలు, పాటలపై ఆసక్తి చూపే వయసులో దివ్య చదరంగం ఎత్తుగడలను నేర్చుకోవడం ప్రారంభించింది. అది కేవలం ఒక ఆటగా కాకుండా, ఆమె జీవితాన్ని మలుపు తిప్పే మార్గంగా మారింది. ఆట నేర్చుకోవడం మొదలుపెట్టిన కొద్ది కాలంలోనే ఆమె అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించడం మొదలుపెట్టింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో తనదైన ముద్ర వేసింది. 2012లో, కేవలం ఏడేళ్ల



వయసులో ఆమె అండర్-7 జాతీయ ఛాంపియన్‌గా నిలిచి, భవిష్యత్ విజయాలకు పటిష్టమైన పునాదులు వేసింది. ఆ తర్వాత 2014లో అండర్ -10 ప్రపంచ యూత్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించింది. ఈ విజయాలు ఆమె ప్రతిభకు, నిరంతర సాధనకు, అకుంఠిత దీక్షకు సజీవ నిదర్శనం. దివ్య ప్రయాణం అంచెలంచెలుగా సాగింది. ప్రతి అడుగు ఆమె కెరీర్‌లో ఒక మెట్టుగా నిలిచింది. 2013లో ఆమెకు ఉమెన్ ఫిడే మాస్టర్ బిరుదు లభించింది. ఆ తర్వాత 2021లో ఉమెన్ గ్రాండ్‌మాస్టర్ బిరుదును సాధించి అంతర్జాతీయ స్థాయిలో ఒక గుర్తింపును తెచ్చుకుంది. 2023లో ఆమెకు ఇంటర్నేషనల్ మాస్టర్ బిరుదు లభించింది. 2024లో ఆమె వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌గా కూడా నిలిచింది. ఈ బిరుదులు ఆమె చదరంగంలో ఎంత వేగంగా ఎంత పటిష్టంగా ఎదిగిందో స్పష్టం చేస్తాయి. ప్రతి కదలికా, ప్రతి విజయం ఆమె లక్ష్యం పట్ల ఉన్న అంకితభావాన్ని, కష్టపడే తత్వాన్ని తెలియజేస్తాయి. ఒక బాలికగా ఒక క్రీడాకారిణిగా ఆమె ఎదుర్కొన్న సవాళ్లు, ఆ ఒత్తిడిని అధిగమించిన తీరు ఆమె ప్రస్థానంలో ఎంతో కీలకమైనవి. పోటీ ప్రపంచంలో చిన్న వయసులోనే ఇంతటి శిఖరాలను అధిరోహించడం అనేది అసాధారణమైన సంకల్పానికి, నిరంతర అభ్యాసానికి, విజయం పట్ల ఉన్న అచంచలమైన విశ్వాసానికి నిదర్శనం.

**దూకుడుతో కూడిన తెలివైన ఎత్తుగడలు:**

అచంచలమైన ఆత్మవిశ్వాసమే ఆమె విజయం రహస్యం. దివ్య దేశ్‌ముఖ్ ఆటతీరును "అతి దూకుడు", "వ్యూహాత్మకం" "చమత్కారమైనది" అని దగ్గర నుండి చూసినవారు అంటారు. ఒత్తిడిలో ఆమె ప్రశాంతత క్రికెట్ లెజెండ్ ఎంఎస్ ధోనితో పోల్చడానికి దారితీసింది. ఆమె ఎప్పుడూ దాడి చేయడానికి వెనుకాడదు. ఆటలో క్లిష్టమైన, ప్రమాదకరమైన పరిస్థితులను సృష్టించి ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టడానికి ఇష్టపడుతుంది. ఆమె మాజీ కోచ్ ఆర్‌బి రమేష్ ఆమెకున్న అసాధారణమైన ఆత్మవిశ్వాసాన్ని, అలాగే క్లిష్టమైన వ్యూహాత్మక ఆట పరిస్థితుల పట్ల ఆమెకున్న అసాధారణమైన ఆసక్తిని తరచుగా ప్రశంసిస్తుంటారు. దివ్య ఎప్పుడూ సంక్లిష్టమైన పరిస్థితులకు భయపడదు. తీవ్ర ఒత్తిడిలో ఉన్నప్పుడు కూడా, పట్టుదలతో పోరాడగల మానసిక బలం ఆమెకు ఉంది. కీలకమైన మ్యాచ్‌లలో ఆమె చూపిన ప్రశాంతత, ఏ మాత్రం తొట్రుపడకుండా ఆడే తీరు ఆమె ఆటతీరుకు నిదర్శనం. ఆమె అనేకసార్లు ఓటమి అంచున ఉన్నప్పుడు కూడా చివరి వరకు పోరాడి మ్యాచ్‌లను టై-బ్రేక్‌లకు తీసుకెళ్లి విజయం సాధించిన సందర్భాలు అనేకం. ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 ఫైనల్‌లో కోనేరు హంపితో ఆమె తలపడినప్పుడు రెండు విభిన్న ఆటతీరులు కనిపించాయి. హంపి స్థిరమైన, పొజిషనల్ విధానంకు వ్యతిరేకంగా దివ్య యొక్క దూకుడు, వ్యూహాత్మక శైలి ఉంది. దివ్య తెలివిగా ఆటను తక్కువ సమయ నియంత్రణల వైపు మళ్ళించింది. అక్కడ ఆమె శక్తివంతమైన ఆట, వ్యూహాత్మక నైపుణ్యం మరింత ప్రభావవంతంగా ఉంటాయి. ఈ వ్యూహాత్మక ఆలోచన, ఆమె మొక్కవోని ఆత్మవిశ్వాసంతో కలిసి ఒక అనుభవజ్ఞుడైన దిగ్గజాన్ని ఓడించి అంతిమ బహుమతిని గెలుచుకోవడానికి సహాయపడింది. ఆమె ఆటలో ఖచ్చితమైన లెక్కలు, భవిష్యత్ కదలికలను ఊహించడం, అత్యంత ఒత్తిడిలో కూడా సరైన నిర్ణయాలు తీసుకోవడం స్పష్టంగా కనిపిస్తుంది. ఇది కేవలం ఆమెకున్న సహజసిద్ధమైన ప్రతిభ మాత్రమే కాదు, గంటల తరబడి చేసిన సాధన, వేలాది మ్యాచ్‌లను విశ్లేషించడం, ఆటపై ఆమెకున్న లోతైన అవగాహనను కూడా సూచిస్తుంది. గ్రాండ్‌మాస్టర్ అభిజిత్ కుంటే వంటి నిపుణులు దివ్యలో అరుదైన పరిపక్వతను గమనించారు. ఆమె అనుకూలమైన ప్రతికూల పరిస్థితులలో కూడా అద్భుతంగా రాణించగలదని పేర్కొన్నారు. ఆమె గెలిచిన ప్రతి మ్యాచ్ వేసిన ప్రతి ఎత్తుగడ ఆమెలోని అసాధారణమైన మేధస్సును, దృఢ సంకల్పాన్ని చాటి చెబుతాయి.

**ఆమె నవతరం స్ఫూర్తి ప్రదాత:**

భవిష్యత్ ఆశాకిరణంగా ఒక అద్భుతమైన సందేశం ఆమె విజయం. దివ్య దేశ్‌ముఖ్ కథ కేవలం చదరంగంలో ఆమె సాధించిన విజయాలకే పరిమితం కాదు! ఆమె ఒక శక్తివంతమైన సందేశాన్ని అందిస్తుంది. ఆమె యువత, అసాధారణ విజయాలు ఆమెను శక్తివంతమైన ఆదర్శంగా నిలబెట్టాయి. వయసు విజయానికి అడ్డంకి కాదని, అంకితభావం, భయం లేని దృక్పథంతో ఏదైనా సాధించవచ్చని ఆమె నిరూపించింది. భారత చదరంగంలో ముఖ్యంగా మహిళల చదరంగంలో ఆమె ఒక గొప్ప మార్గదర్శి. కోనేరు హంపి, హారిక ద్రోణవల్లి, వైశాలితో సహా గ్రాండ్‌మాస్టర్ బిరుదును సాధించిన నాల్గవ భారతీయ మహిళగా ఆమె నిలిచింది. ఇది భారత చదరంగ చరిత్రలో ఒక మైలురాయి. దివ్య యొక్క నిరంతర కృషి, అంకితభావం చదరంగంలోనే కాకుండా, జీవితంలో లక్ష్యాలను చేరుకోవాలనుకునే ప్రతి యువతీ యువకుడికి ఒక మార్గదర్శిగా నిలుస్తుంది. ఆమె ప్రపంచ కప్ విజయం ద్వారా నేరుగా గ్రాండ్‌మాస్టర్ బిరుదును పొందడం అనేది ఆమె అసాధారణ సామర్థ్యానికి, పట్టుదలకు నిదర్శనం. "యువత నిజంగా ఏదైనా సాధించాలని అనుకుంటే, వయసు ఒక సంఖ్య మాత్రమే" అని దివ్య తన ఆట ద్వారా తన విజయాల ద్వారా నిరూపిస్తోంది. ఆమె ప్రయాణం అడ్డంకులను ఛేదించి, అసాధ్యమనిపించే వాటిని సాధించగల స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుంది. ఆమె విజయాలు ఆశావహులైన క్రీడాకారులకు స్ఫూర్తినిస్తాయి. ఆమె ఆట శైలి మానసిక బలం ఆమెను భవిష్యత్తులో మహిళల ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిళ్లకు బలమైన అభ్యర్థిగా చేస్తాయి. ప్రతికూల పరిస్థితులను అధిగమించి, తన కలలను నిజం చేసుకున్న దివ్య దేశ్‌ముఖ్ భవిష్యత్తులో భారత చదరంగానికి మరిన్ని గొప్ప విజయాలను అందిస్తుందని ఆశిద్దాం. ఆమె ప్రస్థానం ఇంకా ప్రారంభమే, ఆమె ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించనుంది. "కలలు కనడం ప్రారంభం మాత్రమే, వాటిని నిజం చేసుకోవడం అద్భుతమైన ప్రయాణం" అని దివ్య విజయగాథ మనకు నేర్పుతుంది.

**-జనక మోహన రావు దుంగ**
**8247045230**

# సమాజ సేవలో నేను సైతమంటూ కణిక సంస్థ



వేదాలు పుట్టిన భూమి మనది, వీర నారీమణులు నడిచిన నేల మనది. బానిసత్వాన్ని పారద్రోలుటకు పోరాటం చేసిన దేశం మనది

మరోవైపు స్వచ్ఛందసేవా సంస్థలు స్థాపించి స్త్రీ సాధికారత కొరకు కృషి చేస్తు, కవులను, కళాకారులను ప్రోత్సాహిస్తూ మానవ వికాసానికి ఇతోధికంగా పాటుపడటం మనం చూస్తూనే ఉన్నాము. ఈ కోవకు చెందిన సాహిత్య సేవా సంస్థనే " కణిక" కూడా! యత్ర నార్యంతు పూజ్యంతె తత్ర రమంతి దేవతః అని పెద్దలు అన్నారు. ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు నివాసముంటారని అర్థం. అడుగడుగున జరుగుతున్న అన్యాయాలు అఘాయిత్యాలతో మానసిక సంఘర్షణకు లోనవుతున్నవారికి బతుకుమీద ఆశ కలిగించే విధంగా వారిలో స్ఫూర్తిని నింపే మాటలతో మార్చాలని భావించిన ప్రముఖ కవయిత్రి, రచయిత్రి, వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీమతి రమాదేవి కులకర్ణి గారు ఒక ప్రయివేటు స్కూలు ప్రిన్సిపల్ గా దీర్ఘకాలం అనితర కృషి చేసి వేలాదిమంది విద్యార్థులతో పాటు తీర్చి దిద్దటంతో పాటు అనేకమంది ఉపాధ్యాయులకు బోధనా మెలకువలను నేర్పిన ఉత్తమ ఉపాధ్యాయురాలు. ఇటీవలనే వృత్తికి విరామం ఇచ్చి తనకు అమిత ఇష్టమైన రంగంలోమోటివేషనల్ స్పీకర్ గా ఎన్నో తరగతులు నిర్వహిస్తున్నారు ఆన్లైన్ లో ఆంగ్ల తరగతులు కూడా నిర్వహిస్తున్నారు. ఇలా ఎన్నో బాధ్యతలు నిర్వహిస్తూ కుటుంబాన్ని పద్ధతిగా నడిపిస్తూ బాధ్యతాయుతమైన ఇల్లాలిగా, మూర్తీ భవించిన తల్లిగా తన పిల్లలకు సామాజిక విలువలు నేర్పిస్తూ ప్రతి ఒక్కరూ ఇలాగే ఉండాలనే విధంగా అందరికీ ఆదర్శప్రాయమవుతూ సాహిత్యరంగానికి తన వంతు ఏదైనా చేయాలనే ధృడ సంకల్పాన్ని సాకారం చేస్తు 2019 సంవత్సరం మార్చి 24వ తేదీన కేవలం 20 మంది సభ్యులతో వినీల విజయదుర్గ గారు అదనపు అడ్మిన్ గా ప్రారంభం అయింది ఈ కణిక సాహిత్య, సామాజిక సేవ, విద్యారంగ వేదిక అనే సంస్థ. ప్రస్తుతం ఈ సంస్థ కార్యవర్గంను చూద్దాం..రమాదేవి కులకర్ణివ్యవస్థాపక అధ్యక్షులు విజయ కులకర్ణి,ప్రధాన కార్యదర్శి సత్య నీలిమ,ఉపాధ్యక్షులుకార్యవర్గ సభ్యులు పొర్ల వేణుగోపాల్ వరలక్ష్మి యనమండ్రశ్రీ సుధా కొలచన సాయి ప్రవంతి జాదవ్,దేవులపల్లి రమేశ్,గిరిజారాణి కలవలమంగు





కృష్ణ కుమారి, గజవెల్లి శ్రీనివాసా చారి,కోశాధికారి ప్రహర్షిత భరద్వాజ్,ఈ సంస్థ వాట్సాప్ సమూహం మొదలు పెట్టిన నాటినుండి రోజుకొక అంశం ఇస్తూ కవుల చేత రాయిస్తూ మధ్యమధ్యలో ప్రత్యేకంగా పోటీలు నిర్వహించడమే గాక ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు కూడా అందిస్తుంది. కరోనా కారణంగా పాఠశాలలు మూతబడితే పాఠశాలలో పనిచేసే ఆయమ్మకు నెలకు సరిపడా సరుకుల కొరకు ఒక దుకాణం మాట్లాడి వారికి ఒక సంవత్సరం పాటు అందించి ఒక కుటుంబాన్ని ఆదుకుంది. మన కణిక సంస్థ అధ్యక్షురాలు రమాదేవి కులకర్ణి కరోనా కాలంలో షూటింగ్ లు లేక ఇబ్బంది పడేటి బుల్లితెరలో పనిచేసే వారికి కూడా నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు కణిక సభ్యులు. ఘట్ కేసర్ రోడ్డుపై వలసలకు వచ్చి కరోనాకాలంలో తిరిగి ఊరికి వెళ్ళేవారు రహదారుల వెంట నడుచుకుంటూ వెళ్ళేవారికి భోజనం, నీరు ఏర్పాటు చేశారు. ఉప్పల్ లో వాన నీరు ఇళ్ల లోకి వచ్చినప్పుడు కూడా తను బయటికి రాలేని పరిస్థితి ఉన్నా కూడా ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం వ్యక్తికి, సంస్థకు కూడా గర్వకారణమే. ఈ సంస్థ ఆన్లైన్ లో వాట్సప్ వేదికగా రమాదేవి కులకర్ణి సారధ్యంలో ప్రారంభమైనప్పటి నుండి ఎన్నో సాహిత్య కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతోంది. ప్రతిరోజూ వినూత్నమైన ప్రక్రియల ద్వారా సాహిత్యాన్ని ప్రోత్సహిస్తూ... వివిధ పోటీలు నిర్వహిస్తోంది కణిక! అలాగే అందరికన్నా మొదట వంద కవితలు పూర్తి అయినవారికి రూ.500/- బహుమానంగా పూర్వం అందించారు. ఆ పై వంద పూర్తి చేసిన 20 మందికి, ప్రతిరోజూ టాప్లో ఉత్తమంగా నిలిచిన వారికి అభినందనపత్రాలు కూడా అందిస్తున్నారు. ఎందరో సాహితీ ద్రష్టలతో, మార్గదర్శుల ఆశీస్సులు, అందండలతో సాగుతోంది. 2021 లో ఆన్లైన్ లో మొదటి వార్షికోత్సవం జరుపుకుంది కణిక. ప్రతి రోజు ఒక అంశాన్నిచ్చి కవితలు వ్రాయించి పురస్కారాన్ని ఇస్తుంది కణిక సంస్థ. ప్రత్యేకమైన రోజులలో.. వివిధ పోటీలు నిర్వహిస్తోంది. యువ చేతన ద్వారా సేవా కార్యక్రమాలు కూడా చేపడుతోంది. కనుక నిర్వహిస్తున్న పోటీల శీర్షికలు చాలా బాగుంటాయని పలువురు ప్రశంసిస్తున్నారు. బుధవారం బాద్షా, రవివారం రాగ కణిక, సోమవారం కవితాంజలి, మంగళవారం మగువా ఓ మగువా, శుక్రవారం మినీ కవిత, శనివారం చిత్ర కవిత ఇలా చక్కని శీర్షికలతో కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉంది కణిక. శ్రీ బైస దేవదాస్ గారి ప్రోత్సాహంతో బుధవారం బాద్షా అనే శీర్షికతో నిర్వహిస్తున్న కవిత పోటీల విజేతల ఫలితాలు నేటి నిజం పత్రికలో ప్రచురితమవుతున్నాయి. రవివారం రాగ కణిక ఫలితాలు తరుణిలో ప్రచురితమాయ్యాయి. ఇప్పుడు ఇంకా కొంగొత్త ప్రయోగాలతో.. ముందుకు సాగుతోంది కణిక. మదర్స్ డే సందర్భంగా "అమ్మా నీకు వందనం" అనే కార్యక్రమం చేయడం జరిగింది. శ్రీ ఏనుగు నరసింహారెడ్డి, ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక తేజ, ఐనంపూడి శ్రీ లక్ష్మి , ప్రత్తిపాక మోహన్ గార్లు వంటి ప్రముఖులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమానికి వన్నె తీసుకొచ్చారు. మాతృభాషా దినోత్సవం, ప్రపంచ పర్యావరణ దినోత్సవం, కాళోజి, గురజాడ, అలిశెట్టి ప్రభాకర్ జయంతి ఇలాంటి వివిధ కార్యక్రమాలలో కవితా అంశాలు, వ్యాసరచనల మీద పోటీలు నిర్వహించి శ్రీ ఏనుగు నరసింహారెడ్డి గారు, ప్రతిపాక మోహన్ గారు, బైసా దేవదాస్ గారు నందిని సిద్ధారెడ్డి గారు వంటి ప్రముఖుల చేతుల మీదుగా వీళ్ళకు సన్మాన పత్రాలను, నగదు బహుమతులను అందజేయడం జరిగింది. కణిక అనే అంతర్జాల వేదిక ద్వారా సాహిత్యానికి కొంత ఉడతా భక్తిగా సేవలను అందిస్తూ.... దాంట్లో భాగంగానే కణిక స్ఫూర్తి ద్వారా ప్రతి 15 రోజులకు ఒకసారి మోటివేషనల్ స్పీకర్స్ ద్వారా మోటివేషనల్ టాక్స్ ప్రెజెంట్ చేయిస్తున్నారు. దీని ద్వారా చాలా మంది స్టూడెంట్స్, హౌమ్ మేకర్స్,ఎంప్లాయిస్‌మాలో ఒక ధైర్యం వచ్చింది అని చెబుతున్నారు. "మాటే మంత్రం! సరైన మాట ద్వారా కొంత ఓదార్పును, ధైర్యాన్ని, చైతన్యాన్ని తీసుకురాగలుగుతున్నానని సంతృప్తి నాకుంది" అని అధ్యక్షురాలు రమాదేవి ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొందరి పెదవుల మీదైనా చిరునవ్వుగా మిగిలిపోవాలి అన్నది నా ఆశయం అంటారావిడ. ఇక్కడితో అయిపోలేదు..అయిపోతే కణికనిరంతర సేవా సంస్థ ఎలా అవుతుంది?దానికి విరామం, విశ్రాంతిఅంటూ లేవు. 10-12-2023 నాడు, హైదరాబాదు నడిబొడ్డులో, రవీంద్రభారతి వేదికగా జరిగిన "కణిక కుటుంబ ఆత్మీయ సమ్మేళనం"రమాదేవి పిలుపందుకుని, ఇరు తెలుగు రాష్ట్రాల నుండి- దూరాభారాలు ఎంచకుండా, శ్రమను కోకుండా... కణిక కుటుంబసభ్యులు 80 మంది కణిక కుటుంబ కలయికకు హాజరైనారు. అద్దంకి, నెల్లూరు, బాపట్ల, విశాఖపట్నం, విజయవాడ, ఎల్లారెడ్డిపేట, జగిత్యాల, వరంగల్, హన్మకొండ, మంథని... ఇక హైదరాబాదు మూలమూలల నుండి ఎందరో కవులు, కళాకారులు పాల్గొన్నారు. మేమంతా ఒకే కుటుంబమని చెప్పడమే కాదు వివిధ కార్యాక్రమాలను విజయవంతం చేసి చూపిస్తారు కణిక సభ్యులు. మధురమైన పాటలు. ఆహుతులు, అతిథులు అందరితో కళకళాడింది రవీంద్ర భారతి మొదటి అంతస్థులోని సమావేశ మందిరం. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డా. నాళేశ్వరం శంకరం గారు సభాధ్యక్షులు. అక్షరయాన్ వ్యవస్థాపకురాలు, 'చిత్రవాణి' డైరెక్టర్ శ్రీమతి అయినంపూడి శ్రీలక్ష్మిగారు ముఖ్య అతిథి. తెలంగాణ రుబాయిల బాద్షా, ప్రముఖ రచయిత, అధనపు జిల్లా కలక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి గారు ఆత్మీయ అతిథి. 'నేటినిజం' పత్రిక ప్రధాన ఎడిటర్ శ్రీ బైసా దేవదాసుగారు ప్రత్యేక అతిథి. ఆయన అనుపమాన సాహితీ సేవకు గాను ఆయనకు "సాహితీ బాద్షా" పురస్కారం ప్రదానం చేయబడింది. పత్రికా రంగంలో నిక్కచ్చిగా, నిజాయితీగా నాటి నుండి నేటి దాకా నిజం కోసం నిలబడిందే " నేటి నిజం " తమ కణిక కలానికి బలం నేటి నిజం అని చెప్పారు రమాదేవి. చంద్రుడికో నూలు పోగులా శ్రీ బైసా దేవదాస్ గారికి సాహితీ బాద్షా పురస్కారం ప్రదానం చేశారు. ఇక ఈ సభకు ప్రత్యేక ఆకర్షణ- "గాంధీ కింగ్ స్కాలర్షిప్" పొందుతున్న కుమారి జయలక్ష్మి. చెత్త ఏరుకు బ్రతికే కుటుంబ నేపథ్యం నుండి 17దేశాల యువ పార్లమెంటుకు ప్రెసిడెంటుగా ఎదిగిన ఒక అమ్మాయి. తనే "చెత్తబండి(దీర్ఘకవిత)" తొలిప్రతి స్వీకర్త. 'కళాశ్రీ' సౌరం ప్రవీణ్ కుమార్ ఓపెనింగ్ ఇన్నింగ్సుతో సభ ప్రారంభమైనది. తరువాత ఇమ్రాన్ మాస్టర్, మంజరి మాస్టర్, విజయ కులకర్ణి (రమక్క చెల్లెలు) వారి నాట్యబృందం.. గణేశ వందన నృత్య ప్రదర్శనతో, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైనది. కణిక లో ఉపభాగాలుగ కణిక స్ఫూర్తి ( వ్యక్తిత్వ వికాస తరగతులు ) కణిక కవన కార్యశాల ( నూతన కవులకు కవిత్వపు మెళకువలు నేర్పించి వారిచేత కవిత్వం రాయిస్తున్నారు ) కథా కణిక ( కథా రచన ) ఉన్నాయి. అక్షరం అమ్మ, అక్షరాన్ని హత్తుకున్నాను ఉడతా భక్తిగా నేను సేవలందిస్తాను అంటారు రమాదేవి కులకర్ణి.

ఈ ప్రస్థానం ముందుకు సాగుతోంది.

**కణిక ఆత్మీయ కలయిక సందర్భంగా..**
**దేవులపల్లి రమేశ్,**
**నంగునూర్, సిద్దిపేట**

## నాగ పంచమి... జస్ట్ ఇలా చేయండి..

భక్తి



శ్రావణ మాసం అంటేనే శుభకరం.. మంగళకరం. అలాంటి మాసంలో పర్వదినాలు చాలా ఉన్నాయి. ఈ మాసంలో వచ్చే తొలి పండగ నాగ పంచమి. ఈ ఏడాది శ్రావణ శుక్ల పంచమి జులై 29వ తేదీ.. అంటే మంగళవారం వచ్చింది. ఈ రోజు శ్రీవల్లీదేవ సేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి (కుమారస్వామి) వారిని భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. అదీకాక మంగళవారం అంటేనే శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని భక్తులు ఆరాధిస్తారు. దీంతో మంగళవారం నాడే నాగపంచమి కూడా రావడంతో.. ఆ స్వామి వారిని పూజించేందుకు సుబ్రహ్మణ్య స్వామి వారి దేవాలయాలకు భక్తులు పోటెత్తనున్నారు. ఈ రోజు తెలుగు రాష్ట్రాల్లోని నాగేంద్ర స్వామి వారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడనున్నాయి. అదికాక హిందూ మతంలో పాములను దైవంగా ఆరాధిస్తారు.

తెల్లవారుజామునే లేచి.. తల స్నానం చేసి శుభ్రమైన దుస్తులు ధరించి.. మీ ఇంటికి సమీపంలోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి దేవాలయానికి వెళ్లి ఆవు పాలతో అభిషేకం చేయించండి. ఈ రోజు సాత్విక ఆహారం తీసుకోండి. ఒంటి పూట భోజనం చేయండి. రాత్రికి చాపపై నిద్రించండి. లేకుంటే శివాలయాల్లో రావి చెట్టు కింద జంట నాగులకు మంచి నీటితో శుభ్రం చేయండి. అనంతరం ఆవు పాలతో అభిషేకం చేయండి. (విగ్రహాలు మొత్తం తడిచే విధంగా ఆవు పాలు పోయాలి). అనంతరం పసుపు కుంకుమలతోపాటు ఎర్రని పూలతో పూజించండి. ఆవు నెయ్యితో దీపారాధన చేయండి. ఆగరబత్తులు వెలిగించి ధూపాన్ని సమర్పించాలి. చివరకు స్వామి వారికి హారతి ఇచ్చి.. నమస్కరించి.. మన మనస్సులోని కోరికలు తెలపాలి.

ఈ మంత్రాన్ని..ఓం భుజంగేశాయ విద్మహే.. సర్పరాజాయ ధీమహి.. తన్నో ముక్తి నాగ: ప్రచోదయాత్ (ఈ మంత్రాన్ని సాధ్యమైనన్ని సార్లు పఠించండి).

ఈ రోజు 12 రాశుల వారు.. ఈ విధంగా పరిహారం చేసుకోవచ్చు. మేష రాశి: ఈ రాశి వారు శివునికి రుద్రాభిషేకం చేయాలి. దీని వల్ల మేలు జరుగుతుంది. మహా శివుని అనుగ్రహంతో కష్టాలు తొలగి, శుభ ఫలితాలు కలుగుతాయి. వృషభ రాశి: ఈ రాశివారు ఒక వెండి నాణేన్ని ప్రవహించే నదిలో వదలాలి. ఇలా చేయడం వల్ల అదృష్టం వరిస్తుంది. మిథున రాశి: ఈ రాశి వారు పెసరపప్పు దానం చేయాలి. శివుడిని పూజించి.. ఉపవాసం ఉండడం వల్ల ఉత్తమ ఫలితాలు వస్తాయి. కర్కాటక రాశి: ఈ రోజు ప్రవహించే నీటిలో కొబ్బరికాయ వదలాలి. మహాశివునికి జలాభిషేకం చేయాలి. అలా చేయడం వల్ల ఆగిపోయిన పనులు పూర్తవుతాయి. సింహా రాశి: ఈ రోజు అవసరంలో ఉన్నవారికి ఎండు కొబ్బరికాయను దానం చేయాలి. అలాగే ఆలయంలో శివునికి జలాభిషేకం చేయడం వల్ల మంచి ఫలితాలు పొందుతారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
బుధవారం
30, జులై, 2025





## మాజీ మంత్రి శ్రీరాములు సంచలన కామెంట్స్.. మట్టి తినే దుస్థితికి తెచ్చారు

**బళ్లారి(బెంగళూరు): నవభూమి:** రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత తీవ్రం అయ్యింది.. అందరికీ అన్నం పెట్టే రైతు కొప్పళ జిల్లాలో మట్టితిన్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏడాదిన్నర కాలంలో 980 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటూ మాజీ మంత్రి శ్రీరాములు ప్రభుత్వంపై మండిపడ్డారు. బళ్లారిలోని తన నివాసంలో రైతు సంఘం నాయకులు దరూరు పురుషోత్తమగౌడ, జిల్లా ఫర్టిలైజర్స్ యజమానుల సంఘం అధ్యక్షుడు ఐనాత్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోకా అనీల్ తదితర బీజేపీ నాయకులతో కలిసి ఆయన విలేకరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆత్మహత్య చేసుకున్న రైతులకు కనీసం పరిహారం కూడా ఇవ్వలేదని, మైసూర్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాలు ఎందుకు జరుపుకుంటుందో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు. ఏటా అతివృష్టి, అనావృష్టి లతో అన్నదాత విలవిలలాడుతున్నారన్నారు. రైతులకు యూరియాలు దొరక్క మట్టితింటూ నిరసన వ్యక్తం చేయడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం పంపే యూరియాను రాష్ట్రంల శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు అక్రమంగా పంపిస్తోందని ఆరోపించారు. సిద్దరామయ్య కుమారుడు యతేంద్ర తండ్రిని మైసూర్ రాజు ఒడయార్‌తో పోలుస్తూ డబ్బాలు కొట్టుకోవడం సిగ్గు చేటన్నారు. రైతుసంఘ నాయకుడు పురుషోత్తమ గౌడ, ఐనాత్‌రెడ్డి తదితరులు ప్రభుత్వంపై మండిపడ్డారు.

## నా చేతులారా వాళ్లను చంపాలనుకునేదాన్ని.. ఉగ్రవాదుల హతంపై పహల్గాం మృతుడి భార్య..



**పహల్గామ్-నవభూమి:** మారణహోమానికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని సోమవారం భద్రతాబలగాలు మట్టుబెటడంపై బాధిత కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. జమ్మూకశ్మీర్ లోని శ్రీనగర్ లో పహల్గాం దాడి ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు సమాచారం అందుకున్న భద్రతాబలగాలు 'ఆపరేషన్ మహదేవ్ పేరుతో వారిని వెతికి హతమార్చాయి. దాంతో ఆ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి కుటుంబాలు తమకు న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన సంతోష్ జగ్దాలే భార్య ప్రగతి జగ్దాలే ముగ్గురు ఉగ్రవాదుల హతంపై స్పందించారు. ఆ ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టడంతో తమకు కొంత న్యాయం జరిగిందని అన్నారు. ఉగ్రవాదులను అంతం చేసిన భారత సైన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. గడిచిన మూడు నెలలుగా తాను ఎంత క్షోభను అనుభవిస్తున్నానో మాటల్లో చెప్పలేనని ఉబికి వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ గద్గద స్వరంతో చెప్పారు. 'నువ్వు పహల్గాంకు ఎందుకు వెళ్లావు..? నువ్వు తప్పకుంట ఇంటికి తిరిగి రావాలి' అని తాను తరచూ ఆయన ఫొటోతో మాట్లాడుతున్నానని మీడియా ప్రతినిధులతో చెబుతూ ప్రగతి జగ్దాలే ఏడ్చారు. ఆ ఉగ్రవాదుల అంతం వార్త కోసం తాము ఇన్నాళ్లుగా ఎదురుచూస్తున్నామని చెప్పారు. ఇప్పుడు ఆ వార్త విన్నామని అన్నారు. 'నా దగ్గర తుపాకీ ఎందుకు లేదు..? ఉంటే నేనే ఆ ఉగ్రవాదులను నా చేతులారా కాల్చి చంపేదాన్ని' అని తాను తరచూ అనుకునేదాన్నని ప్రగతి జగ్దాలే చెప్పారు.

# చంద్రుడిని 'చందమామ' అని ఎందుకు పిలుస్తారు?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆకాశంలో వెన్నెల కురిపిస్తూ.. మనసును దోచుకునే ఆ చందమామ .. కేవలం ఒక ఖగోళ వస్తువు మాత్రమే కాదు. మన చిన్ననాటి జ్ఞాపకాల్లో.. అమ్మమ్మలు చెప్పే కథల్లో, పురాణాల్లో, మన సంస్కృతిలో ఒక అంతర్భాగంగా నిలిచింది. పున్నమి రాత్రి ఆకాశంలో మిరుమిట్లు గొలిపే ఈ వెండి వెన్నెల గోళం వెనుక ఎన్నో కథలు, మరెన్నో విశ్వాసాలు దాగి ఉన్నాయి. పిల్లలకు గోరుముద్దలు తినిపించేటప్పుడు చెప్పే "చందమామ రావే, జాబిల్లి రావే" పాట దగ్గరి నుంచి.. పౌరాణిక గాథల్లో చంద్రుడి జననం, వంశాల ప్రస్తావన వరకు.. చందమామ మన జీవితాలతో పెనవేసుకుపోయాడు. మన పురాణాలు, ఇతిహాసాలు, ఆచారాలు, క్యాలెండర్‌లు.. ఇలా అన్నింటిలోనూ చంద్రుడు ఒక భాగంగా ఉన్నాడు. అంతరిక్షంలో ఒక వస్తువుగా మాత్రమే కాకుండా.. మరెన్నో రకాలుగా చంద్రుడిని మనం భావిస్తున్నాం. మనుషులకు, చందమామకు ఎప్పటినుంచో ఒక విడదీయలేని బంధం కలిగి ఉంది. అయితే చంద్రుడికి 'చందమామ' అనే పేరు ఎందుకు వచ్చింది అనేదానిపై మన పురాణాల్లో, చరిత్రలో రకరకాల కారణాలు ఉన్నాయి.

**చంద్రుడి పురాణాల్లో ఉన్న కథ**

మన పురాణాల్లో పునర్జన్మకు ప్రతీకగా చంద్రుడిని భావిస్తారు. పురాణాల ప్రకారం.. చంద్రుడు తన 27 మంది భార్యలలో (నక్షత్రాలు) ఒకరిని మాత్రమే ఇష్టపడటం వల్ల ఆయన క్షయ వ్యాధితో శపించబడినట్లు తెలుస్తోంది. ఇక మరో పురాణ కథ ప్రకారం.. బృహస్పతి (గురుడు) భార్య అయిన తారను చంద్రుడు ఎత్తుకుపోయాడు. దానివల్ల దేవతలు చంద్రుడిపై తీవ్ర ఆగ్రహానికి గురవుతారు. ఈ రెండు కథల్లోనూ.. చంద్రుడు తన ఆకారం నుంచి క్షీణించడం మొదలుపెట్టి.. చివరికి శాశ్వతంగా అదృశ్యం అవుతానేమోనని భయపడ్డాడు. శివుడి సాయం:తాను అదృశ్యం అవుతాననే భయంతోనే చంద్రుడు ఆ పరమశివుడి సహాయాన్ని కోరాడు. ఒక పౌరాణిక గాథలో.. ఆ మహాశివుడు గంగను తన జటాజూటంలో ధరిస్తాడని.. దీంతో గంగ పునర్జన్మనిస్తుందని చెబుతారు. మరణించిన వారికి ఆ పరమశివుడు కొత్త జీవితాన్ని ఇవ్వగలిగితే.. క్షీణిస్తున్న చంద్రుడిని కూడా మళ్లీ పునరుజ్జీవింపజేయగలడని పౌరాణిక రచయిత దేవదత్త పట్నాయక్ తన వ్యాసంలో రాశారు. ఇక.. శివుడు గుజరాత్‌లోని సోమనాథ్‌లో చంద్రుడి ముందు ప్రత్యక్షమై.. అతన్ని తన జటాజూటంలో ఉంచినట్లు చెబుతారు. దీంతో చంద్రుడు మళ్లీ వృద్ధి చెందడం ప్రారంభించాడని నమ్మకం. అప్పటి నుంచి.. చంద్రుడిని 'సోమ' అని పిలుస్తారు. ఇది పునరుత్పత్తి, ఆశకు ప్రతీక అని విశ్వసిస్తారు.

ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ.. 75 శాతం ప్రజాదరణతో మళ్లీ నంబర్ వన్ యెమెన్ కీలక నిర్ణయం.. నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు?

**చంద్రుడికి సామ్రాజ్యాలతో సంబంధం**

చంద్రుడికి సంబంధించిన చిహ్నం చరిత్రలో మహావీరుల వద్ద కూడా ఉంది. 17వ శతాబ్దంలో మరాఠా చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్.. తన నుదుటిపై ఎల్లప్పుడూ.. చంద్రకోర్‌ను (చంద్రవంక) ధరించేవారు. ఇది స్వాతంత్ర్యం, స్వరాజ్యానికి గుర్తుగా భావించేవారు. స్వాతంత్ర్యం సాధించాలనే కాంక్షను ప్రజల్లో ప్రేరేపించడానికి చంద్రవంకను ఉపయోగించేవారు. అమావాస్య చీకటి రాత్రి తర్వాత చంద్రుడు వృద్ధి చెందడం ప్రారంభించి పౌర్ణమి నాటికి నిండుగా మారుతాడని అందరికీ గుర్తు చేయడానికి చంద్రవంకను చిహ్నంగా భావించేవారని దేవదత్త పట్నాయక్ రాసుకొచ్చారు.

**ఇస్లాంలోనూ చంద్రుడికి ప్రాధాన్యత**

హిందూ పురాణాల్లోనే కాకుండా ఇస్లాం మతంలోనూ చంద్రుడికి కీలక ప్రాధాన్యత ఉన్నట్లు అర్థం అవుతోంది. పాకిస్తాన్, టర్కీ జెండాలపైనా చంద్రవంకను ఉంచారు. అయితే చంద్రుడిని మొదట మతపరమైన చిహ్నంగా కాకుండా.. కేవలం సామ్రాజ్యపరంగా మాత్రమే ఉపయోగించేవారు. 15వ శతాబ్దంలో ఒట్టోమన్లు.. బైజాంటియన్‌ను గెలుచుకున్న తర్వాత చంద్రవంకను ఉపయోగించినట్లు చెబుతారు.

**జైన మతంలోనూ చంద్రుడు**

భారతీయ పురాణాల్లో చంద్రుడి ప్రాధాన్యత మరింత లోతుగా ఉంది. జైన సంప్రదాయాల ప్రకారం.. చంద్రగుప్త మౌర్యుడికి ఆ పేరు రావడానికి వెనుక ఒక ఆసక్తికరమైన స్టోరీ ఉంది. ఆయన తల్లికి చంద్రకాంతి కలిగిన నీటిని తాగాలనే కోరిక ఉండేది. అయితే చంద్రకాంతితో తడిసిన నీటిని చాణక్యుడు ఆమెకు అందించడం ద్వారా కోరికను నెరవేర్చాడు. అందుకే చంద్రగుప్త మౌర్యుడికి ఆ పేరు వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. చంద్రుడిని 'చందమామ' అని ఎందుకు పిలుస్తాం?

భారతదేశ రాజులు తరచూ తమ వంశాన్ని చంద్రుడికి లేదా సోమ వంశానికి.. సూర్యుడికి లేదా సూర్య వంశానికి చెందినవిగా పేర్కొన్నట్లు పురాణాలు, చరిత్రలో రాశారు. మన హిందూ పురాణాల్లా రామాయణం, మహాభారతానికి ఎంతటి ప్రాముఖ్యత ఉందో మనందరికీ తెలిసిందే. రామాయణం సూర్యవంశం కథ అయితే.. మహాభారతం చంద్రవంశం కథను ఆధారంగా చేసుకుని చెబుతారు. ఇందులో మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. సూర్యవంశానికి చెందిన శ్రీరాముడిని 'రామచంద్రుడు'

## మహిళా డాక్టర్ డిజిటల్ అరెస్ట్.. 3 నెలల్లో 19 కోట్లు కాజేశారు



**సూరత్-నవభూమి:** దేశంలోనే అత్యంత పెద్ద డిజిటల్ అరెస్టు స్కాం చోటుచేసుకున్నది. గుజరాత్ లోని గాంధీనగర్‌కు చెందిన ఓ డాక్టర్‌ను సైబర్ క్రిమినల్స్ మోసం చేశారు. ఆ డాక్టర్ వద్ద నుంచి సుమారు 19 కోట్లు కాజేశారు. మూడు నెలల వ్యవధిలో ఆ మొత్తాన్ని డిజిటల్ అరెస్టు రూపంలో దోచేశారు. అధికారులమని చెబుతూ కొందరు వ్యక్తులు ఫోన్‌లో బెదిరించి ఆ డబ్బును తమ అకౌంట్లలోకి మళ్లించుకున్నారు. ఈ కేసులో సూరత్‌కు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని అకౌంట్‌లో రూ.కోటి ఉన్నట్లు గుర్తించారు. అయితే సీనియర్ డాక్టర్‌ను 19 కోట్ల మేర మోసం చేసిన వ్యక్తులకు చెందిన నెట్వర్క్ గుట్టు విప్పేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. తొలుత మార్చి 15వ తేదీన ఓ లేడీ డాక్టర్‌కు ఫోన్ కాల్ వచ్చింది. ఫోన్‌లో అభ్యంతరకరమైన కాంటెంట్ ఉన్నట్లు ఆమెను బెదిరించారు. ఫోన్‌ను డిస్‌కనెక్ట్ చేసి, మనీల్యాండరింగ్ కేసు నమోదు చేయనున్నట్లు ఆ ఫోన్‌కాల్‌లో బెదిరించారు. ఆ తర్వాత వేర్వేరు వ్యక్తుల నుంచి అధికారులమని ఫోన్ కాల్స్ వచ్చాయి. సబ్ ఇన్‌స్పెక్టర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ అంటూ ఆమెను బెదిరించారు. దీంతో ఆ డాక్టర్ డిజిటల్ అరెస్టు అయ్యింది. ఆ భయంలో ఆమె సుమారు 19 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేసింది. మూడు నెలల వ్యవధిలో ఆ మొత్తాన్ని దాదాపు 35 వేర్వేరు అకౌంట్లకు పంపించింది. డాక్టర్‌కు చెందిన బంగారు ఆభరణాలపై కూడా మోసగాళ్లు రుణం తీసుకున్నారు. ఆ డబ్బును వాళ్లు మరో అకౌంట్‌కు బదిలీ చేశారు. నిత్యం వీడియో కాల్స్ చేస్తూ కూడా ఆ డాక్టర్‌ను మోసగాళ్లు బెదిరించారు. అయితే ఇటీవల సడెన్‌గా ఆమెకు కాల్స్ ఆగిపోయాయి. దీంతో ఆ మహిళా డాక్టర్ తన బంధువులకు ఈ విషయాన్ని చెప్పింది. జూలై 16వ తేదన గుజరాత్‌లోని సీఐడీ సైబర్ క్రైంకు ఫిర్యాదు అందింది. ఇండియాలోనే ఇది అతిపెద్ద డిజిటల్ అరెస్టు కేసు అని అధికారులు చెబుతున్నారు. ఒక్క వ్యక్తి నుంచి అంత మొత్తాన్ని కాజేయడం తొలిసారి అని అనుమానిస్తున్నారు. నెట్వర్క్‌లో భాగమైన నిందితుల కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు.

## బీహార్ ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా పిటీషన్లు..

### ఆగస్టు 12, 13 తేదీల్లో సుప్రీం విచారణ



**న్యూఢిల్లీ-నవభూమి:** బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీషన్లపై ఆగస్టు 12,13 తేదీల్లో సుప్రీంకోర్టు విచారణ చేపట్టనున్నది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఇటీవల ఓటర్ల జాబితాను సవరించారు. ఆ రాష్ట్రంలో ఉన్న సుమారు 65 లక్షల ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. ఆ ఓటర్లు బహుశా మరణించి ఉంటారని, లేదా మరో ప్రాంతానికి పర్మనెంట్‌గా మారి ఉంటారని ఎన్నికల సంఘం పేర్కొన్నది. అయితే ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఈసీ అసలైన ఓటర్లను తొలగిస్తున్నట్లు సుప్రీంలో పిటీషన్లు దాఖలయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ పిటీషన్లపై ఆగస్టు 12, 13 తేదీల్లో విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది.

## ఢిల్లీలో భారీ వర్షం.. జలమయమైన రోడ్లు




**న్యూఢిల్లీ-నవభూమి:** రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ ఉదయం దేశరాజధాని ఢిల్లీ లో వర్షం దంచికొట్టింది. ఈ వర్షానికి అనేక ప్రాంతాలు పూర్తిగా జలమయమ య్యాయి. రోడ్లపైన భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది. దీంతో ఉదయం కార్యాలయాలు, పాఠశాలలకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం కురిసిన వర్షానికి విమాన రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ఇండిగో, ఎయిర్ ఇండియా సహా పలు విమానయాన సంస్థలు ప్రయాణికులకు కీలక సూచనలు చేశాయి.

# పాదరసాన్ని బంగారంగా మార్చే టెక్నాలజీ



**బెంగుళూరు-నవభూమి:** ప్రపంచంలోనే అత్యధికుల మనసుల్ని దోచే బంగారానికి ఉండే క్రేజ్ ఎంతో తెలిసిందే. ఈ విలువైన లోహాన్ని పాదరసంతోనూ తయారు చేయొచ్చని.. దీనికి సంబంధించిన సాంకేతికతను తాము డెవలప్ చేసినట్లుగా సంచలన ప్రకటన చేసిందో స్టార్టప్. యూఎస్ లోని సిలికాన్ వ్యాలీకి చెందిన మారథాన్ ఫ్యూజన్ అనే స్టార్టప్ చేసిన ప్రకటన ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. పాదరసాన్ని బంగారంగా మార్చే టెక్నాలజీ తమ వద్ద ఉందని.. తమ ప్రయోగాలు కార్యరూపం దాలిస్తే బంగారం ధరలపై తీవ్ర ప్రబావం పడే అవకాశం ఉందని పేర్కొంది. పాదరసంతో తయారు చేసేది మేలిమి బంగారమే అయినప్పటికీ ఫ్యూజర్ రియాక్టర్ వినియోగం కారణంగా.. పద్నాలుగేళ్ల నుంచి పద్దెనిమిదేళ్ల వరకు అందులో రేడియో ధార్మికత ఉండే ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు. దీని కారణంగా వాణిజ్య పరంగా వినియోగించే వీలుండదని చెబుతున్నారు. ఇంతకూ ఇదెలా సాధ్యమన్న ప్రశ్నకు సమాధానంగా సాంకేతిక అంశాల్ని ప్రస్తావిస్తున్నారు. పాదరసం 198 అనే ఐసోటోప్ తొలుత పాదరసం 197గా మార్చాల్సి ఉంటుంది. ఆ తర్వాత దాన్ని బంగారం 197 ఐసోటోప్ గా మార్చొచ్చని మారథాన్ ఫ్యూజన్ వెల్లడించింది. మూలకాల మార్పిడి ద్వారా సాధ్యమని పేర్కొన్న సంస్థ.. ఈ ప్రక్రియ ద్వారా ఏటా ఐదు వేల కేజీల బంగారాన్ని ఉత్పత్తి చేసే వీలుందని చెప్పింది. ఈ స్టార్టప్ ఇప్పటివరకు ఆరు మిలియన్ డాలర్ల పెట్టుబడులు.. నాలుగు మిలియన్ డాలర్ల ప్రభుత్వ నిధుల్ని సాధించటం గమనార్హం. ఇక్కడే మరో అంశాన్ని ప్రస్తావించాలి. పాత రోజుల్లో అంటే.. యాభై అరవై ఏళ్ల క్రితం మన దేశంలోని పలువురు పాదరసంతో బంగారాన్ని తయారు చేయొచ్చంటూ భారీగా ప్రయోగాలు చేస్తూ ఫెయిల్ అయ్యేవారు. అయితే.. పాదరసంతో బంగారం చేయాలన్న మాట బలంగా వినిపించినా.. దాన్ని సాధ్యం చేయలేదు. ఇదే అంశం ఇప్పుడు అమెరికాకు చెందిన ఒక సంస్థ చేతల్లో చేసి చూపిన వైనం ఆసక్తికరంగా మారింది.

## విమానం అంత స్పీడు.. గంటకు 623 కి.మీల మాగ్లెవ్ రైలు.. చైనా సంచలనం



**బీజింగ్-నవభూమి:** సాంకేతికతలో ఎప్పుడూ ముందుండే చైనా, రవాణా రంగంలో మరో అద్భుతమైన మైలురాయిని అధిగమించింది. గంటకు 623 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయే మాగ్లెవ్ ట్రైన్‌ను విజయవంతంగా ప్రదర్శించి, సరికొత్త ప్రపంచ రికార్డును సృష్టించింది. బీజింగ్‌లో జరిగిన 17వ మోడ్రన్ రైల్వేస్ ఎగ్జిబిషన్‌లో ఈ ట్రైన్‌ను ప్రదర్శించారు, ఇది ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. -టెక్నాలజీ అండ్ స్పీడ్: ఒక అసాధారణ కలయిక చైనా అభివృద్ధి చేసిన ఈ మాగ్లెవ్ ట్రైన్ కేవలం 7 సెకన్లలోనే 600 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదు. ఈ అద్భుతమైన వేగానికి కారణం మాగ్నెటిక్ లెవిటేషన్ టెక్నాలజీ. ఈ టెక్నాలజీ వల్ల ట్రైన్ పట్టాలపై కదులుతున్నప్పుడు ఎటువంటి ఘర్షణ (ఫ్రిక్షన్) లేకుండానే ప్రయాణిస్తుంది. దీనివల్ల ట్రైన్ అత్యంత వేగంగా, నిశ్శబ్దంగా దూసుకుపోతుంది. 623 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని తాకి, చైనా మరోసారి తన సాంకేతిక నైపుణ్యాన్ని నిరూపించుకుంది. -విమానాలకు పోటీగా రైలు ప్రయాణం ఈ మాగ్లెవ్ ట్రైన్ పూర్తిస్థాయిలో వాణిజ్యపరంగా అందుబాటులోకి వస్తే, ఇది ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఉదాహరణకు, బీజింగ్ నుండి షాంఘై వరకు ఉన్న 1200 కిలోమీటర్ల దూరాన్ని ప్రస్తుతం 5.30 గంటలు పడుతుంటే, ఈ కొత్త ట్రైన్‌తో కేవలం 150 నిమిషాల్లో (2.30 గంటలు) చేరుకోవచ్చు. ఇది నిజంగా విమాన ప్రయాణం ఎంత వేగంగా ఉంటుందో, రైలు ప్రయాణం కూడా అదే స్థాయిలో వేగాన్ని అందుకోవడాన్ని సూచిస్తుంది. చైనా హై-స్పీడ్ రైల్వే నెట్‌వర్క్: అగ్రస్థానం ప్రపంచంలోనే అతిపెద్ద హై-స్పీడ్ రైలు వ్యవస్థను కలిగి ఉన్న దేశంగా చైనా ఇప్పటికే తన సత్తా చాటింది. 2023 చివరినాటికి, చైనా 48,000 కిలోమీటర్ల హై-స్పీడ్ నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. 2025 నాటికి ఈ సంఖ్యను 50,000 కిలోమీటర్లకు పెంచే లక్ష్యంతో చైనా ముందుకు సాగుతోంది. ఇది వారి రవాణా వ్యవస్థల విస్తరణ పట్ల నిబద్ధతను తెలియజేస్తుంది. -%జ=%450 నుండి మాగ్లెవ్ 623 కి.మీ వరకు గతంలో చైనా తయారు చేసిన %జ=%450 బుల్లెట్ ట్రైన్ ఇప్పటికే గంటకు 450 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే సామర్థ్యాన్ని ప్రదర్శించింది. అయితే ఇప్పుడు మాగ్లెవ్ ట్రైన్ 623 కిలోమీటర్ల గరిష్ట వేగంతో దానిని మించిపోయింది. ఇది చైనా యొక్క నిరంతర పరిశోధన, అభివృద్ధి ఫలితం. భవిష్యత్ రవాణాకు దిక్సూచి సాంకేతికత, వేగం, సామర్థ్యం.. ఈ మూడు రంగాల్లో చైనా రైల్వే వ్యవస్థ ప్రపంచాన్ని ముందుండి నడిపిస్తోంది. 623 కిలోమీటర్ల వేగంతో మాగ్లెవ్ ట్రైన్ రికార్డు సృష్టించడం కేవలం చైనా సాధించిన విజయం మాత్రమే కాదు, భవిష్యత్ రవాణా రంగంలో ప్రపంచం ఏ దిశగా పయనిస్తుందో చెప్పే సంకేతం కూడా. ఇది మరింత వేగవంతమైన, సమర్థవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాలను

# మరో సంచలనానికి తెరతీస్తున్న 'ఇస్రో'

**బెంగుళూరు-నవభూమి:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరోసారి అంతరిక్ష పరిశోధనలలో తన సత్తాను చాటుకోవడానికి సిద్ధమవుతోంది. ఇస్రో ఛైర్మన్ శ్రీ నారాయణన్ ఇటీవల చేసిన ప్రకటనలు భారత అంతరిక్ష రంగంలో రాబోయే కీలక ఘట్టాలను స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా, డిసెంబర్‌లో రోబోట్‌తో కూడిన మానవ రహిత అంతరిక్ష నౌక ప్రయోగం.. 2027 నాటికి మానవ సహిత గగనయానం లక్ష్యం, అలాగే నాసాతో కలిసి నిషార్ ఉపగ్రహ ప్రయోగం వంటివి ఇస్రో భవిష్యత్ ప్రణాళికలను తెలియజేస్తున్నాయి. ఇస్రో ఛైర్మన్ నారాయణన్ వెల్లడించిన దాని ప్రకారం.., ఈ డిసెంబర్‌లో రోబోట్‌తో కూడిన మానవ రహిత అంతరిక్ష నౌకను ప్రయోగించడం ద్వారా ఇస్రో గగనయాన్ కార్యక్రమానికి పటిష్టమైన పునాది వేయనుంది. ఇది కేవలం ఒక ప్రయోగం మాత్రమే కాదు, భవిష్యత్తులో మానవులను అంతరిక్షంలోకి పంపే ప్రణాళికకు ఒక కీలకమైన పరీక్ష. ఈ రోబోట్ మిషన్ ద్వారా అంతరిక్ష నౌక పనితీరు, భద్రతా వ్యవస్థలు.. ఇతర సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం లభిస్తుంది. ఈ ప్రయోగం విజయవంతమైతే.. 2027 నాటికి మానవులను అంతరిక్షంలోకి పంపే లక్ష్యం మరింత సాకారమవుతుంది. ఈ ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ పూర్తి మద్దతు ప్రకటించడం ఇస్రోకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుంది. ఇది ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి మరో నిదర్శనం, ఎందుకంటే అంతరిక్ష పరిశోధనలలో స్వయం సమృద్ధిని సాధించడం దేశ భవిష్యత్తుకు అత్యవసరం. -నిషార్ ఉపగ్రహం: భూమిని పర్యవేక్షించడంలో ఒక కొత్త అధ్యాయం డిసెంబర్ ప్రయోగంతో పాటు ఈ నెల 30వ తేదీన నాసాతో కలిసి అభివృద్ధి చేసిన నిషార్ ఉపగ్రహాన్ని శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్నారు. ఇది ఇస్రో - నాసా మధ్య అంతరిక్ష సహకారానికి ఒక గొప్ప ఉదాహరణ. నిషార్ ఉపగ్రహంలోని ఎస్-బ్యాండ్ సింథటిక్ అపర్చర్ రాడార్ పూర్తిగా భారతదేశంలో తయారవగా, ఎల్-బ్యాండ్ రాడార్ అమెరికాలో తయారైంది. ఈ ఉపగ్రహం 24 గంటలు వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నా, భూమి యొక్క స్పష్టమైన ఫోటోలను అందించగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది సహజ వనరుల అధ్యయనం, భూకంపాలు, కొండచరియలు వంటి ప్రకృతి విపత్తులను ముందుగానే గుర్తించడంలో కీలకంగా ఉపయోగపడుతుంది. ప్రతి 12 రోజులకు ప్రపంచ మొత్తం ఉపరితలాన్ని స్కాన్ చేసి సేకరించిన ఫోటోలను భారతదేశంతో పాటు ఇతర దేశాలతో కూడా పంచుకోవడం ద్వారా వాతావరణ మార్పుల అధ్యయనం- విపత్తు నిర్వహణలో ఇది ప్రపంచానికి ఎంతో సహాయపడుతుంది. చంద్రయాన్ మిషన్లు: చంద్ర పరిశోధనలలో కొనసాగుతున్న ప్రస్థానం చంద్రయాన్-3 విజయం తర్వాత, ఇస్రో తన చంద్రయాన్-4 మిషన్ పనులను వేగవంతం చేసింది. తదుపరి చంద్రయాన్-5 ప్రాజెక్టుపై కూడా త్వరలో దృష్టి పెట్టనున్నట్లు నారాయణన్ తెలిపారు. ఇది చంద్రుడిపై మరింత లోతైన పరిశోధనలు చేయడానికి ఇస్రో నిబద్ధతను తెలియజేస్తుంది. చంద్ర పరిశోధనలు మన సౌర వ్యవస్థ గురించి, చంద్రుడి పుట్టుక గురించి.. భవిష్యత్ అంతరిక్ష మిషన్లకు అవసరమైన వనరుల గురించి కీలక సమాచారాన్ని అందిస్తాయి. రూ.67,000 కోట్లు ఇస్రో రాబోయే నెలల్లో పలు కీలకమైన ప్రయోగాలకు సిద్ధమవుతోంది. డిసెంబర్‌లో రోబోట్‌తో కూడిన మానవ రహిత అంతరిక్ష నౌక ప్రయోగం, నిషార్ ఉపగ్రహ ప్రయోగం, చంద్రయాన్ మిషన్ల కొనసాగింపు వంటివి భారత అంతరిక్ష పరిశోధనా రంగంలో ఒక కొత్త శకానికి నాంది పలకనున్నాయి. ఈ ప్రయోగాలు భారతదేశాన్ని అంతరిక్ష పరిశోధనలలో ఒక ప్రపంచ నాయకుడిగా నిలబెట్టడమే కాకుండా, మానవజాతికి ప్రయోజనం చేకూర్చే విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక పురోగతికి దోహదపడతాయి.

## వైద్యం చేయకుండా ఏసీ వేసుకొని నిద్రపోయిన వైద్యుడు.. తీవ్ర రక్తస్రావంతో వ్యక్తి మృతి



**న్యూఢిల్లీ-నవభూమి:** వివరాల్లోకి వెళితే.. సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సునీల్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని కుటుంబ సభ్యులు లాలా లజపతిరాయ్ మెమోరియల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే, ఆ సమయంలో విధుల్లో ఉన్న జూనియర్ డాక్టర్ వైద్యం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. ఏసీ వేసుకొని నిద్రపోయాడు బాధితులు ఎంత వేడుకున్నా నిద్రలేవలేదు. దీంతో రాత్రంతా సునీల్ ఎమర్జెన్సీ వార్డులోని స్ట్రెచర్‌పైనే రక్తస్రావంతో అల్లాడిపోయాడు. చివరికి ప్రాణాలు కోల్పోయాడు. వైద్యుడు ఏసీ ముందు టేబుల్ మీద కాలు పెట్టుకుని నిద్రిస్తున్న వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. అతడి సమీపంలోనే సునీల్ స్ట్రెచర్‌పై నొప్పిని తట్టుకోలేక అల్లాడుతూ కనిపించాడు. ఇవాళ ఉదయం 7 గంటల సమయంలో అతడు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. ఈ ఘటనపై లాలా లజపతిరాయ్ మెమోరియల్ మెడికల్ కాలేజీ ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆ జూనియర్ రెసిడెంట్ డాక్టర్ భూపేశ్ కుమార్ రాయ్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయడానికి ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసినట్లు మెడికల్ కాలేజీ అధికారులు వెల్లడించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

## 4000 టన్నుల బొగ్గు మాయం.. వర్షాల వల్ల అలా జరిగి ఉంటుందన్న మంత్రి



**షిల్లాంగ్-నవభూమి:** మేఘాలయాలో సుమారు నాలుగు వేల టన్నుల బొగ్గు అదృశ్యమైంది. ఆ నల్ల బంగారం మాయం కావడం పట్ల రాష్ట్ర సర్కారుపై హైకోర్టు సీరియస్ అయ్యింది. బొగ్గు ఎక్కడికెళ్లిందో చెప్పాలని కోర్టు నిలదీసింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రానికి చెందిన ఎక్సైజ్ శాఖ మంత్రి కిర్మెన్ షిల్లా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బహుశా వర్షాలు, వరదల వల్ల ఆ బొగ్గు కొట్టుకుపోయి ఉంటుందని ఆయన అన్నారు. జోరు వానల వల్ల బొగ్గు మాయమై ఉంటుందన్నారు. రాజాజు, డెంగన్‌గాన్ గ్రామాల్లో ఉన్న బొగ్గు నిల్వల నుంచి సుమారు 4 వేల టన్నుల బొగ్గు కనిపించకుండాపోయింది. ఆ కేసులో అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బొగ్గు మాయం గురించి అడిగిన సమయంలో మంత్రి మాట్లాడుతూ.. మేఘాలయాలో అత్యధిక వర్షపాతం కురుస్తుందని, మీకు ఈ విషయం తెలియదని, ఆ వానల వల్ల బొగ్గు కొట్టుకుపోయే ఛాన్సు ఉందని అన్నారు. బొగ్గు ఎలా అదృశ్యమైందో చెప్పడం తన ఉద్దేశం కాదు అని, సహజ పద్ధతిలో ఆ బొగ్గు మాయమైందా లేక అక్రమ విధానాల వల్ల అది పోయిందా అన్న విషయాన్ని తేల్చలేకపోతున్నట్లు ఆయన చెప్పారు. మేఘాలయాలో 2014 నుంచి బొగ్గు మైనింగ్‌ను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆపేసింది. పర్యావరణ కారణాలు, అసురక్షిత పద్ధతుల వల్ల బొగ్గు తొవ్వకాలను నిలిపివేశారు. మేఘాలయాలో అక్రమ రీతిలో మైనింగ్ జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయినా ఈ ఏడాది ఆరంభంలో ఈస్ట్ జైంతియా కొండల్లో బొగ్గు మైనింగ్‌ను ప్రారంభించారు. ఒకవేళ బొగ్గు మాయమైనా.. అది బ్రతకడం కోసమైతే అక్రమంగా జరిగి ఉంటుందేమో అని, లేదంటే ఆ బొగ్గును ఎవరు తీసుకెళ్తారని మంత్రి అన్నారు.

## బిల్డింగ్‌పై నుంచి దూకి టెకీ ఆత్మహత్య



**పూణె-నవభూమి** :పూణెలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. 23 ఏళ్ల టెకీ ఆఫీస్ బిల్డింగ్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన హింజెవాడి ఐటీ పార్క్ లోని అట్లాస్ కాప్కోలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. ఆత్మహత్య చేసుకున్న టెకీని మహారాష్ట్ర నాసిక్‌కు చెందిన పీయూష్ అశోక్ కవాడే గా పోలీసులు గుర్తించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
హైదరాబాద్
10
బుధవారం
30 । జులై । 2025





## బరువు తగ్గించే బెండ

అధిక పీచుతో పాటు శరీరం శక్తిని ఖర్చు చేసుకోగలిగే ప్రయోజనాలను కలిగి ఉన్న బెండకాయలతో తయారయ్యే పానీయం బరువు తగ్గించే పానీయంగా సర్వత్రా ఆదరణ పొందుతోంది. ఎందుకో తెలుసుకుందాం!

విటమిన్ సి, మెగ్నీషియం, ఫోలేట్‌లతో పాటు నీటిలో కరిగే పీచును కలిగి ఉన్న బెండ జీర్ణశక్తిని పెంచడంతో పాటు ఎక్కువ సమయం పాటు ఆకలిని కూడా నియంత్రించగలుగుతుంది. అలాగే బెండకాయల్లోని పీచు రక్తంలో చక్కెర మోతాదులను స్థిరంగా ఉంచుతుంది. బెండకాయల్లోని జిగురు, పేగులు చక్కెరను శోషించుకునే విధానాన్ని నెమ్మదింపజేసి, కొవ్వు నిల్వతో సంబంధమున్న ఇన్సులిన్ పెరుగుదలను నియంత్రిస్తుంది. అయితే అలాగని నచ్చిన సమయంలో బెండకాయ నీళ్లు తాగితే ఫలితం ఉండదు. అందుకోసం కొన్ని నియమాలు తప్పక పాటించాలి. ఈ నీళ్లను ఉదయం అల్పాహారానికి ముప్పై నిమిషాల ముందు తాగాలి. ఈ నీళ్ల తయారీ కోసం నాలుగు బెండకాయలను పలుచని చక్రాల్లా తరిగి, సీసా నీళ్లలో కలిపి రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచాలి. ఉదయాన్నే ఈ నీళ్లను వడగట్టి బ్రేక్‌ఫాస్ట్‌కు అరగంట ముందు తాగాలి. ఇలా చేస్తే, ఈ నీళ్లలోని పోషకాలన్నిటినీ శరీరం సమర్థంగా శోషించుకోగలుగుతుంది.



# వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు ఫుల్





శరీరం వ్యాధుల బారిన పడకుండా కాపాడేవి యాంటీ ఆక్సిడెంట్లే. ఇవి పండ్లు, నట్స్ వంటి వాటిలో పుష్కలంగా లభిస్తాయి. వీటిని రోజూ తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని అంటున్నారు పోషకాహార నిపుణులు.

**బెర్రీలు:** బ్లూబెర్రీ, రాస్ప్‌బెర్రీ, బ్లాక్‌బెర్రీలలో ప్రొయాంథోసియానిడిన్స్ అనే యాంటీఆక్సిడెంటు ఉంటుంది. ఇది గుండెజబ్బులు, క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. ఉదయాన్నే స్మూతీగా తీసుకోవచ్చు. యోగర్ట్ లేక తృణధాన్యాలతో కలిపి తీసుకోవచ్చు.

**గ్రేప్స్ :** వీటిలో సి విటమిన్‌తో పాటు మెగ్నీషియం లభిస్తుంది. సాధారణ కెరోటినాయిడ్‌గా పిలిచే బీటా కెటోరిన్ నుంచి రెస్‌వర్ట్రాల్ వరకు బోలెడు యాంటీ ఆక్సిడెంట్లు వీటిలో లభిస్తాయి.

**వాల్‌నట్స్ :** యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభించే వాల్‌నట్స్ పది, పదిహేను తీసుకుంటే చాలు. వంద గ్రాముల వాల్‌నట్స్‌లో 15.2 గ్రాముల ప్రొటీన్, 65.2గ్రాముల ఫ్యాట్, 6.7గ్రాముల ఫైబర్ ఉంటుంది. అంతేకాకుండా ముఖ్యమైన ఎమైనో యాసిడ్స్ లభిస్తాయి.

**గ్రీన్ టీ :** ఇందులో కెట్‌చిన్ ఫాలిఫెనాల్స్ అనే మిశ్రమం ఉంటుంది. ఇది శరీరంలో ఇతర రసాయనాలతో కలిసి పని చేసి ?థర్మోజెనెసిస్ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బులు దరిచేరకుండా చూస్తుంది. అధిక కొలెస్ట్రాల్ సమస్యకు పరిష్కారం చూపుతుంది.

**కివీ పండు :** విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. నీటిలో కరిగే యాంటీ ఆక్సిడెంటు ఉంటుంది. కణాలను డ్యామేజ్ చేసే ఫ్రీ రాడికల్స్‌ను ఇది న్యూట్రలైజ్ చేస్తుంది. విటమిన్ సి తగినంత తీసుకుంటే ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఆస్తమా వంటి జబ్బుల తీవ్రత తగ్గుతుంది. కోలన్ క్యాన్సర్, ఎథెరోస్క్లెరోసిస్, డయా బెటిక్ హార్ట్ డిసీజ్ వంటి జబ్బులు రాకుండా నిరోధిస్తుంది.

**రెడ్ యాపిల్స్ :** ఇందులో ఫైటోన్యూట్రియెంట్స్, ఫ్లావనాయిడ్స్, పాలీఫెనొలిక్స్ వంటివి పుష్కలం. 100గ్రాముల యాపిల్‌లో యాంటీ ఆక్సిడెంట్ స్ట్రెంత్ (ఓఆర్‌ఏసీ వాల్యూ) 5900 టీఈగా ఉంటుంది. క్వెర్‌సెటిన్, ఎపికెట్‌చిన్, ప్రొసినాడిన్ బి2 వంటి ముఖ్యమైన ఫ్లావనాయిడ్లు లభిస్తాయి. ఇవన్నీ ఫ్రీ రాడికల్స్ వల్ల జరిగే నష్టాన్ని తగ్గిస్తాయి.

**స్ట్రాబెర్రీలు :** వీటిలో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ న్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి కార్డియోవాస్క్యులర్ జబ్బుల నుంచి కాపాడతాయి. డయాబెటిస్ రిస్క్ తగ్గుతుంది. బ్రెస్ట్, సెర్వికల్, కోలన్, ఇసియోఫేగల్ వంటి క్యాన్సర్లు రాకుండా రక్షిస్తాయి.

# బకర్‌వాడి

**కావల్సినవి:** గోధుమపిండి– కప్పు, సెనగపిండి – ముప్పావు కప్పు, పసుపు – అరచెంచా, కారం – మూడు చెంచాలు, నూనె –వేయించేందుకు సరిపడా, గసగసాలు, నువ్వులు – పావుకప్పు చొప్పున, వేయించిన కొబ్బరి తురుము – అర కప్పు, అల్లం తరుగు – ఒకటిన్నర చెంచా, పచ్చిమిర్చి – మూడు, ధనియాలపొడి, జీలకర్రపొడి – అరటేబుల్‌స్పూను చొప్పున, ఇంగువ – పావు చెంచా, కొత్తిమీర తరుగు – రెండు టేబుల్ స్పూన్లు, నిమ్మరసం –రెండు చెంచాలు, ఉప్పు – సరిపడా.

**తయారీ:** ఓ గిన్నెలో గోధుమపిండీ, సెనగపిండీ, చెంచా కారం, పసుపూ, టేబుల్ స్పూను నూనె, చిటికెడు ఉప్పు వేసి సరిపడా నీటిని కలిపి చపాతీ పిండిలా కలపాలి. దీన్ని అరగంట సేపు నాననివ్వాలి. పొయ్యిపై బాణలి పెట్టి చెంచానూనె వేయాలి. అది వేడయ్యాక గసగసాలూ, నువ్వులు వేయించి తరవాత కొబ్బరి తురుము వేసి నిమిషం అయ్యాక దింపేయాలి. వేడి చల్లారాక మిక్సీలో బరకగా పొడిచేయాలి. ఇందులో పచ్చిమిర్చి ముక్కలు, అల్లం తరుగూ, ధనియాలపొడీ, జీలకర్రపొడీ, మిగిలిన కారం, తగినంత ఉప్పూ, కొత్తిమీర తరుగూ, నిమ్మరసం, ఇంగువా వేసి బాగా కలపాలి. ఇప్పుడు చపాతీపిండిని సమాన ఉండల్లా చేసుకోవాలి. ఒకదాన్ని తీసుకుని కాస్త మందంగా చపాతీలా వత్తి దానిపై నువ్వుల మిశ్రమాన్ని పరిచి రోల్‌లా చుట్టేయాలి. అంచుల్ని తడిచేత్తో అతికించి చక్రాల్లా కోయాలి. ఇలా చేసుకున్న వాటిని రెండురెండు చొప్పున కాగుతోన్న నూనెలో వేసి ఎర్రగా వేయించి తీసుకోవాలి. ఇదేవిధంగా మిగిలిన పిండీ చేసుకుంటే చాలు.



# చెట్టినాడ్ వెజ్ కర్రీ



తమిళనాడులోని చెట్టినాడ్ ప్రాంత ఆహారానికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉంది. చెట్టినాడ్ ప్రాంతంలో నాన్‌వెజిటేరియన్ మాత్రమే కాదు వెజిటేరియన్ వంటలు కూడా చాలా రుచిగా వండుతారు. అలాంటి కొన్ని వంటలను హైదరాబాద్‌లోని బార్‌బెక్యూ నేషన్‌కు చెందిన చెఫ్ రాఘవేంద్ర మన ముందుకు తీసుకువస్తున్నారు.

**కావాల్సిన పదార్థాలు:**
చెట్టినాడ్ గ్రేవీ, కరివేపాకు– పావు కప్పు, నూనె– తగినంత, అల్లం వెల్లుల్లి పేస్ట్– అర స్పూను, అన్ని రకాల కూరల ముక్కలు– రెండు కప్పులు, పనీర్ ముక్కలు– ఒక కప్పు, ఎండు మిరపకాయలు– 10, ఉప్పు– తగినంత, నీళ్లు– తగినన్ని

**తయారీ విధానం:**
చెట్టినాడ్ గ్రేవీని ఒక గిన్నెలో వేయాలి. దానిలో తగినన్ని నీళ్లు పోసి– ఎక్కడా ఉండలు లేకుండా 15 నిమిషాలు సన్నని మంట మీద ఉడకపెట్టాలి.
ఒక మూకుడులో కొద్దిగా నూనె వేసి కాగనివ్వాలి. ఆ తర్వాత కరివేపాకు, ఎండు మిర్చి వేసి వేయించాలి. ఆ తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి వేయించాలి. ఆ మిశ్రమంలో కూర ముక్కలు, పనీర్ ముక్కలు వేసి వేయించాలి.
వేయించిన మిశ్రమంలో చెట్టినాడ్ గ్రేవీని వేసి పది నిమిషాలు ఉడకనివ్వాలి. ఆ తర్వాత తగినంత ఉప్పు వేయాలి.

## చెట్టినాడ్ గ్రేవీ తయారీ

**కావాల్సిన పదార్థాలు:**
ఎండు మిరపకాయలు–5, కొబ్బరి పొడి– మూడు స్పూనులు, ధనియాలు– రెండు స్పూనులు, జీలకర్ర– రెండు స్పూనులు, సోంపు– రెండు స్పూనులు, నల్ల మిరియాల పొడి– రెండు స్పూనులు, తరిగిన ఉల్లిపాయలు– రెండు, అల్లం– తగినంత, వెల్లుల్లి– మూడు, నువ్వుల నూనె– పావు కప్పు, నీళ్లు– తగినన్ని, ఉప్పు– తగినంత.

**తయారీ విధానం:**
ఒక మూకుడులో నూనెను వేడిచేయాలి. దీనిలో ఎండు మిర్చి, కొబ్బరి పొడి, ధనియాలు, జీలకర్ర, సోంపు, మిరియాల పొడి వేసి వేయించాలి. దోరగా వేగిన
తర్వాత వీటిని ఒక ప్లేటులోకి తీసి చల్లార్చాలి.
మూకుడులో మిగిలిన నూనెలో ఉల్లిపాయ ముక్కలు, అల్లం, వెల్లుల్లి వేసి వేయించాలి. ఇవి బాగా వేగిన తర్వాత వీటిని మిక్సీలో వేసి ముద్దగా చేయాలి.
ఈ ముద్దలో వేయించిన ఎండుమిర్చి, కొబ్బరి పొడి, ధనియాలు, జీలకర్ర, సోంపు, మిరియాల పొడిలను కలిపాలి. తగినంత ఉప్పు, కొద్దిగా నీళ్లు వేసి మిక్సీ జార్‌లో వేసి బాగా తిప్పాలి.

జాగ్రత్తలు
చెట్టినాడ్ గ్రేవీలో తగినన్ని నీళ్లు పోయాలి. లేకపోతే పలచగా అయిపోతుంది.
గ్రేవీలో అల్లం వెల్లుల్లి పేస్ట్ ఉంటుంది కాబట్టి కర్రీలో మరీ ఎక్కువగా అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయాల్సిన అవసరం లేదు.

# తొందరగా గుర్తించాం.. బయటపడ్డాం!



కొన్ని రకాల జబ్బులు దీర్ఘకాలం బాధపెడ్తాయి. జీవితాంతం మందులు వాడాల్సి వస్తుంది.

కొన్ని వ్యాధులను తొందరగా కనుక్కోలేకపోతే తీవ్రమైన దుష్పరిణామాలు కలిగిస్తాయి. వైకల్యం రావొచ్చు.. మెదడు ఎదగకపోవచ్చు.. ప్రాణాంతకం కూడా కావొచ్చు. అలాంటి వాటి కోవలోదే థైరాయిడ్ సమస్య. సకాలంలో గుర్తించకపోతే బిడ్డ ఎదుగుదలలో లోపం ఏర్పడుతుంది. తొందరగా మేల్కొంటే మందులతో అన్ని అనర్థాలనూ నివారించొచ్చు. అలా థైరాయిడ్ సమస్యతో పుట్టిన చిన్నారి డైరీలోని కథే ఇది.

2007వ సంవత్సరం.. ఫిబ్రవరి 19న మా లాస్య పుట్టింది. డెలివరీ కష్టమై, సిజేరియన్ అయినప్పటికీ పాప క్షేమంగా ఉందని సంతోషించాం. కాని మొట్టమొదట వచ్చిన ముర్రుపాలు తాగించాలని ప్రయత్నించి, విఫలమయ్యా. అస్సలు పాలు తాగలేకపోయేది. అనేక ప్రయాసలతో నర్సు చిన్న చెంచాతో పాలు పట్టేది. పాలు ఉండి కూడా నా బిడ్డకి ఇవ్వలేకపోతున్నానే అని బాధ కలిగేది. పాపాయి ఎప్పుడూ ఏడుస్తూనే ఉండేది. ఎందుకు ఏడుస్తోందో అర్థం అయ్యేది కాదు. పాలు సరిపోతున్నాయో లేదో కూడా తెలియదు. బయటి వాతావరణానికి అలవాటు పడాలి కదా అనుకున్నాం. అయినా సరే ఎందుకైనా మంచిదని పిల్లల డాక్టర్‌కి చూపించాం. మస్కిటో రిపల్లెంట్ పడక కఫం చేరిందన్నాడు. ఇక ఆ విషయం పెద్దగా పట్టించుకోలేదు.

కానీ అసలు బాధ మొదలైంది. మూడో నెల వచ్చినా పాపాయి బరువు మాత్రం పుట్టినప్పటి బరువే ఉంది. దీనికి తోడు మలబద్ధకం మొదలైంది. మూడురోజులైనా తగ్గలేదు. ఎన్ని రకాల మందులు వాడినా సమస్య మాత్రం అలాగే ఉంది. పాలు తాగదు.. బరువు పెరగదు. ఎప్పుడూ ఏడుస్తూ ఉండేది. నాకు ఎటూ పాలుపోలేదు. మలవిసర్జన కోసం తీవ్రంగా ప్రయత్నించేది పాప. ఆ పసిది పడుతున్న బాధ చూసి తట్టుకోలేకపోయాను. వెంటనే హాస్పిటల్‌కి బయలుదేరాను. నా వెంట అమ్మ కూడా వచ్చింది. విషయం అంతా విన్న డాక్టరు రక్తపరీక్షలు రాశాడు. పరీక్ష కోసం రక్తం ఇచ్చి వచ్చాం.

హమ్మయ్య.. బతికిపోయాం!

రక్తపరీక్ష రిజల్టు చూసిన తరువాత మీరు చాలా అదృష్టవంతులు అన్నారు డాక్టర్. పాపకు థైరాయిడ్ గ్రంథి సమస్య ఉందన్నాడు. సమస్య ఉందని అదృష్టవంతులంటాడేమిటా అని ఆశ్చర్యంగా ఆలోచిస్తూ ఉంటే మళ్లీ ఆయనే చెప్పాడు. పాపకు పుట్టుకతోనే థైరాయిడ్ గ్రంథిలో లోపం ఉంది. అందువల్ల థైరాక్సిన్ హార్మోన్ సరైన మోతాదులో తయారుకావడం లేదు. ఈ సమస్యలన్నింటి వెనుక కారణం ఇదే. అయితే ఈ సమస్యను ఎంత త్వరగా గుర్తించగలిగితే అంత అదృష్టవంతులే అనుకోవచ్చు. ఎందుకంటే చికిత్స ఆలస్యం అయిన కొద్దీ పాప పెరుగుదల కూడా దెబ్బతింటుంది.. అయితే పాపకు జీవితాంతం మందులు వాడాల్సిందే. మందులు వాడుతుంటే ఎటువంటి ఇబ్బందీ ఉండదు. ఆరోగ్యవంతులైన పిల్లల్లాగే చురుగ్గా ఉంటుంది.. అని వివరించారాయన. ఆ మాటలు విని బాధపడాలో, ఆనందించాలో అర్థం కాలేదు నాకు. ఏదైతేనేం.. అప్పటివరకు ఏమైందోనని ఆందోళన పడుతున్న నాకు సమస్య ఏంటో అర్థమైంది. ఎప్పుడైనా సరే విషయం పట్ల స్పష్టత వస్తే ఆశ చిగురిస్తుంది. మందులు వాడుతుంటే పాప ఆరోగ్యంగానే ఉంటుందిగా అని మనసుకు నచ్చజెప్పుకున్నాను.

**నా ఆశ తీరేనా?**

అప్పటి నుంచీ ఆపకుండా మందులు వాడుతూనే ఉన్నాం. ఇప్పుడు లాస్య ఒకటో తరగతి చదువుతోంది. గ్రహణ శక్తికేమీ ఢోకా లేదు. అన్నీ బాగానే అర్థం చేసుకుంటుంది. మెదడు ఎదుగుదలలో ఎటువంటి సమస్యా లేదు. అయితే కొంచెం బలహీనంగా ఉంటుంది. తను బాగా చదువుతుంది. రాయడం అంటే చాలా ఇష్టం. కానీ కొద్దిసేపు రాస్తుందో లేదో చేతులు నొప్పి అంటుంది. కొద్ది దూరం నడిచిందో లేదో కాళ్ల నొప్పులు మొదలవుతాయి. చదువుకోవడానికి ఆసక్తి చూపిస్తుంది కానీ శారీరక దృఢత్వమే తక్కువ. ఇదొక్కటే ఇప్పుడు నాకున్న బాధ. నాకు 13 నెలల బాబు కూడా ఉన్నాడు. పాప పుట్టబోయే ముందు ఎంత ఆనందాన్ని అనుభవించానో.. పాపం.. వీడు పుట్టబోయే ముందు మాత్రం విపరీతమైన ఆందోళనకు గురయ్యాను. పాప లాగా ఎటువంటి సమస్య లేకుండా ఆరోగ్యంగా పుట్టాలని వేయి దేవుళ్లకు మొక్కుకున్నాను. ఆ దేవుడు నా మొర ఆలకించాడు.

బాబు మంచి ఆరోగ్యంతో ఉన్నాడు. పాపకు కూడా జీవితాంతం మందులు వాడే అవసరం లేకుండా చేసే కొత్త చికిత్సలు వస్తాయేమోనని ఆశగా ఎదురుచూస్తున్నాను.

# వానల్లో చర్మం ఇలా క్షేమం

వానాకాలంలో అడపా దడపా తడుస్తూ ఉంటాం. వర్షపు నీళ్లలో తడుస్తూనే పనులు చేసుకుంటూ ఉంటాం. అయితే ఇలా నీళ్లలో ఎక్కువగా తడవడం, నానుతూ ఉండడం వల్ల ఈ కాలంలో కొన్ని చర్మ సమస్యల ముప్పు పొంచి ఉంటుంది. వాటి గురించిన అవగాహన కలిగి ఉండడం అత్యవసరం అంటున్నారు చర్మ వైద్యులు.

వానలో తడవడం మనందరం ఇష్టపడతాం! వాతావరణంలోని కాలుష్య కారకాలు, సూక్ష్మక్రిములు వాన నీళ్లలో కలుస్తాయి, వాటి వల్ల చర్మ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. కాబట్టి వానలో తడిచిన వెంటనే శుభ్రంగా స్నానం చేయడం మంచిది. అలాగే వానలో తడిచిన దుస్తుల్లో ఎక్కువ సమయం పాటు ఉండిపోవడం వల్ల జ్వరం, చర్మం మీద దద్దుర్లు వేధిస్తాయి. అలాగే బాహుమూలలు లాంటి ప్రదేశాల్లోని చర్మపు ముడతల్లో తేమ నిల్వ ఉండిపోయి, ఫంగస్ పెరిగే అవకాశం ఎక్కువ. కాబట్టి ఆయా ప్రదేశాలను కూడా ఈ కాలంలో పొడిగా ఉంచుకోవాలి. వానలో దుస్తులతో పాటు బూట్లు, సాక్సులు కూడా తడిచిపోతూ ఉంటాయి కాబట్టి ప్రతి రోజూ సాక్స్ మారుస్తూ ఉండాలి. అలాగే ఈ కాలంలో గాలి ధారాళంగా చొరబడే సాక్సులు ఎంచుకోవాలి. అలాగే ఇంట్లో ఉన్నప్పటికీ చెప్పులు వేసుకునే నడుస్తూ ఉండాలి.



**పాదాలు పాచితే?**

నీళ్లలో ఎక్కువగా నానినప్పుడు పాదాలు, వేళ్లు పాచిపోతూ ఉంటాయి. ఇలాంటి ఫంగల్ ఇన్‌ఫెక్షన్లకు దూరంగా ఉండాలంటే తడిచిన పాదాలను వెంటనే పొడి వస్త్రంతో శుభ్రం చేసుకుంటూ ఉండాలి. రాత్రి పడుకోబోయే ముందు పాదాలకూ, వేళ్లకూ మాయిశ్చరైజర్ పట్టించడం మంచిది. ఒకవేళ పాదాలకు ఫంగల్ ఇన్‌ఫెక్షన్ సోకితే యాంటీ ఫంగల్ క్రీమ్‌ను పూసుకోవాలి. దీంతో ఇన్‌ఫెక్షన్ మరింత తీవ్రమవకుండా ఉంటుంది. ఈ జాగ్రత్తలతో కూడా ఇన్‌ఫెక్షన్ అదుపులోకి రానప్పుడు చర్మ వైద్యులను కలవాల్సి ఉంటుంది. యాంటీ ఫంగల్ మాత్రలతో ఈ తరహా ఇన్‌ఫెక్షన్లు సమర్థంగా అదుపులోకి వస్తాయి. ఈ ఇన్‌ఫెక్షన్‌ను నిర్లక్ష్యం చేస్తే, అన్ని వేళ్లకూ పాకి, బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ కూడా సోకి సమస్య మరింత క్లిష్టమవుతుంది. కాబట్టి వెంటనే అప్రమత్తమవుతూ ఉండాలి.

ఈ కాలానికి తగ్గట్టు గాలి చొరబడే చెప్పులు, బూట్లు ఎంచుకోవాలి. తడిచిన చెప్పులు, బూట్లు పూర్తిగా ఆరిన తర్వాతే వేసుకోవాలి. ఈ కాలంలో రబ్బరు, ప్లాస్టిక్ చెప్పులను ఎక్కువగా వాడుతూ ఉంటాం. కానీ వీటిలోకి చొరబడిన నీరు అక్కడే నిల్వ ఉండిపోయి, ఇన్‌ఫెక్షన్లకు కారణమవుతుంది. కాబట్టి వీటికి బదులుగా స్లిపాన్స్ లాంటి బ్రీతబుల్ చెప్పులు ఎంచుకోవాలి. అలాగే ప్రతి ఉదయం, రాత్రి నిద్రకు ముందు పాదాలకూ, వేళ్లకూ తేలికపాటి మాయిశ్చరైజర్ పూసుకుంటూ ఉండాలి.

ఫంగల్ ఇన్‌ఫెక్షన్లకు దూరంగా... ఈ కాలంలో ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు అత్యంత సహజం. వాతావరణంలో పెరిగే తేమ, చమటల వల్ల చర్మపు ముడతల్లో, గోళ్ల అడుగున ఫంగల్ ఇన్‌ఫెక్షన్ తలెత్తుతుంది. దాంతో దురదలు మొదలవుతాయి. ఆ ప్రదేశంలో గోకడం వల్ల, గోళ్ల ద్వారా ఇన్‌ఫెక్షన్ ఇతర ప్రదేశాలకు సోకుతుంది. కాబట్టి ఈ ఇన్‌ఫెక్షన్ రాకుండా ఉండాలంటే పూర్తిగా ఆరిన దుస్తులే వేసుకోవాలి. వేసవిలో మాదిరిగా ధారాళంగా గాలి చొరబడే దుస్తులే వేసుకోవాలి. బిగుతుగా ఉండే జీన్స్ లాంటి వాటికి ఈ కాలంలో దూరంగా ఉండడమే మేలు. అలాగే చర్మపు ముడతల్లో యాంటీ ఫంగల్ పౌడర్లు వాడుకోవడం ద్వారా ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ పొందవచ్చు. ఈ ఇన్‌ఫెక్షన్ పెరిగి ఆ ప్రదేశమంతా ఎర్రగా మారి, దురద పెడుతుంటే తప్పనిసరిగా చర్మ వైద్యులను కలవాల్సి ఉంటుంది.

# ఔషధ గని.. తిప్పతీగ



తిప్పతీగను ఆయుర్వేద వైద్యంలో అనేక రకాల రోగాలకు ఔషధంగా ఇస్తుంటారు. దీనిలో ఔషధ తత్వాలతో పాటు ప్రొటీన్లు 11.2 శాతం, కాల్షియం, ఫాస్ఫరస్ కూడా ఉంటాయి. కొంతమంది దీని ఆకులను కూరల్లో వేసి వండుకుంటారు కూడా. దీని కొమ్మలు వగరుగా, చేదుగా ఉంటాయి. త్రిదోషహరం, ఆయుర్వృద్ధికి వాడుతారు. ఇది శరీర బలహీనతలను తగ్గిస్తుంది.

ఎలా వాడుతారు?

–వైరల్, విష జ్వరాలకు – తీగ రసాన్ని ఒక చెంచాడు (30మి.లీ.) తీసుకుని నీళ్లలో కలిపి రోజుకి మూడుసార్లు ఇస్తే జ్వర తీవ్రత తగ్గుతుంది.

–శరీరం దృఢంగా, ఆరోగ్యంగా ఉండడానికి రోజూ చెంచాడు తిప్పతీగ రసాన్ని నీళ్లలో కలిపి ఒకట్రెండు నెలలు తీసుకుంటే మంచి గుణం ఉంటుంది.

–చిన్నపిల్లల్లో శరీరం ఎదగక, బలహీనంగా ఉన్నప్పుడు ఒక చెంచాడు తిప్పతీగ రసం, ఒక చెంచాడు ఉసిరిక రసానికి తగినంత తేనె కలిపి ఒకట్రెండు నెలలు ఇవ్వాలి.

–అజీర్తి, కడుపుబ్బరం, కాలేయం పనితీరు మందగించినప్పుడు ఒక చెంచాడు తిప్పతీగ రసానికి 1–2చిటికెల మిరియాల పొడి, తగినంత తేనె కలిపి ఇస్తే మంచిది.

–మెదడు చురుగ్గా పనిచేయడానికి, శరీర బరువు తగ్గడానికి తిప్పతీగ రసంలో పిప్పళ్ల చూర్ణం చిటెకెడు, తగినంత తేనె కలిపి భోజనానికి ముందు తీసుకోవాలి. –దీర్ఘకాలంగా వేధించే దగ్గు, ఒళు నొప్పులతో బాధపడుతున్నవారు తిప్పతీగ రసంలో కరక్కాయ పొడి రెండు చిటికెలు, వాము పొడి 2 చిటికెలు, తగినంత తేనె కలిపి తీసుకోవాలి. –అధిక రుతుస్రావంతో బాధపడుతున్నవాళ్లు ఒక చెంచాడు తిప్పతీగ రసానికి తగినంత తేనె కలిపి కొద్ది రోజులు తీసుకుంటే మంచిది. బాలింతలకు పాలు అధికంగా పడితేఈ రసాన్ని ఇస్తే సమస్య తగ్గుతుంది.

చర్మానికీ ఔషధమే! –తిప్పతీగకు చర్మవ్యాధులను తగ్గించే గుణం అధికంగా ఉంది. కాబట్టి దీని రసాన్ని రోజూ ఒక చెంచాడు తీసుకుంటే పైపూతగా కూడా వాడితే మంచి గుణం కనిపిస్తుంది.

–మానని పుండ్లకు ఆకులను కట్టుగా కడితే త్వరగా తగ్గుతాయి.

–ఒక చెంచాడు తిప్పతీగ రసానికి ఒక చెంచాడు శొంఠి చూర్ణం, తగినంత తేనె కలిపి తీసుకుంటే ఆమవాతపు నొప్పులు, గౌట్ నొప్పులు, వాపులు తగ్గుతాయి.

–మూత్ర సమస్యలతో బాధపడుతున్నవారు ముఖ్యంగా మూత్రంలో మంట ఉన్నవారు దీన్ని కొబ్బరినీళ్లలో కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

–కొంతమందికి శరీరంలో పొటాషియం తగ్గితే మంటలు ఉంటాయి. ఇలాంటివారు తిప్పతీగ రసాన్ని పై పూతగా రాసుకుంటే మంచి గుణం కనిపిస్తుంది. దీనినుండి తీసిన సత్వం అనే తెల్లటి పొడిని అరచెంచాడు తేనెతో కలిపి తింటే మరింత మంచిది.

–మధుమేహంతో బాధపడేవారు తిప్పతీగ రసంలో చిటికెడు పసుపు, ఉసిరిక రసం కలిపి చిన్న చిన్న గుళ్లుగా చేసి రోజుకు రెండుమూడు సార్లు తీసుకుంటే మధుమేహం అదుపులో ఉంటుంది.

జాగ్రత్తలు: తిప్పతీగను ఔషధంగా మితంగా తీసుకోవాలి. పనిచేస్తుంది కదా అని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో వాపులు వస్తాయి. ఇలాంటప్పుడు విరుగుడుగా జీలకర్ర, వాము, తేనె పనిచేస్తాయి. తిప్ప ఆకుల రసం దొరకనప్పుడు చూర్ణం వాడుకోవచ్చు. కానీ అధిక మోతాదులో తీసుకోకూడదు. వేరు రసం వాంతి కలిగిస్తుంది. సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు ఆయుర్వేద డాక్టర్‌ను సంప్రదించాలి.



# నవ బిజినెస్

## సూచీలకు భారీ నష్టాలు.. 570 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్..




**ముంబై-నవభూమి:** విదేశీ మదుపర్లు అమ్మకాలకు పాల్పడుతుండడం, అంతర్జాతీయ మార్కెట్ల నష్టాలు దేశీయ సూచీలపై తీవ్ర ప్రభావం చూపించాయి. గత శుక్రవారం విదేశీ మదుపర్లు 1976 కోట్ల రూపాయల విలువైన షేర్లను విక్రయించడం నెగెటివ్‌గా మారింది. అమెరికా-భారత్ ట్రేడ్ డీల్ ఆలస్యం అవుతుండడం కూడా మదుపర్లను కలవరపెడుతోంది. అలాగే పలు కంపెనీలు వెలువరిస్తున్న త్రైమాసిక ఫలితాల నిరాశజనకంగా ఉండడంతో సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి.

గత శుక్రవారం ముగింపు (81, 463)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం నష్టాలతో మొదలైన సెన్సెక్స్ ఉదయం కాసేపు లాభనష్టాలతో దోబూచులాడింది. అయితే మధ్యాహ్నం తర్వాత మదుపర్లు అమ్మకాలకు దిగడంతో సెన్సెక్స్ కోలుకోలేదు. చివరకు సెన్సెక్స్ 572 పాయింట్ల నష్టంతో 80, 891 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే నడించింది. చివరకు 156 పాయింట్ల నష్టంతో 24, 680 వద్ద రోజును ముగించింది.

## పన్ను చెల్లింపు దారులకు గుడ్ న్యూస్.. ఐటీఆర్ గడువు పొడిగింపు..




**ముంబై-నవభూమి:** పన్ను చెల్లింపుదారులకు గుడ్ న్యూస్ వచ్చింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ ఈ ఫైలింగ్ విధానంలో దాఖలు చేసిన ఆదాయపు పన్ను రిటర్న్‌ల ప్రాసెసింగ్ గడువును పొడిగిస్తున్నట్లు తెలిపింది సాంకేతిక సమస్యల కారణంగా తప్పుగా చెల్లని రిటర్న్‌లను ఇప్పుడు చట్టపరమైన ప్రక్రియ ప్రకారం ధృవీకరించి, ప్రాసెస్ చేయనున్నారు. ఈ నిర్ణయం 2023-24 అసెస్‌మెంట్ సంవత్సరం వరకు దాఖలైన రిటర్న్‌లకు వర్తిస్తుంది.

బెంగళూరులోని సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ (%జూజ%) వద్ద ఎలక్ట్రానిక్‌గా దాఖలైన ఆదాయపు పన్ను రిటర్న్‌లలో కొన్ని సాంకేతిక కారణాల వల్ల తప్పుగా చెల్లనివిగా గుర్తించబడ్డాయి. ఈ రిటర్న్‌ల ప్రాసెసింగ్ గడువు, ఉదాహరణకు 2023-24 అసెస్‌మెంట్ సంవత్సరానికి సంబంధించి 31.12.2024తో ముగిసింది. కానీ ఈ పరిస్థితి కారణంగా పన్ను చెల్లింపు దారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు %జదీఈ% కీలక నిర్ణయం తీసుకుంది.ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 119 ప్రకారం, తన అధికారాలను ఉపయోగించి, 31.03.2024 వరకు ఎలక్ట్రానిక్‌గా దాఖలైన రిటర్న్‌లను ప్రాసెస్ చేయడానికి గడువును పెంచింది. ఈ రిటర్న్‌లు సాంకేతిక కారణాల వల్ల తప్పుగా చెల్లనివిగా గుర్తించబడినవి. ఇప్పుడు ఈ రిటర్న్‌లను చట్టపరమైన ప్రక్రియ ప్రకారం ధృవీకరించి, ప్రాసెస్ చేస్తారు. ఈ ప్రక్రియలో భాగంగా, సెక్షన్ 143(1) కింద ఇంటిమేషన్‌ను 31.03.2026 వరకు పన్ను చెల్లింపు దారులకు అవకాశం ఇచ్చారు.

**రీఫండ్‌లు, వడ్డీ**

ఈ నిర్ణయం ప్రకారం, రిటర్న్‌ల ప్రాసెసింగ్‌తో పాటు, చట్టం ప్రకారం రావాల్సిన రీఫండ్లు, వడ్డీ కూడా చెల్లించబడతాయి. అయితే %ూాచీ%-ఆధార్ లింక్ కాని సందర్భాలలో, చట్టం ప్రకారం రావాల్సిన పన్ను రీఫండ్ లేదా దాని భాగం చెల్లించబడదు. కాబట్టి, పన్ను చెల్లింపు దారులు తమ -ఆధార్ లింక్ అయిందా లేదా అనేది తప్పనిసరిగా చెక్ చేసుకోవాలి.

**పన్ను చెల్లింపు దారులకు ప్రయోజనం**

ఈ నిర్ణయం పన్ను చెల్లింపు దారులకు ఎంతో ఉపశమనం కలిగించనుంది. సాంకేతిక సమస్యల కారణంగా రిటర్న్‌లు చెల్లనివిగా గుర్తించబడిన వారు ఇప్పుడు తమ రిటర్న్‌లను ఈజీగా ప్రాసెస్ చేయించుకోవచ్చు. ఈ ప్రక్రియలో రీఫండ్లు, వడ్డీ వంటి అనుబంధ ప్రయోజనాలు కూడా పొందవచ్చు. ఈ సడలింపు వల్ల పన్ను చెల్లింపు దారులకు ఆర్థిక ఒత్తిడి తగ్గి, పన్ను వ్యవస్థపై విశ్వాసం పెరుగుతుంది.

**ఏం చేయాలి?**

మీరు 31.03.2024 లోపు ఎలక్ట్రానిక్‌గా ఐటీఆర్ దాఖలు చేసి, అది సాంకేతిక కారణాల వల్ల చెల్లనిదిగా గుర్తించబడి ఉంటే, ఇప్పుడు చింతించాల్సిన అవసరం లేదు. మీ రిటర్న్‌లు 31.03.2026 లోపు ప్రాసెస్ చేయబడతాయి. మీ -ఆధార్ లింక్ స్థితిని చెక్ చేసుకుని, అవసరమైతే లింక్ చేయండి. ఇది రీఫండ్‌లను సకాలంలో పొందడానికి సహాయపడుతుంది.

## మీ పేరు మీద మరొకరు లోన్ తీసుకున్నట్టు అనుమానం ఉందా.. ఇలా చేయండి




**ముంబై-నవభూమి:** డిజిటల్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ మోసాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి. ఆన్‌లైన్ స్కామ్‌లు, ఐడెంటిటీ చోరీ ఇతర సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయి. పేరు, అడ్రస్, ఆధార్, పాన్ నెంబర్ వంటి వ్యక్తిగత వివరాలను సైబర్ నేరగాళ్లు చోరీ చేసి గుట్టుచప్పుడు కాకుండా లోన్‌లకు దరఖాస్తు చేస్తుంటారు. మరికొందరు ఏవేవో వస్తువులను కొనుగోలు చేస్తుంటారు. మీ పాన్ కార్డు కూడా ఇలా దుర్వినియోగమై ఉండొచ్చన్న అనుమానం కలిగినప్పుడు ఏం చేయాలో ఈ కథనంలో చూద్దాం.నిపుణులు చెప్పే దాని ప్రకారం, మీ పాన్ కార్డును దుర్వినియోగ పరిచి ఎవరైనా రుణం పొందినట్టు అనుమానంగా ఉంటే ముందు క్రెడిట్ రిపోర్టును చెక్ చేసుకోవాలి. ఇందుకోసం సిబిల్, ఎక్స్‌పీరియన్, ఈక్విఫాక్స్, సీఆర్ఐఎఫ్ హై మార్క్ వెబ్‌సైట్‌ల సాయం తీసుకోవచ్చు. వీటిల్లో రుణాల రికార్డులన్నీ ఉంటాయి. యూజర్ల అభ్యర్థన మేరకు ఉచితంగానే ఇవి క్రెడిట్ రిపోర్టును ఇస్తాయి. ఈ నివేదికను క్షుణ్ణంగా పరిశీలించాలి. తప్పుడు అకౌంట్ వివరాలు, అనుమతి లేని లోన్ ఎంక్వైరీలు ఉన్నాయేమో చెక్ చేయాలి. అనుమానాస్పద సంస్థల లావాదేవీలు ఏమైనా కనిపిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలి.ఇక వ్యక్తిగత వివరాలు దుర్వినియోగమైనట్టు రూఢీ అయితే వెంటనే రిపోర్టులోని రుణదాతకు సమాచారం అందించాలి. ఆ రుణం మీరు తీసుకోలేదని స్పష్టంగా తెలియజేయాలి. ఈ లోన్ ప్రస్తావన ఉన్న క్రెడిట్ బ్యూరో వెబ్‌సైట్‌లో కూడా అధికారికంగా ఫిర్యాదు దాఖలు చేయాలి. స్థానిక పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ యూనిట్ విభాగంలో కూడా కంప్లెయింట్ చేయొచ్చు.పాన్ కార్డును కేవలం 18 ఏళ్లు పైబడిన వారికే కాకుండా మైనర్‌లకూ ఇస్తారు. కంపెనీలు, పార్టనర్‌షిప్ ఫర్మ్, ఎల్ఎల్‌పీ, ట్రస్టులు, సొసైటీ, అసోసియేషన్ ఆఫ్ పర్సన్స్, బాడీ ఆఫ్ ఇండివిద్యువల్స్, భారత్‌లో ఆదాయం పొందే విదేశస్తులకూ పాన్ కార్డును జారీ చేస్తారు.

## హైదరాబాద్ సహా ప్రధాన నగరాల్లో ఈరోజు బంగారం, వెండి ధరలు

**హైదరాబాద్-నవభూమి:** దేశంలో నిన్నటి ధరలతో పోలిస్తే ఈరోజు బంగారం, వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో జులై 29, 2025న ఉదయం 6:10 గంటల సమయానికి, గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం వీటి ధరల్లో పెద్దగా మార్పు లేదు. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,920, 22 క్యారెట్ల బంగారం ధర రూ.91,159గా ఉంది. వెండి ధర కిలోకు రూ.1,15,900 వద్ద మార్పులు లేకుండా స్థిరంగా కొనసాగుతోంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,920గా, 22 క్యారెట్ల బంగారం రూ.91,159గా ఉంది. వెండి ధర కిలోకు రూ.1,15,900గా నమోదైంది. ఈ ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ, మార్కెట్ డిమాండ్ ఆధారంగా రోజు వారీ మార్పులు సంభవించవచ్చని గమనించాలి.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.1,00,070గా, 22 క్యారెట్ల బంగారం రూ.91,309గా ఉంది. వెండి ధర కిలోకు రూ.1,15,900గా నమోదైంది. స్థానిక పన్నుల కారణంగా ఢిల్లీలో ధరలు హైదరాబాద్‌తో పోలిస్తే స్వల్పంగా ఎక్కువగా ఉన్నాయి.

ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,920గా, 22 క్యారెట్ల బంగారం రూ.91,159గా ఉంది. వెండి ధర కిలోకు రూ.1,15,900గా స్థిరంగా నమోదైంది. ముంబై మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు హైదరాబాద్‌తో సమానంగా ఉన్నాయి.

# కలియుగం 2064 స్ట్రీమింగ్‌కు సిద్ధం

## ఆగస్టు 1 నుంచి లయన్స్‌గేట్ ప్లేలో



**ముంబై-నవభూమి:** ప్రమోద్ సుందర్ దర్శకత్వంలో శ్రద్ధా శ్రీనాథ్, జి కిషోర్ కుమార్ నటించిన, కలియుగం 2064 సినిమా లయన్స్‌గేట్ ప్లేలో ఈ ఆగస్టు 1 నుంచి వీక్షణకు అందుబాటులోకి వస్తోంది

ఆగస్టు 1నుంచి లయన్స్‌గేట్ ప్లేలో తమిళం, తెలుగులో ప్రసారమయ్యే కలియుగం 2064ను వీక్షించండి. హై-ఆక్టేన్ దక్షిణ భారత సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ కలియుగం 2064తో సరికొత్త ప్రపంచంలోకి అడుగు పెట్టండి. ఇది సాంకేతికత, మానవ ఆశయాలను దిగ్భ్రాంతి కరమైన మార్గాల్లో ఢీకొనే భవిష్యత్తులోకి మిమ్మల్ని తీసుకువెళుతుంది. గందరగోళం, పవర్ ప్లేతో, భవిష్యత్తులోని ఆ ఏడాదిని చూపించే ఈ సినిమాలోశక్తి (కిషోర్), భూమి (శ్రద్ధా శ్రీనాథ్) ఇంధన వనరుల కొరతతో ఆ వినూత్న ప్రపంచంలోకి చేరుకుంటారు. ఇక్కడ 'నివాసులు', 'విమోచకులు' మనుగడ కోసం పోరాడుతూ ఉంటారు. ఆశ కోల్పోయినప్పుడు మానవత్వం అంటే ఏమిటని అడుగుతూ, స్థితిస్థాపకత, నైతికత ఇతివృత్తాలను ప్రమోద్ సుందర్ దర్శకత్వం వహించిన కలియుగం 2064 మన కళ్లముందుకు తీసుకువస్తుంది. భవిష్యత్తులోని చీకటి కోణాన్ని అందించే ఉత్కంఠభరితమైన ఈ థ్రిల్లర్, ఈ ఆగస్టు 1న లయన్స్‌గేట్ ప్లేలో డిజిటల్‌గా తమిళం మరియు తెలుగు భాషలలో ప్రసారం అవుతుంది.శ్రద్ధ శ్రీనాథ్, కిషోర్ కుమార్ జి., ఇనియన్ సుబ్రమణి, హ్యారీ తదితరులు నటించిన కలియుగం 2064, అభివృద్ధి చెందిన డిస్టోపియాను ప్రమాదకరమైన నావిగేట్ చేసేందుకు అవకాశం లేని హీరోల బృందాన్ని అనుసరిస్తుంది. ఇక్కడ మనుగడ అనేది నమ్మకం, తిరుగుబాటు, మెరుగైన రేపటి కోసం చేసే పోరాటంపై ఆధారపడి ఉంటుంది. ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాల నుంచి మనసును కదిలించే మలుపుల వరకు, ఈ చిత్రం ఉత్కంఠభరితమైన భావోద్వేగాల సమ్మేళనాన్ని అందిస్తుంది."కలియుగం 2064 వంటి సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌లో భాగం కావడం నాకు తొలిసారి. అదే విధంగా ఇది నిజంగా మరపురాని ప్రయాణం. కథ ఉత్కంఠభరితంగా, యాక్షన్‌తో కూడి ఉన్నప్పటికీ, ఇది హృదయస్పర్శిగా, చాలా మానవీయతను ప్రేక్షకుల కళ్లముందుకు తీసుకువస్తుంది. డిస్టోపియన్ సినిమాను రూపొందించడంపై మాత్రమే మేము దృష్టి పెట్టలేదు. మానవ స్వభావానికి అద్దం పడుతూ, ప్రాథమిక సౌకర్యాలు అదృశ్యమై మనుగడ మాత్రమే సహజసిద్ధంగా మారినప్పుడు ఏమి జరుగుతుందో అన్వేషించడం. నేను నా పాత్ర చేసే పోరాటాలతో నిజంగా అనుసంధానం అయ్యాను. ఆ తీవ్రమైన, భవిష్యత్తు సెట్‌లపై చిత్రీకరణ ప్రతిరోజూ లీనమయ్యే మరియు రాటుదేలేలా చేసింది. మేము దృశ్యపరంగా, భావోద్వేగపరంగా కలవరపెట్టేదాన్ని సృష్టించాలనుకున్నాము. భవిష్యత్తు బంజరుతనం, క్రూరత్వాన్ని ప్రతిబింబించేది కానీ మన వర్తమానానికి చాలా దగ్గరగా అనిపిస్తుంది. ఈ చిత్రం శైలి అన్ని సరిహద్దులను అధిగమిస్తుంది. ముఖ్యంగా దక్షిణ భారత సినిమాకు, ఇది కాలం గడిచేకొద్దీ ప్రేక్షకులకు హృదయాలకు మరింత దగ్గర అవుతుందని విశ్వసిస్తున్నాను" అని ఈ జానర్ గురించి, సినిమా చిత్రీకరణలో తన అనుభవాల గురించి కథానాయకుడు కిషోర్ కుమార్ జి వివరించారు.అధికారిక సారాంశం: 2064 సంవత్సరాన్ని ఇతివృత్తంగా తీసుకుని తెరకెక్కించిన కలియుగం 2064 ప్రేక్షకులను పోస్ట్-అపోకలిప్టిక్ ల్యాండ్‌స్కేప్‌లోకి తీసుకువెళుతుంది. ఇక్కడ నిత్యం ఆహారం, నీళ్లు, మానవత్వం కోసం యుద్ధం జరుగుతుంది. తెలిసినవన్నీ తీసివేయబడినప్పుడు, అసంభవమైన హీరోల సమూహం కలిసి ఉంటూ, నమ్మకం, మనుగడ పరిమితులను పరీక్షించాలి. పాత పురాణాలు భవిష్యత్తు సాంకేతికతతో ఢీకొంటాయి. పాత్రలను, ప్రేక్షకులను అత్యంత కఠినమైన సమయాల్లో మానవునిగా ఉండటం అంటే ఏమిటో ఈ చిత్రం ద్వారా తెలుసుకోవచ్చు.

శ్రద్ధా శ్రీనాథ్, కిషోర్ కుమార్ జి, ఇనియన్ సుబ్రమణ.:దర్శకుడు: ప్రమోద్ సుందర్

లయన్స్‌గేట్ ప్లే..లయన్స్‌గేట్ ఇండియా, స్టార్జ్ నుంచి ప్రీమియం స్ట్రీమింగ్ సర్వీస్ అయిన లయన్స్‌గేట్ ప్లే, తన వినియోగదారులకు ఎవ్వరూ అందించని నాణ్యమైన కంటెంట్‌ను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రీమియం కంటెంట్, అమిత-యోగ్యమైన ఫ్రాంచైజీలు, ప్రీమియర్‌ల లైబ్రరీతో, లయన్స్‌గేట్ ప్లే బోల్డ్, కలుపుకుని వెళుతూ, బోల్డ్, సాధికారత మరియు ఆకర్షణీయంగా ఉండే కంటెంట్‌లో అగ్రస్థానంలో నిలుస్తుంది. ఈ ప్లాట్‌ఫామ్ తన వీక్షకులకు భారతీ ఎయిర్‌టెల్, ప్రైమ్ వీడియో ఛానల్స్, టాటా ప్లే బింగే, జియో ఎఫ్‌టిటిహెచ్ , ఆపిల్ టీవీం, అమెజాన్ ఫైర్‌స్టిక్, ఓటీటీ ప్లే , వాచో, బీఎస్ఎన్ఎల్ , ఓఈఓం వంటి భాగస్వామ్యాలతో విస్తృతంగా పంపిణీ చేయబడిన నెట్‌వర్క్‌తో ఒక ప్రత్యేకమైన వీక్షణ అనుభవాన్ని అందిస్తుంది. లయన్స్‌గేట్ ప్లే యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ యాప్ స్టోర్ మరియు అమెజాన్ ఫైర్‌స్టిక్‌లలో వరుసగా రూ.399 మరియు రూ.799 త్రైమాసిక మరియు వార్షిక సబ్‌స్క్రిప్షన్‌తో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# ఇక వారానికి 5 రోజులే బ్యాంకులు పనిచేస్తాయా?

## పార్లమెంటులో కేంద్రం క్లారిటీ.. ఏం చెప్పిందంటే?



**ముంబై-నవభూమి:** ప్రస్తుతం చాలా వరకు కేంద్ర ప్రభుత్వ శాఖల్లో వర్కింగ్ అవర్స్ (పని దినాలు) 5 రోజులుగానే ఉన్న సంగతి తెలిసిందే. ఎక్కడైనా శని, ఆదివారాలు సెలవులు ఉంటాయి. కానీ బ్యాంకుల్లో మాత్రం అలా లేదు. ప్రస్తుతానికి బ్యాంకులకు ఆదివారాలతో పాటుగా.. రెండో, నాలుగో శనివారాలే సెలవులుగా ఉన్నాయి. మిగతా రోజులు తప్పక పనిచేయాల్సిందే. ఇక దీనిపై ఎప్పటినుంచో బ్యాంక్ సిబ్బంది, యూనియన్లు పోరాటం చేస్తున్నాయి. తమకు కూడా వారానికి 5 రోజుల పని ఉండేలా చూడాలని డిమాండ్ చేస్తున్నాయి. వీటితో పాటుగా ఇతర సమస్యలపైనా పోరాడుతూ ఎన్నో సార్లు కేంద్రానికి మొరపెట్టుకున్నాయి. తాజాగా.. ఈ 5 రోజుల పనిపై కేంద్ర ప్రభుత్వం తమ వైఖరిని స్పష్టం చేసింది.జులై 28న లోక్‌సభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో.. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్‌అన్ని శనివారాలను బ్యాంకింగ్ సెలవుదినాలుగా ప్రకటించాలని ప్రతిపాదించిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది. ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉండగా .. ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రస్తుతం రెండో, నాలుగో శనివారాలు మాత్రమే అధికారిక సెలవులుగా ఉన్న వ్యవస్థను అనుసరిస్తున్నాయి. సిబ్బంది కొరతకు సంబంధించిన సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించిందని తెలిపింది. పార్లమెంటు సభ్యుడు కేసీ వేణుగోపాల్.. బ్యాంకుల కోసం 5 రోజుల పని వారం అమలు, బ్యాంకింగ్ సిబ్బంది కొరత, మరిన్ని అంశాలపై ఐబీఏ ప్రతిపాదన గురించి అనేక ప్రశ్నలు లేవనెత్తారు. ఈ ప్రశ్నలకు ప్రభుత్వం.. పార్లమెంటులో సమాధానం ఇచ్చింది.5 రోజుల బ్యాంకింగ్ వారం కోసం ప్రతిపాదనపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? ప్రభుత్వం ప్రతిపాదనను అమలు చేయడానికి ఆలోచిస్తుందా? ఒకవేళ ఆలోచిస్తే, దాని వివరాలు ఏమిటి? ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో బ్యాంకింగ్ సిబ్బంది కొరత కారణంగా ప్రతిపాదన పెండింగ్‌లో ఉందా? ఒకవేళ నిజమైతే, బ్యాంకుల్లో సిబ్బంది కొరతను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏంటి? ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన 5 రోజుల బ్యాంకింగ్ వారాన్ని అమలు చేయడానికి ఏవైనా ప్రణాళికలు ఉన్నాయా? ఉంటే, దాని కోసం ఎంత కాలం పడుతుంది? అని ప్రశ్నలు సంధించారు.

## లిస్టింగ్‌తోనే చేతికి రూ. 5.05 లక్షలు.. తొలిరోజే 68 శాతం దూసుకెళ్లిన షేరు..



**ముంబై-నవభూమి:** స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేసే వారు చాలా మందే ఉంటారు. అయితే ఇక్కడ భారీగా లాభాలు వస్తాయని చాలా మంది తెలియని వారు, పెద్దగా అవగాహన లేని వారు కూడా వచ్చి డబ్బులు పోగొట్టుకునే వారు ఉంటారు. అందుకే ఇక్కడ గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే.. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకొని ఉంటాయి. అందుకే.. మార్కెట్లపై మంచి అవగాహన ఉండి.. రిస్క్ తీసుకునే సామర్థ్యం ఉండి.. దీర్ఘకాలం పెట్టుబడులు కొనసాగిస్తామని అనుకునే వారు రావాలని నిపుణులు చెబుతున్నారు. షార్ట్ టర్మ్‌లో కంటే లాంగ్ రన్‌లోనే స్టాక్ మార్కెట్లలో మంచి లాభాలు వస్తాయని చెబుతున్నారు. ఇవాళ ఇన్వెస్ట్ చేసి రాత్రికి రాత్రే లాభాలు రావాలంటే కుదరదని అంటున్నారు.ఇక స్టాక్ మార్కెట్లో పెట్టుబడులకు సంబంధించి.. దీంట్లో ఐపీఓ గురించి చాలా మందికి తెలిసే ఉంటుంది. ఐపీఓ అంటే మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వడం అన్నమాట. ముందుగా నిర్ణీత ధరకు షేర్లను మనం కొనుగోలు చేయాల్సి ఉంటుంది. లాట్‌కు ఇన్ని షేర్లు అని ఉంటాయి. అలా లాట్ల కోసం మనం బిడ్స్ వేయాలి. మీ పేరు ఉంటే.. షేర్లు మీ పోర్ట్ ఫోలియోలోకి వచ్చి చేరతాయి. చాలా వరకు ఐపీఓలు ఇన్వెస్టర్లకు మంచి ప్రారంభ లాభాల్ని అందిస్తుంటాయని నిపుణులు చెబుతుంటారు.ఇప్పుడు ఇలాగే ఒక ఐపీఓ అదరగొట్టింది. అదే మోనార్క్ సర్వేయర్స్ అండ్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ లిమిటెడ్ ఐపీఓ. జులై 29న ఇది %దీూజు ూవీజు% ఎక్స్చేంజిలో లిస్టయింది. విశేషం ఏంటంటే.. ఇది ఇష్యూ ధరతో పోలిస్తే ఏకంగా 68.5 శాతం ప్రీమియంతో లిస్టయింది. ఇష్యూ ధర రూ. 250 కాగా.. 68.50 శాతం ప్రీమియంతో ఏకంగా రూ. 421.25 వద్ద లిస్టింగ్ అయింది. అక్కడితే ఆగకుండా మరో 3 శాతానికిపైగా పెరిగి రూ. 435 వద్ద సెషన్ గరిష్టాన్ని నమోదు చేసింది. మళ్లీ చివరకు అది 60.08 శాతం లాభంతో రూ. 400.20 వద్ద స్థిరంగా ఉంది.ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ కోసం జులై 22- 24 మధ్య బిడ్డింగ్ జరిగింది. ఇన్వెస్టర్ల నుంచి ఊహించని స్థాయిలో రెస్పాన్స్ రావడం విశేషం. 3 రోజుల బిడ్డింగ్ ప్రక్రియలో ఏకంగా 250.65 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఈ కంపెనీ విషయానికి వస్తే ఇది ప్రముఖ సివిల్ ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ సంస్థ.

## నో శాలరీ హైక్స్, సీనియర్ల నియామకాలు నిలిపివేత.. ఉద్యోగులకు టీసీఎస్ మరో షాక్..!




**ముంబై-నవభూమి:** భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

అయితే, ఈ లేఆఫ్స్ ప్రకటన అనంతరం సంస్థ తాజాగా మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిసింది. కొత్త ఉద్యోగ నియామకాలను నిలిపివేసినట్లు సమాచారం. ఈ ఆర్థిక సంవత్సరంలో సీనియర్ లెవెల్ ఉద్యోగులను రిక్రూట్ చేసుకోకూడదని నిర్ణయించినట్లు తెలిసింది. అదేవిధంగా వార్షిక వేతనాల పెంపు, ఇంక్రిమెంట్లకు కూడా ఫుల్ స్టాప్ పెట్టినట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి.అంతేకాదు, బెంచ్‌పై నియమిత కాలం కంటే ఎక్కువగా ఉన్న సిబ్బందిని కూడా తొలగించే ప్రక్రియను మొదలు పెట్టినట్లు సమాచారం. ఇప్పటికే ఉద్యోగులు 35 రోజులకు మించి బెంచ్‌పై ఉండకూడదనే నియమాన్ని టీసీఎస్ అమలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఇక మధ్యస్థ, సీనియర్ స్థాయి ఉద్యోగుల తొలగింపు ద్వారా టీసీఎస్‌కి ఏటా 300 నుంచి 400 మిలియన్ డాలర్లు అంటే రూ.2,400 కోట్ల నుంచి రూ. 3,600 కోట్ల వరకూ ఆదా అవుతుందని ఓ సీనియర్ ఐటీ విశ్లేషకుడు అంచనా వేశారు.

కృత్రిమ మేధ (%ూ×%) రాకతో ప్రయోజనాల సంగతి ఏమోగానీ ఐటీ ఉద్యోగాలపై దీని ప్రభావం మాత్రం గట్టిగానే పడుతోంది. ఏఐ పుణ్యమాని ఇప్పటికే పలు దిగ్గజ సంస్థలు తమ స్టాఫ్‌ను తగ్గించుకుంటున్నాయి. భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) తన మొత్తం ఉద్యోగులలో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.అత్యంత వేగంగా సాంకేతిక మార్పులు చోటుచేసుకుంటున్న వేళ భవిష్యత్తు అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సంసిద్ధంగా ఉండక తప్పదని ఆయన అన్నారు. ఉద్యోగుల సంఖ్యను ఎందుకు తగ్గించవలసి వస్తోందన్న ప్రశ్నకు యావత్ ఐటీ పరిశ్రమ మార్పు చెందుతున్నదని, పని చేసే విధానాలు మారుతున్నాయని ఆయన బదులిచ్చారు. 2025 జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 6.13 లక్షల మంది టీసీఎస్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 2 శాతం మంది అంటే సుమారు 12,200 మంది ఉంటారు. లేఆఫ్‌లు జూనియర్ లెవెల్‌లో కాకుండా మిడిల్ మేనేజ్‌మెంట్, సీనియర్ లెవెల్స్‌లో అధికంగా ఉంటాయని కృతివాసన్ స్పష్టం చేశారు. డకేసిన పారిశ్రామికోత్పత్తి.. కీలక రంగాలు కుదేలు దేశీయ పారిశ్రామిక రంగాన్ని నిస్తేజం ఆవరించింది. ఈ ఏడాది మొదలు పారిశ్రామికోత్పత్తి క్షీణిస్తున్నది మరి. మార్చి నుంచి క్రమేణా పడిపోతున్న వృద్ధిరేటు.. గత నెల దాదాపు ఏడాది కనిష్ఠాన్ని తాకింది.

## పడకేసిన పారిశ్రామికోత్పత్తి.. కీలక రంగాలు కుదేలు

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ పారిశ్రామిక రంగాన్ని నిస్తేజం ఆవరించింది. ఈ ఏడాది మొదలు పారిశ్రామికోత్పత్తి క్షీణిస్తున్నది మరి. మార్చి నుంచి క్రమేణా పడిపోతున్న వృద్ధిరేటు.. గత నెల దాదాపు ఏడాది కనిష్ఠాన్ని తాకింది. జూన్‌లో 10 నెలల కనిష్ఠ స్థాయిని సూచిస్తూ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) 1.5 శాతానికే పరిమితమైందని సోమవారం విడుదలైన అధికారిక గణాంకాల్లో తేలింది. గత ఏడాది ఆగస్టు తర్వాత ఈ స్థాయిలో ఉత్పాదక వృద్ధి నమోదు కావడం ఇదే తొలిసారి. ఇక నిరుడు జూన్‌లో 4.9 శాతం వృద్ధిని ఐఐపీ చూపింది. గనులు, విద్యుత్తు రంగాల్లో ఉత్పాదకత డీలా పడింది. అయితే దేశ ఆర్థిక ప్రగతికి రథ చక్రాలైన ఈ రెండు రంగాల్లో మందగమనం ఇలాగే కొనసాగితే.. మొత్తం జీడీపీ వృద్ధిని అది ప్రభావితం చేస్తుందన్న ఆందోళనలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. ఏడాది క్రిందటితో పోల్చితే ఈ జూన్‌లో గనుల రంగంలో ఉత్పత్తి వృద్ధిరేటు 10.3 శాతం నుంచి 8.7 శాతానికి తగ్గింది. ఫలితంగా విద్యుదుత్పత్తిపై పెద్ద ఎత్తునే ప్రభావం పడింది. పోయినసారి జూన్‌లో దేశీయ విద్యుదుత్పత్తిలో 8.6 శాతం వృద్ధి నమోదైంది. కానీ ఈ జూన్‌లో 2.6 శాతంగానే ఉన్నది. ఇప్పటికీ దేశంలో విద్యుత్తు అవసరాలు అత్యధికంగా తీరేది బొగ్గు ద్వారానే. దీంతో తగ్గిన బొగ్గు ఉత్పత్తి ప్రభావం.. వెంటనే విద్యుత్తు తయారీపై కనిపించిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.కీలకమైన తయారీ రంగంలోనూ గత నెల వృద్ధిరేటు అంతంతమాత్రంగానే ఉన్నది. గత ఏడాది జూన్‌లో 3.5 శాతంగా నమోదవగా, ఈ జూన్‌లో అది 3.9 శాతానికి పెరిగిందని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) తమ తాజా నివేదికలో వెల్లడించింది. కాగా, ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో ఐఐపీ వృద్ధి కేవలం 2 శాతంగానే ఉన్నది.

# టాటా గ్రూప్‌కు కష్టకాలం.. కుప్పకూలుతున్న స్టాక్స్!




**ముంబై-నవభూమి:** స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు రిస్క్‌తో కూడుకొని ఉంటాయని చెప్పొచ్చు. ఏ స్టాక్ ఎప్పుడు పెరుగుతుందో.. ఎప్పుడు ఊహించని రీతిలో పతనం అవుతుందో ముందుగానే ఊహించడం కష్టం. కొన్ని సార్లు కంపెనీల నుంచి ఆకస్మిక ప్రకటనలు, ఫలితాలు, వ్యూహాలు, ఇతర ప్రణాళికలతో కొన్ని షేర్లు అప్పటికప్పుడు పెరిగేవి ఉంటాయి. ఇదే సమయంలో అప్పటికప్పుడు పతనం అయ్యేవి కూడా ఉంటాయని చెప్పొచ్చు. ఇక ఇండియన్ స్టాక్ మార్కెట్లలో చూస్తే బ్లూ- చిప్ స్టాక్స్‌లో పెట్టుబడులు ఎప్పుడూ సురక్షితమైనవిగా చెబుతుంటారు. అంటే ఇవి మంచి చరిత్ర ఉన్న, డివిడెండ్లు ఎక్కువగా ఇచ్చే స్టాక్స్ అన్నమాట. కానీ ఈ బ్లూ చిప్ స్టాక్స్ విషయంలో 2025లో సీన్ రివర్స్ అయింది.ఈ ఏడాదిలో ఇప్పటివరకు దిగ్గజ బ్లూ చిప్ స్టాక్స్ అవి కూడా దిగ్గజ టాటా గ్రూప్ స్టాక్స్ అయిన టీసీఎస్, ట్రెంట్ భారీగా నష్టపోయాయి. ఇవి రెండూ కూడా ఈ సంవత్సరం ఇప్పటివరకు భారీగా పతనం అయ్యాయి. టీసీఎస్ షేర్ ధర ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఏకంగా 25 శాతానికిపైగా పడిపోగా.. ఇదే సమయంలో జుడియో, వెస్ట్ సైడ్ బ్రాండ్లను నిర్వహిస్తున్న ట్రెంట్ షేర్ ధర ఏకంగా 29 శాతం కుప్పకూలిపోయింది. దీంతో ఈ రెండు స్టాక్స్.. ఈ సంవత్సరంలో నిఫ్టీ50లో అత్యంత పేలవమైన పనితీరు కనబరిచిన స్టాక్స్‌గా నిలిచాయి.యెమెన్ కీలక నిర్ణయం.. నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు?

టీసీఎస్ స్టాక్ పతనానికి ఐటీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లే కారణంగా తెలుస్తోంది. అమెరికాలో క్లయింట్స్ ఖర్చుల్ని తగ్గించుకోవడం.. స్థూల ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు సహా ఏఐ ఆధారిత మార్పులతో వస్తున్న ఒత్తిడి వంటి కారణాలతో ఐటీ ఇండస్ట్రీ ఇబ్బందుల్ని ఎదుర్కొంటోంది. ఇటీవల తొలి త్రైమాసిక ఫలితాల్లోనూ అంచనాల్ని అందుకోలేకపోయింది టీసీఎస్.ఒకప్పుడు షేర్లు కొని పెట్టుకుంటే.. ప్రతి ఐదేళ్లకు రెట్టింపు లాభాలు తెచ్చిపెట్టే స్టాక్‌గా పేరున్న టీసీఎస్.. 2008 ఆర్థిక మాంద్యం తర్వాత ఇప్పుడే ఇంతలా పడిపోయింది. అప్పట్లో మాంద్యం సమయంలో ఏడాదిలో 50 శాతానికిపైగా పడిపోయింది. మళ్లీ ఇప్పుడు ఇలా 7 నెలల్లోనే 25 శాతానికిపైగా పతనమైంది.మరోవైపు.. ట్రెంట్ వృద్ధి మందగించడం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీసింది. ఏప్రిల్- జూన్ త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన ట్రెంట్ ఆదాయ వృద్ధి 20 శాతానికిపైగా పడిపోయింది. ఈ క్రమంలోనే పలు బ్రోకరేజీలు ఈ స్టాక్ టార్గెట్ ప్రైస్‌లను తగ్గిస్తున్నాయి. దీంతో ఇన్వెస్టర్లను షేర్లను అమ్మేస్తున్నట్లు తెలుస్తోంది. గత ఐదేళ్లలో 800 శాతం రిటర్న్స్ అందించిన ట్రెంట్ కూడా.. 2008 తర్వాత ఇంతటి దారుణమైన స్థితిని చూడలేదు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్ బుధవారం 30 । జులై । 2025

## రగిలే రగిలే.. లిరికల్ వీడియో సాంగ్

విజయ్ దేవరకొండ, భాగ్య శ్రీ భోర్సే జంటగా జర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సితార ఎంటర్ టైన్‌మెంట్స్ నిర్మాణంలో రూపొందిన చిత్రం కింగ్డమ్. అనిరుద్ రవిచందర్ సంగీతం అందించాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసి ఓ రేంజ్‌లో నిల బెట్టాయి.జూలై 31న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా ప్రేఓకుల ఎదుటకు రాబోతుంది. ఈ నేపథ్యంలో ఇటీవల తిరుపతి, హైదరాబాద్‌లలో ప్రత్యేక ఈవెంట్లు నిర్వహించి సినిమాకు మరింత బజ్ తీసకు వచ్చారు. కాగా తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి రగిలే రగిలే అంటూ సాగే థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటకు కృష్ణకాంత సాహిత్యం అందించగా సిద్ధార్థ్ బస్రూర్ ఆలపించారు.






## లెహంగా లుక్‌లో పెద్ది పాప..



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ప్రస్తుతం సినిమాలతో పాటు ఫ్యాషన్ వేదికలపై కూడా ట్రెండింగ్‌గా మారింది. ఇటీవల ఆమె ధరించిన పింక్ కలర్ లెహంగా లుక్ నెట్టింట ట్రెండ్ అవుతోంది. ప్రముఖ డిజైనర్ జయంతి రెడ్డి లేబుల్ కోసం వాక్ చేసిన జాన్వీ, తన రాయల్ లుక్‌తో అందరినీ ఆశ్చర్యపరిచింది. ట్రెడిషనల్ డిజైన్‌కి గ్లామర్ టచ్ జత చేస్తూ జాన్వీ ఈ లుక్‌లో తన అందాన్ని మరింత ఎలివేట్ చేసింది. బ్లష్ పింక్ షేడ్స్‌లో మెరిసే లెహంగా, స్టోన్ వర్క్ మేకప్ అన్నీ కలిసి ఆమెను ఈ లుక్‌లో డ్రీమ్ గర్ల్‌లా చూపించాయి. జాన్వీ కపూర్ స్టైలింగ్ పరంగా ఎప్పుడూ ట్రెండ్స్‌కు తగ్గట్టే ముందుంటుంది. ఈ ఫోటోషూట్ కూడా అలాంటిదే. క్లాస్ మరియు గ్లామర్ రెండింటి మిక్స్ లో ఈ అవుట్‌ఫిట్‌పై అభిమానుల నుంచి పొగడ్తల వర్షం కురుస్తోంది. ఫొటోస్‌కు అద్భుతమైన లైక్స్ వస్తుండటమే దీనికి నిదర్శనం. శ్రీదేవి వారసురాలిగా ఇండస్ట్రీకి వచ్చిన జాన్వీ, మొదటి సినిమా 'ధడక్'తోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 'గంజన్ సక్సేనా', 'రూహి', 'మిలి' లాంటి సినిమాల్లో నటిస్తూ నటన పరంగా తనను నిరూపించుకుంది. ఆమె అందం కంటే ఎక్కువగా ఎక్స్‌ప్రెషన్ల పైనా ఫోకస్ చేస్తూ తన నటనకు ఒక ప్రత్యేక శైలి ఏర్పరచుకుంది. ఇదే కారణంగా ఇప్పుడు ఆమెను దక్షిణాది దర్శకులు కూడా గమనిస్తున్నారు. ప్రస్తుతం జాన్వీ కపూర్ టాలీవుడ్‌లో బిజీ అవుతోంది. రామ్ చరణ్ - బుచ్చిబాబు కాంబినేషన్‌లో వస్తున్న సినిమాలోనూ ఆమె కథానాయికగా నటిస్తోంది. ఈ ప్రాజెక్టులతో ఆమె తెలుగు పరిశ్రమలో తన స్థానం బలపరచుకునే అవకాశముంది. అంతేకాకుండా, ఆమె రెమ్యునరేషన్ కూడా ఒక్కొక్క సినిమాకు పెరిగిపోతుండటంతో, ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ ఫేవరెట్‌గా నిలుస్తోంది.

## చీరకట్టులో అనసూయ.. స్టన్నింగ్ స్టిల్స్!



టాలీవుడ్‌లో యాంకర్‌గా, నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న అనసూయ భరద్వాజ్ ఇప్పుడు మరోసారి తన ట్రెడిషనల్ లుక్స్‌తో ఎట్రాక్ట్ చేసింది. బ్లాక్ అండ్ గోల్డ్ కలర్ చీరకట్టులో అనసూయ పోస్ట్ చేసిన తాజా ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. మురారి చెప్పమ్మ పాటను బ్యాక్‌డ్రాప్ మ్యూజిక్‌గా ఎంచుకుని పోస్ట్ చేసిన ఈ ఫోటోలు ఆమె అందం, ఎమోషన్, క్లాస్‌ను బాగా చూపిస్తున్నాయి. వింటేజ్ అండ్ ట్రెడిషనల్ లుక్ మిక్స్ లో కనిపించే ఈ చీర అనసూయ అందాన్ని మరో లెవెల్‌కి తీసుకెళ్లింది. మినిమల్ మేకప్, జుమ్కాలు, గాజుల హంగు ఇవన్నీ ఆమె లుక్‌ని మరింత రిచ్‌గా మార్చాయి. ఎక్స్‌ప్రెషన్ నుంచి ఎలిగెన్స్ వరకూ, అనసూయ తన స్టన్నింగ్ స్టైలింగ్‌తో మరోసారి ప్రూవ్ చేసింది. అనసూయ కెరీర్ విషయానికి వస్తే, ఆమె మొదట టీవీ యాంకర్‌గా పాపులర్ అయినా, తర్వాత జబర్దస్త్ షోతో ఓ భారీ క్రేజ్ సంపాదించింది. ఆ తర్వాత సోగ్గాడే చిన్నినాయన, రంగస్థలం, పుష్ప వంటి సినిమాల్లో నటించి వెండితెరపైనా ప్రేక్షకులను మెప్పించింది. ముఖ్యంగా రంగస్థలంలో రంగమ్మత్త పాత్ర ద్వారా ఆమెకి వచ్చిన గుర్తింపు ఇప్పుడు కూడా చర్చలో ఉంటుంది. తాజాగా అనసూయ వెబ్‌సిరీస్‌లలో కూడా కనిపిస్తూ నటనకు విభిన్న రంగులు జోడిస్తోంది. ఆమె సెలెక్ట్ చేసుకునే పాత్రలు, సోషల్ మీడియాలో ఉండే యాక్టివ్ నేచర్, మరియు స్టైలిష్ ఫోటోషూట్లు ఆమెను కంటెంట్ క్రియేటర్లకు, ఫ్యాషన్ ఫాలోవర్లకు ఇన్‌స్పిరేషన్‌గా నిలుపుతున్నాయి. ఈ మధ్య కాలంలో వచ్చిన ఫోటోషూట్లు ప్రతి ఒక్కటీ ప్రత్యేకతను చూపించడంలో విజయవంతం అయ్యాయి. ఈ ట్రెడిషనల్ లుక్‌లో అనసూయ అందం మాత్రమే కాదు, ఆమె ఫోటోషూట్స్ కూడా స్పెషల్ గా నిలుస్తున్నాయి.

## మెగాస్టార్ ప్లాన్ అదరహో!



మెగాస్టార్ చిరంజీవి ఆరు పదుల వయసులో కూడా ఫుల్ జోష్ లో వరుస సినిమాలను చేస్తూ, మరికొన్ని సినిమాలను లైన్ లో పెట్టి కుర్ర హీరోలతో పోటీ పడుతున్నారు. ఖైదీ నెం.150 సినిమాతో చిరూ రీఎంట్రీ ఇచ్చాక మెగా ఫ్యాన్స్ చిరూ వరుస హిట్లతో దూసుకెళ్తారనుకున్నారు. కానీ ఆ తర్వాత వెంటనే చేసిన సైరా నరసింహా రెడ్డి అతని హిట్లకు అడ్డుకట్ట వేసింది. వరుస సినిమాలతో చిరూ బిజీ అయితే ఇలాంటి పొరపాట్లు ఎవరి కెరీర్లో అయినా జరగడం మామూలే. కానీ మెగాస్టార్ కెరీర్లో మాత్రం ఈ పొరపాట్లు తరచూ జరుగుతూ వస్తున్నాయి. అందుకే ఆ పొరపాట్లు జరక్కుండా చిరూ ఈసారి జాగ్రత్త పడుతున్నట్టు ఆయన లైనప్ ను చూస్తుంటే తెలుస్తోంది. ప్రస్తుతం వశిష్టతో విశ్వంభర సినిమాతో పాటూ అనిల్ రావిపూడి దర్శకత్వంలో కూడా చిరూ ఓ సినిమాను చేస్తున్న సంగతి తెలిసిందే. మెగా157 పై భారీ క్రేజ్ చిరూ- అనిల్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న మెగా157 సంక్రాంతి రిలీజ్ టార్గెట్ గా వస్తోంది. దాని కంటే ముందే విశ్వంభరను రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోంది. ఒకవేళ విశ్వంభర ఫ్లాపైనా మెగా157కు మంచి హైప్ ఉంది కాబట్టి ఆ ఎఫెక్ట్ పెద్దగా చిరూపై, అతని మార్కెట్ పై పడే ఛాన్స్ ఉండదు. పైగా మెగా157పై ప్రస్తుతానికైతే భారీ అంచనాలున్నాయి. రిలీజ్ టైమ్ నాటికి ఆ హైప్ మరింత పెరగడం ఖాయం. ఆ 'పవర్' ఫుల్ స్టోరీతోనే.. శ్రీకాంత్ తో క్రేజీ ప్రాజెక్టు ఆ తర్వాత చిరంజీవి, దసరా ఫేమ్ శ్రీకాత్ ఓదెల దర్శకత్వంలో ఓ సినిమాకు సైన్ చేశారు. అనౌన్స్‌మెంట్ తోనే భారీ హైప్ తెచ్చుకున్న ఈ సినిమా మోస్ట్ వయొలెంట్ ఫిల్మ్ గా రాబోతుందని మేకర్స్ ముందుగానే హింట్ ఇచ్చారు. ఈ సినిమాను నేచురల్ స్టార్ నాని నిర్మించనున్నారు. ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమాతో బిజీగా ఉన్న శ్రీకాంత్ నెక్ట్స్ ఇయర్ సమ్మర్ కు ఫ్రీ అవుతారు. ఆ తర్వాత చిరూతో సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లనున్నారు. మూడేళ్లలో నాలుగు సినిమాలు దాని కంటే ముందు చిరూ, తనకు వాల్తేర్ వీరయ్య లాంటి హిట్ ను ఇచ్చిన బాబీ దర్శకత్వంలో మరో సినిమా చేయాలనుకుంటున్నారు. ఒక వేళ బాబీ ప్రాజెక్టు ఏమైనా అటూ ఇటూ అయినా దాన్ని కవర్ చేసేలా శ్రీకాంత్ సినిమాను ప్లాన్ చేసుకున్నారు చిరూ. ఏదేమైనా రాబోయే మూడేళ్లలో చిరూ నుంచి

## డ్రీమ్ రోల్ పై శృతి ఏమన్నారంటే



నటుడన్న తర్వాత ఎవరికైనా కెరీర్లో ఫలానా క్యారెక్టర్ చేయాలని, ఫలానా వారితో కలిసి నటించాలని ఉంటుంది. ఎప్పటికైనా తమ కెరీర్లో అలాంటి పాత్ర చేయాలని వారు కోరుకుంటారు. ఎప్పుడెప్పుడు ఆ డ్రీమ్ రోల్ లో నటిస్తామా అని ఎంతగానో ఎదురు కూడా చూస్తుంటారు. అయితే ఒక్కొక్కరికి ఒక్కో డ్రీమ్ రోల్ ఉంటుంది. తాజాగా శృతి హాసన్ తన డ్రీమ్ రోల్ గురించి వెల్లడించారు. వరుస హిట్లతో లైమ్ లైట్‌లోకి.. గత కొన్నేళ్లుగా శృతి హాసన్ పెద్దగా లైమ్ లైట్ లో లేకపోయారు. కానీ ఎప్పుడైతే ఆమెకు వరుస హిట్లు పడ్డాయో అవి ఆమె కెరీర్ ను ఒక్కసారిగా మళ్లీ బిజీగా మార్చాయి. వీర సింహారెడ్డి, వాల్తేరు వీరయ్య, సలార్1 లాంటి సినిమాలతో భారీ హిట్లు అందుకున్న శృతి హాసన్ కు ఇప్పుడు తిరిగి భారీ ఆఫర్లొస్తున్నాయి. ప్రస్తుతం శృతి చేతిలో పలు క్రేజీ ప్రాజెక్టులున్నాయి. మోస్ట్ ఛాలెంజింగ్ రోల్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన యాక్షన్ డ్రామా కూలీ లో శృతి హాసన్ కీలక పాత్ర లో నటించారు. ఆగస్ట్ 14న కూలీ సినిమా రిలీజ్ కానుండగా ఆ చిత్ర ప్రమోషన్స్ లో శృతి హాసన్ చాలా యాక్టివ్ గా పాల్గొంటున్నారు. ఇప్పటివరకు తాను కెరీర్ లో చేసిన ఛాలెంజింగ్ రోల్స్ లో కూలీ లోని పాత్ర కూడా ఒకటని వెల్లడించారు. అది చిరకాల కోరిక ఇదే సందర్భంగా తన డ్రీమ్ రోల్ గురించి కూడా శృతి వెల్లడించారు. ఏదైనా సినిమాలో తాను మ్యూజీషియన్ పాత్రలో నటించాలని ఉన్నట్టు ఆసక్తిని వెల్లడించారు. మ్యూజిషియన్ క్యారెక్టర్ లో నటించడం తన చిరకాల కోరిక అని శృతి తెలిపారు. అయితే శృతి హాసన్ మల్టీ టాలెంటెడ్ అనే విషయం తెలిసిందే. ఆమె కేవలం నటి మాత్రమే కాదు, సింగర్, మ్యూజీషియన్ కూడా. కమల్ హాసన్ నటించిన ఈనాడు సినిమాకు శృతి హాసన్ సంగీతం అందిస్తూ తన కెరీర్ ను స్టార్ట్ చేశారనే విషయం తెలిసిందే. తన మొదటి కెరీర్ ను సిల్వర్ స్క్రీన్ పై చూపించాలని శృతి ఎంతో ఉవ్విళ్లూరుతున్నారు. మరి శృతి కోరిక ఎప్పుడు నెరవేరుతుందో చూడాలి.

## ఒక్క రోజులో.. రెండు పాటలు వదిలారు



విజయ్ సేతుపతి నిత్యా మీనన్ జంటగా తమిళంలో రీసెంట్‌గా వచ్చిన చిత్రం తలైవన్ తలైవి ఇప్పుడీ సినిమాను సర్ మేడమ్ అనే పేరుతో తెలుగులోకి అనువదించి రిలీజ్ చేస్తున్నారు. గత వారమే రిలీజ్ కావాల్సి ఉన్న ఈ సినిమా హరిహర వీరమల్లు రిలీజ్ నేపథ్యంలో వాయిదా వేసి ఆగష్టు1న థియేటర్లకు తీసుకు వస్తున్నారు. ఈక్రమంలో ఇప్పటికే విడుదల చేసిన టీజర్, ట్రైలర్ సినిమాపై మంచి స్పందనను తీసుకు వచ్చాయి.ఈ నేపథ్యంలో.. తాజాగా ఈచిత్రం నుంచి గంటల వ్యవధిలోనే రెండు పాటలను యూ ట్యూబ్ లో రిలీజ్ చేశారు. అందులో ఒకటి మెలోడీ కాగా, మరోటి ఎమోషనల్ సాంగ్. ఈ రెండు పాటలకు రాంబాబు గోసాల సాహిత్యం అందించగా సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు. మిఠాయి పొట్లమే అంటూ సాగే పాటను శ్రీధర్ రమేశ్, పవిత్రా చారి ఆలపించగా, కన్నా నీ చూపే ఊపిరిలే అంటూ సాగే పాటను శరత్ సంతోష్ ఆలపించాడు.

## మెగా కోడలు.. సతీ లీలావతి టీజర్ అదిరింది

లావణ్య త్రిపాఠి కొణిదెల దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'సతీ లీలావతి' . ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గతంలో భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్ (శివ మనసులో శృతి) చిత్రాలను డైరెక్ట్ చేసిన తాతినేని సత్య ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. భార్య, భర్తత మధ్య ఉండే అనుబంధాన్ని ఎమోషనల్‌గానే కాకుండా ఫన్నీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను రూపొందించారు.తాజాగా మంగళవారం మేకర్స్ ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే లావణ్య, దేవ్ మోహన్ జంట పెళ్లి చేసుకుని ఆనందంగా ఉంటుంది. కానీ నెక్ట్స్ సీన్‌లోనే దేవ్ మోహన్‌ను లావణ్య కొట్టి కట్టేసుంటుంది. వారి మధ్య జరిగే గొడవకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను టీజర్‌లో మనం గమనించవచ్చు. అలాగే అలాగే.. 5 రూపాయల పెన్నే కదా అని దానిని తక్కువగా చూడొద్దు రూ.5కోట్ల చెక్కుకు ఆ పెన్నుతోనే సంతం పెట్టాలని దేవ్ మోహన్ అనగా.. ఏదైనా అయిలే కదా అని కోకోనట్ అయిల్‌ను బెంజ్ కారులో పోయలేం కదా అనే లావణ్య డైలాగులు ఆకట్టుకునేలా, హాస్యం పంచేలా ఉన్నాయి.అలాంటి భార్య భర్తల మధ్య జరిగే గొడవలో వి.కె.నరేష్, వి.టి.వి.గణేష్, సప్తగిరి, జాఫర్, మొట్ట రాజేంద్రన్ ఎందకు ఇన్ వాల్వ్ అయ్యారు. అసలు గొడవేంటి? అనే విషయాలను తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందేనని దర్శక నిర్మాతలు ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ 'సతీ లీలావతి' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ప్లానింగ్ ప్రకారం మేకర్స్ సినిమాను శరవేగంగా పూర్తి చేసి త్వరలోనే సినిమాను విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. కాగా ఈ సినిమాకు మిక్కీ జే మేయర్ సంగీతం అందించగా, బినేంద్ర మీనన్ కెమెరామెన్‌గా, సతీష్ సూర్య ఎడిటర్‌గా వ్యవహరించారు.



## ఆసియా కప్ 2025లో భారత్ - పాకిస్తాన్ మ్యాచ్‌పై ఏసీసీ క్లారిటీ..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్-పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ అంటే కేవలం ఆట మాత్రమే కాదు. ఇది అభిమానులకు ఒక భావోద్వేగ పండుగ. అయితే 2025 ఆసియా కప్‌లో ఈ రెండు జట్ల మ్యాచ్ రద్దవుతుందని వచ్చిన ఊహాగానాలకు బ్రేక్ పడింది.ఇండియా పాకిస్తాన్ ఆసియా కప్ 2025 మ్యాచ్‌పై ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, ఈ హై వోల్టేజ్ పోరాటం యధాతథంగా కొనసాగనుంది. ఏప్రిల్‌లో పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇండియా-పాకిస్తాన్ మధ్య జరగాల్సిన మ్యాచ్‌పై సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఆసియా కప్ సెప్టెంబర్ 14, 2025న యూఏఈలో జరగనున్న ఈ మ్యాచ్ రద్దు కాదని ఆసియా క్రికెట్ కౌన్సిల్ స్పష్టం చేసింది.ఇది ద్వైపాక్షిక సిరీస్ కాదని, అనేక దేశాల టోర్నమెంట్‌లో భాగంగా జరిగే మ్యాచ్ మాత్రమేనని సభ్యులు తెలిపారు. ఇండియా గేమ్ నుంచి తప్పుకుంటే, పాకిస్తాన్‌కు నేరుగా వాక్‌ఓవర్ లభిస్తుందన్నారు. అది మిగతా జట్లకు అన్యాయంగా మారుతుందని ఓ ఉన్నతాధికారి తెలిపారు.

తగ్గనున్న ఆదాయం..ఈ టోర్నీలో భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌కు అత్యధిక ప్రేక్షకాదరణ ఉంటుంది. దీనివల్ల మిగతా 24 %ూజజ% సభ్య దేశాలకు వచ్చే ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. సోనీ నెట్‌వర్క్ ఈ టోర్నమెంట్ ప్రసార హక్కులను 8 ఏళ్లకు 170 మిలియన్‌తో పొందింది. అందులో ప్రధాన భాగం భారత్-పాకిస్తాన్ మ్యాచ్ నుంచే వస్తుంది. కాబట్టి ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్ రద్దయ్యే అవకాశం లేదన్నారు.

ప్రభుత్వ అనుమతి ముందే..ఇండియా వేదికగా ఉన్నప్పటికీ, ఆసియా కప్ 2025 యూఏఈలో జరగనుంది. టోర్నమెంట్‌కు సంబంధించిన ప్రభుత్వ అనుమతి ముందే లభించిందని సమాచారం. క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవియా ఇటీవలే ప్రకటించినట్టు, ఆయా దేశాల ఈవెంట్‌లలో పాకిస్తాన్‌తో భారత్ ఆడతుందనే విషయం ఇప్పటికే స్పష్టమైందని తెలిపారు.

## ఐదో టెస్టుకు ముందే కెన్నింగ్టన్ ఓవల్లో టీమ్ ఇండియా రికార్డు



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య చివరి, ఐదో టెస్ట్ జులై 31 (గురువారం) నుంచి లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్‌లో మొదలు కానుంది. ప్రస్తుతం 2-1 స్కోరుతో ఇంగ్లండ్ ముందంజలో ఉంది, కానీ ఓల్డ్ ట్రాఫర్డ్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్ అద్భుతంగా 143 ఓవర్లు బ్యాటింగ్ చేసి డ్రా చేయడంతో ఈ సిరీస్‌ను ముగించే అవకాశాన్ని ఇంగ్లండ్?కు తప్పించింది. ఇది క్రికెట్‌లో చరిత్రలో అరుదైన సాహసమని క్రీడా వర్గాలు అంటున్నాయి.కెన్నింగ్టన్ ఓవల్‌లో భారత్ గత రికార్డు చూస్తే, ఇంగ్లండ్‌లోని ఇతర మైదానాలతో పోలిస్తే ఇక్కడ మెరుగైన ప్రదర్శన కనబరిచింది. 1936 నుంచి ఇప్పటివరకు ఈ వేదికపై భారత్ 15 టెస్ట్ మ్యాచ్‌లు ఆడగా, రెండు సార్లు విజయం సాధించింది, ఆరు సార్లు ఓడిపోయింది, ఏడు మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. భారత్ తొలి విజయం 1971లో సాధించగా, రెండో విజయం 2021లో వచ్చింది. ఈ మైదానంలో భారత్ మూడు సార్లు ఇన్నింగ్స్ తేడాతో ఓడిపోయింది.భారత్ చివరిసారిగా ఓవల్‌లో ఇంగ్లండ్‌తో 2021 సెప్టెంబర్‌లో తలపడింది. అప్పటి కెప్టెన్ విరాట్ కోహ్లీ నాయకత్వంలో. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ కేవలం 191 పరుగులకే కుప్పకూలింది.

## దివ్య చరితం: మహిళల చెస్ ప్రపంచకప్ విజేత దేశ్‌ముఖ్



**న్యూఢిల్లీ-నవభూమి:** తాను పుట్టకముందే ప్రత్యర్థి హంపికి గ్రాండ్ మాస్టర్ హోదా.. ఎన్నో అంతర్జాతీయ టోర్నీలు గెలిచిన అనుభవం.. అయితేనేం, యువ కెరటం దివ్యా దేశ్‌ముఖ్ సంచలన ఆటతీరుతో అదరగొట్టింది. తనకంటే రెట్టింపు వయసున్న హంపిని ఓడించి.. వరల్డ్‌కప్ సాధించిన తొలి భారత మహిళగా చరిత్ర సృష్టించింది. టీనేజ్‌లోనే అద్భుతం చేసిన 19 ఏళ్ల దివ్య.. 64 గళ్ల ఆటలో యువరాణిగా చెస్ ప్రపంచాన్ని శాసించేందుకు సిద్ధమైంది.బటూమి (జార్జియా): ఎంతో ఉత్కంఠగా సాగిన మహిళల వరల్డ్‌కప్ టైబ్రేక్‌లో 19 ఏళ్ల దివ్యా దేశముఖ్ అదరగొట్టింది. తెలుగు క్రీడాకారిణి కోనేరు హంపితో జరిగిన మెగా ఫైనల్లో సోమవారం జరిగిన టైబ్రేక్‌లో దివ్య 2.5-1.5తో విజయం సాధించింది. ఈ విక్టరీతో ప్రతిష్ఠాత్మక చెస్ వరల్డ్‌కప్ టైటిల్‌ను సొంతం చేసుకొన్న తొలి భారత, పిన్నవయస్కురాలిగా దివ్య చరిత్ర సృష్టించింది. అంతేకాదు.. గ్రాండ్ మాస్టర్ హోదాను కూడా దక్కించుకొంది. మహిళల వరల్డ్ చాంపియన్‌షిప్స్, ప్రపంచకప్ మినహా అన్ని టైటిళ్లు నెగ్గిన హంపి.. చిరకాల స్వప్నానికి అడుగుదూరంలోనే నిలిచిపోయింది. విశ్వనాథన్ ఆనంద్ (2000, 2002) తర్వాత చెస్ వరల్డ్‌కప్ గెలిచిన భారత ప్లేయర్‌గా దివ్య రికార్డులకెక్కింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**